అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :108 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 09 - డిసెంబర్ - 2025

# ఇండిగో ప్రయాణికులకు రూ.827 కోట్ల రిఫండ్



మిగిలిన వారికి డిసెంబర్ 15 లోగా చెల్లింపులు జరుపుతామని వెల్లడి

డిసెంబర్ 1 నుంచి 7 వరకు 5,86,705 టిక్కెట్లు రద్దు

రూ.570 కోట్లు ప్రయాణికులకు అందినట్లు ప్రకటన

ఢిల్లీ : విమాన సర్వీసులు నడపలేక తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న ఇండిగో ఎయిర్ లైన్స్ ఇప్పటివరకు పలువురు ప్రయాణికులకు రూ.827 కోట్లు రిఫండ్ చేసింది. మిగిలిన వారికి డిసెంబర్ 15 లోగా చెల్లింపులు జరుపుతామని వెల్లడించింది. ఇండిగో విమాన సర్వీసుల్లో అంతరాయం వల్ల నవంబర్ 21 నుంచి మిగతా..2లో

# మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ.. రూ.3 కోట్ల రివార్డున్న కమాండర్ లొంగుబాటు



ఛత్తీస్‌గఢ్‌లో 11 మంది మావోయిస్టుల లొంగుబాటు

రూ.3 కోట్ల రివార్డు ఉన్న మావోయిస్టు నేత రాంధెర్ లొంగుబాటు

ఎంఎంసీ జోన్ బాధ్యతలు చూస్తున్న రాంధెర్

ఢిల్లీ : మావోయిస్టు ఉద్యమానికి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లో 11 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, మిగతా..2లో

## తాగుబోతుల తెలంగాణ'గా మార్చేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు



- రెండేళ్ల కాంగ్రెస్ పాలన పూర్తిగా విఫలమైందని హరీశ్ రావు విమర్శ
- రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డికి రాజీనామా సవాల్
- ఫార్మా సిటీ, మెట్రో వంటి ప్రాజెక్టులను రద్దు చేశారని ఆరోపణ

# తెలంగాణ అభివృద్ధి కోసం

# క్యూర్, ప్యూర్, రేర్ మోడల్స్

- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో పాల్గొన్న దేశ, విదేశీ కంపెనీల ప్రతినిధులు
- తెలంగాణ అభివృద్ధికి క్యూర్, ప్యూర్, రేర్ మోడల్స్ ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి
- 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు.
- కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని లక్ష్యంగా పెట్టుకున్నదని గుర్తు చేశారు.




హైదరాబాద్ : 'తెలంగాణ రైజింగ్' పేరిట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్లోబల్ సమిట్ 2025 ప్రారంభమైంది. సదస్సును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ సమిట్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున, రామోజీ గ్రూప్ సీఎండీ కిరణ్,? వివిధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా కందుకూరులోని ఫ్యూచర్ సిటీలో వంద ఎకరాల విస్తీర్ణంలో

## చైనాలోని ఆ ప్రావిన్స్ ను స్ఫూర్తిగా తీసుకున్నాం



- కొత్త రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందన్న ముఖ్యమంత్రి
- 2047 నాటికి సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నామన్న ముఖ్యమంత్రి
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనేది మా ఆశయమని వెల్లడి

## చైనా వీసా విధానంలో కీలక మార్పులు



- డిసెంబర్ 22న ఆన్‌లైన్ దరఖాస్తు వ్యవస్థ ప్రారంభం
- ఆన్‌లైన్ వీసా దరఖాస్తు వ్యవస్థను ప్రారంభించనున్న భారత్‌లోని చైనా రాయబార కార్యాలయం

# దేశ ఐక్యతకు చిహ్నం 'వందేమాతరం

## లోక్‌సభలో ప్రధాని మోదీ

- వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలపై లోక్‌సభలో చర్చ
- లోక్‌సభలో చర్చను ప్రారంభించిన ప్రధాని మోదీ



ఢిల్లీ: వందేమాతరం కేవలం రాజకీయ స్వేచ్ఛ కోసం జపించిన మంత్రం కాదని, భరత మాతను వలసవాద అవశేషాల నుంచి విముక్తి చేయడానికి రూపొందించిన పవిత్ర యుద్ధ నినాదమని ప్రధాని మోదీ అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలపై లోక్‌సభలో మోదీ చర్చ ప్రారంభించిన ఆయన, ఏడాది పొడవునా వందేమాతరం వేడుకలు జరుపుకొంటున్నట్లు వివరించారు. ఇవాళ్టి చర్చలు భవిష్యత్తు తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయన్న ప్రధాని, స్వాతంత్ర్య ఉద్యమానికి శక్తి, ప్రేరణను ఇచ్చిన వందేమాతరం 150 ఏళ్ల వేడుకల్లో మనం భాగం కావడం గర్వకారణమన్నారు. "జాతీయ గేయం వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఏడాది పొడవునా వేడుకలు జరుపుకొంటున్నాం. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో భారతీయుల గళం. మిగతా..2లో

## బెంగళూరు తర్వాత ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ గణనీయ వాటాను కలిగి ఉంది

### తెలంగాణ అభివృద్ధికి కర్ణాటక సహకరిస్తుందని హామీ

- బెంగళూరుతో హైదరాబాద్ నగరం పోటీ పడుతోందన్న డీకే శివకుమార్
- ఈ రెండు మహా నగరాలు ప్రపంచంతో పోటీ పడుతున్నాయని వ్యాఖ్య



ఢిల్లీ : దేశీయ ఐటీ ఎగుమతుల్లో బెంగళూరు 40 శాతం వాటా కలిగి ఉండగా, చిన్న రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ కూడా గొప్ప వాటాను కలిగి ఉందని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'లో ఆయన ప్రసంగించారు. అభివృద్ధి, పెట్టుబడుల విషయంలో బెంగళూరుతో హైదరాబాద్ నగరం పోటీ పడుతోందని డీకే శివకుమార్ అన్నారు. ఈ రెండు మహానగరాలు ప్రపంచంతో పోటీ పడుతున్నాయని

## తిరుపతి ఘటనపై హోంమంత్రి అనిత సీరియస్..



- దర్యాప్తు కోసం ఒడిశాకు ప్రత్యేక బృందం
- తిరుపతి సంస్కృత వర్సిటీ ఘటనపై స్పందించిన హోంమంత్రి అనిత
- కేసు పురోగతిపై తిరుపతి ఎస్పీతో ఫోన్‌లో ఆరా
- నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టీకరణ

# పెట్టుబడుల సునామీ!

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో పెట్టుబడులు సునామీలా పోటెత్తాయి! తొలిరోజే 35కుపైగా సంస్థలు ఏకంగా రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చాయి......

- తొలిరోజు సూపర్ సక్సెస్.. రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చిన 35 కంపెనీలు
- ఇంధన రంగంలోనే రూ.లక్ష కోట్లు.. లక్షన్నర ఉద్యోగాలు
- పదేళ్లలో లక్ష కోట్ల పెట్టుబడి.. తొలిరోజే 41 వేల కోట్ల ఒప్పందాలు: ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్
- డీప్ టెక్ రంగంలో బ్రూక్‌ఫీల్డ్ యాక్సిస్ 75 వేల కోట్లు
- 31వేల కోట్ల పెట్టుబడులకు ఎవ్రెన్/యాక్సిస సంతకాలు
- రూ.27 వేల కోట్ల పెట్టుబడులకు విన్ గ్రూప్ సిద్ధం




- సల్మాన్‌ఖాన్ రూ.10 వేల కోట్లు.. మేఘా 8 వేల కోట్లు
- వంతారా తరహాలో జూ ఏర్పాటుకు రిలయన్స్ ఓకే
- మై హెూం నుంచి గ్లోబల్ కంపెనీల దాకా ఎంవోయూల వెల్లువ.. సీఎం రేవంత్ రెడ్డిపై ప్రశంసల వర్షం
- తెలంగాణ గ్లోబల్ సదస్సు తొలిరోజు సూపర్ సక్సెస్

హైదరాబాద్, డిసెంబరు 8: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో పెట్టుబడులు సునామీలా పోటెత్తాయి! తొలిరోజే 35కుపైగా సంస్థలు ఏకంగా రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చాయి! వీటిలో రాష్ట్రంలోని మై హెూం, అపోలో గ్రూపుల నుంచి విదేశాల్లోని డొనాల్డ్ ట్రంప్, విన్ గ్రూపులూ ఉన్నాయి. రాష్ట్రంలో ఉన్న పెట్టుబడి అవకాశాలను ప్రపంచ పారిశ్రామికవేత్తల ముందు ఆవిష్కరించే ప్రధాన ఉద్దేశంతో భారత ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసిన రెండు రోజుల తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం మధ్యాహ్నం ప్రారంభమైంది. సదస్సును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించి మాట్లాడారు. అనంతరం వేదికపై మిగతా..2లో

## ఇండిగోపై విచారణ జరుగుతోందన్న రామ్మోహన్ నాయుడు

- ఇండిగో సంక్షోభానికి ముందు ఏం జరిగిందంటే... రాజ్యసభకు వివరించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు
- విమర్శలు, ఆరోపణలకు రాజ్యసభలో సమాధానం
- సంక్షోభానికి ముందు జరిగిన సంఘటనల క్రమాన్ని వివరించిన కేంద్ర మంత్రి



అమరావతి : ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో తలెత్తిన కార్యకలాపాల సంక్షోభంపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఇది పూర్తిగా ఆ సంస్థ అంతర్గత వైఫల్యమేనని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు రాజ్యసభలో స్పష్టం చేశారు. నిబంధనలను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఒక ఉదాహరణగా నిలిచేలా వ్యవహరిస్తామని ఆయన గట్టిగా హెచ్చరించారు. కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ అడిగిన ప్రశ్నకు సోమవారం రాజ్యసభలో మంత్రి సమాధానమిచ్చారు. ఇండిగో విమానాల రద్దుకు, సర్వీసుల అంతరాయానికి ఏఎంఎస్ఎస్ సిస్టమ్‌లో సాంకేతిక లోపాలు కారణం కాదని, అది కేవలం ఇండిగో సంస్థ మిగతా..2లో

**మొదటి పేజీ తరువాయి**

## తిరుపతి ఘటనపై హెూంమంత్రి అనిత సీరియస్..

## దర్యాప్తు కోసం ఒడిశాకు ప్రత్యేక బృందం

అమరావతి : తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి ఘటనపై రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ఈ కేసు దర్యాప్తు పురోగతిపై తిరుపతి ఎస్పీ, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో ఆమె ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనలో నిందితులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని హెూంమంత్రి తెలిపారు. తిరుపతి ఎస్పీ స్వయంగా ఈ కేసును పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ప్రాథమిక దర్యాప్తులో భాగంగా సాక్ష్యాధారాలు, ఇతర కీలక సమాచారం సేకరించేందుకు ఒక ప్రత్యేక పోలీసు బృందాన్ని ఒడిశాకు పంపినట్లు అనిత వెల్లడించారు. బాధితురాలికి న్యాయం చేయడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి అనిత పునరుద్ఘాటించారు. మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఇలాంటి దారుణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆమె హెచ్చరించారు. ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసి, బాధితురాలికి త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని పోలీసు అధికారులను హెూంమంత్రి ఆదేశించారు.

## ఇండిగో ప్రయాణికులకు రూ.827 కోట్ల రిఫండ్

డిసెంబూర్ 1 వరకు 9,55,591 టిక్కెట్లు రద్దయినట్లు పౌర విమానయాన శాఖ తెలిపింది. వీటి విలువలో రూ.827 కోట్లు రిఫండ్ చేసినట్లు పేర్కొంది. డిసెంబర్ 1 నుంచి 7 వరకు 5,86,705 టిక్కెట్లు రద్దు కాగా, రూ.570 కోట్లు ప్రయాణికులకు అందినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. విమానాల సర్వీసుల రద్దు వల్ల వివిధ విమానాశ్రయాల్లో దాదాపు 9,000 బ్యాకేజీలు నిలిచిపోయినట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వాటిలో 4,500 బ్యాగులను ఇప్పటికే ప్రయాణికులకు అందజేసినట్లు తెలిపింది. వచ్చే 36 గంటల్లో మిగిలిన వాటిని డెలివరీ చేసేందుకు ఇండిగో ఏర్పాటు చేస్తోంది. సోమవారం మొత్తం 500 సర్వీసులు రద్దయ్యాయని వెల్లడించింది. ఇదిలా ఉండగా, సర్వీసుల పునరుద్ధరణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు తమ మాతృసంస్థ ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ ప్రత్యేకంగా ఒక క్రైసిస్ మేనేజ్‌మెంట్ గ్రూప్‌ను ఏర్పాటు చేసినట్లు ఇండిగో తెలిపింది. డిసెంబర్ 4న జరిగిన బోర్డు సమావేశంలో దీని ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ..

## రూ.3 కోట్ల రివార్డున్న కమాండర్ లొంగుబాటు

రూ.3 కోట్ల రివార్డు ఉన్న కీలక నేత రాంధేర్ కూడా ఉండటం గమనార్హం. రాంధేర్ చాలాకాలంగా ఎంఎంసీ (మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్) జోన్‌లో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. గతంలో మిళింద్ తెల్టుంబే మరణించిన తర్వాత ఆయన ఎంఎంసీ బాధ్యతలను స్వీకరించారు. ఈ జోన్‌లో పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న రాంధేర్ లొంగుబాటును పోలీసులు కీలక విజయంగా పరిగణిస్తున్నారు. తాజాగా రాంధేర్ లొంగుబాటుతో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలు దాదాపుగా నక్సల్స్ రహితంగా మారాయని అధికారులు భావిస్తున్నారు. ఇది భద్రతా బలగాలకు వ్యూహాత్మకంగా ఎంతో మేలు చేస్తుందని విశ్లేషిస్తున్నారు. ఇటీవలి కాలంలో వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టులు పెద్ద సంఖ్యలో లొంగిపోతున్న విషయం తెలిసిందే.

## తాగుబోతుల తెలంగాణ'గా

## మార్చేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలకు మొండి చేయి చూపిందని, పాలన పూర్తిగా ఆగమాగంగా ఉందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. పూర్తిస్థాయి రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే తాను రాజీనామాకు సిద్ధమని... నిరూపించలేకపోతే రాజీనామాకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా? అని సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రెండేళ్ల పాలన అనేది ప్రభుత్వ పనితీరుకు గీటురాయిలాంటిదని, కానీ ఈ ప్రభుత్వం నిస్సారంగా, నిరర్థకంగా మిగిలిపోయిందని హరీశ్ రావు దుయ్యబట్టారు. "ఈ రెండేళ్లలో ఆత్మస్తుతి, పరనింద తప్ప కాంగ్రెస్ చేసిందేమీ లేదు. మా ప్రభుత్వం రాగానే మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలు తెచ్చాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా దర్బార్ కూడా ఇప్పుడు అమలు కావడం లేదు. కేసీఆర్ తెచ్చిన మెట్రో రైలు, ఫార్మా సిటీ వంటి కీలక ప్రాజెక్టులను రద్దు చేయడం మినహా వీరేమీ చేయలేదు" అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆదాయం కూడా పూర్తిగా తగ్గిపోయిందని ఆరోపించారు. రైతుల సమస్యలపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. "మక్కలు కొని 50 రోజులు దాటినా రైతులకు ఇంకా డబ్బులు ఇవ్వలేదు. రైతులకు బేడీలు వేసిన ఈ ప్రభుత్వం రైతు సంక్షోభ ప్రభుత్వం. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా మద్యం దుకాణాలకు నోటిఫికేషన్లు ఇచ్చి రాష్ట్రాన్ని 'తాగుబోతుల తెలంగాణ'గా మార్చేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు" అని విమర్శించారు. ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు అడిగితే విజిలెన్స్, ఏసీబీ దాడులు చేయిస్తోందని ఆరోపించారు. గ్లోబల్ సమ్మిట్‌ను "గోబెల్స్ సమ్మిట్" అని ఎద్దేవా చేశారు. "గతంలో దావోస్ వెళ్లి డొల్ల కంపెనీలతో ఒప్పందాలు చేసుకుని రేవంత్ నవ్వులపాలయ్యారు. ఇప్పుడు గ్లోబల్ సమ్మిట్ జరుగుతున్న భూమి, ఫార్మా సిటీ కోసం సేకరించిన 13 వేల ఎకరాల భూమి బీఆర్ఎస్ హయాంలో సమీకరించినదే. అందులో రేవంత్ చెమట చుక్క కూడా లేదు" అని అన్నారు. కేసీఆర్ యువత ఉద్యోగాల కోసం ఆలోచిస్తే, రేవంత్ ఆ భూములను తన అనుయాయులకు పంచిపెడుతున్నారని ఆరోపించారు. రెండో ఏడాది పాలన "పెనంలోంచి పొయ్యిలో పడినట్లు ఉంది" అని, మూడో ఏడాది ఏమవుతుందో చూడాలని వ్యాఖ్యానించారు.

## బెంగళూరు తర్వాత ఐటీ ఎగుమతుల్లో

## తెలంగాణ గణనీయ వాటాను కలిగి ఉంది

ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్ తరానికి ఏం కావాలో తెలంగాణ ప్రభుత్వం ఆలోచన చేసిందని ఆయన ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రం, దక్షిణ భారతదేశ అభివృద్ధికి కర్ణాటక సహకరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ రాష్ట్రం కూడా గణనీయమైన వాటాను కలిగి ఉందని అన్నారు. కాలిఫోర్నియా వంటి ప్రపంచస్థాయి నగరాల్లో 13 లక్షల మంది భారతీయ ఇంజినీర్లు పనిచేస్తున్నారని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రిగా రెండేళ్లు పూర్తి చేసుకున్న రేవంత్ రెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి మరింత దృఢంగా నిలదొక్కుకోవాలన్న ఉద్దేశంతో తాను ఈ సదస్సుకు వచ్చానని ఆయన పేర్కొన్నారు.

## చైనాలోని ఆ ప్రావిన్స్ ను స్ఫూర్తిగా తీసుకున్నాం

చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం ముందుకు సాగుతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గ్వాంగ్‌డాంగ్ రెండు దశాబ్దాల్లోనే అత్యధిక పెట్టుబడులు సాధించిందని తెలిపారు. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'లో ఆయన మాట్లాడుతూ, కొత్త రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2047 నాటికి సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నామని అన్నారు. తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనేది తమ ఆశయమని అన్నారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలను, అభిప్రాయాలను స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందని, దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతంగా ఉండాలనేది తమ ఆశయమని అన్నారు. లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడితే అసాధ్యమేమీ కాదని అన్నారు. అందరి సహకారంతో లక్ష్యాన్ని చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలో తెలంగాణ కల సాకారమైందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోనే తెలంగాణ కొత్త రాష్ట్రమని, దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నప్పటికీ, 5 శాతం ఆదాయం ఇస్తున్నామని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించామని అన్నారు. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించామని అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నామని అన్నారు. చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ స్ఫూర్తిగా ముందుకు వెళుతున్నామని అన్నారు. అది 20 ఏళ్లలోనే అత్యధిక పెట్టుబడులు సాధించిందని వెల్లడించారు. ఇక్కడ కూడా గ్వాంగ్‌డాంగ్ నమూనాను అమలు చేయదలిచామని అన్నారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాలు మాకు ఆదర్శమని అన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. వచ్చే పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## తెలంగాణ ప్రగతికి నవ సేద్యం

రైతు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా వర్ధిల్లుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన వ్యవసాయాన్ని ఆధునిక బాట పట్టించడం, సాగుదారుల రాబడిని పెంచడం నేడు అత్యావశ్యకం. 'తెలంగాణ రైజింగ్' పేరుతో రాష్ట్రం ఇప్పుడు ఒక కొత్త దశలోకి ప్రవేశిస్తోంది. ఇలాంటి తరుణంలో సేద్య రంగానికి ప్రపంచస్థాయి దిశా నిర్దేశం చేసేందుకు నేటి గ్లోబల్ సమ్మిట్‌లో 'ది రేర్ స్ట్రాటజీ- విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా రైతుల ఆదాయం పెంపు'పై చర్చలు సాగనుండటం శుభ పరిణామం. వికసిత భారత్ ఆవిష్కృతమయ్యే 2047 నాటికి తెలంగాణను మూడు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. అందులో భాగంగా వ్యవసాయ- ఆహార రంగాన్నీ అసాధారణ వృద్ధి రేటుతో జోరెత్తించాలని భావిస్తోంది. తెలంగాణను ప్రపంచ వ్యవసాయ యవనికపై ప్రత్యేకంగా నిలిపేందుకు ఎన్నో అవకాశాలున్నాయి. ఆ దిశగా పెట్టుబడులతో పాటు నూతన ఆలోచనలనూ, మానవ వనరులనూ రాష్ట్రం వైపు తిప్పేందుకు 'తెలంగాణ రైజింగ్' గ్లోబల్ సమ్మిట్ ఉపయోగపడుతుంది. నేటి సాగు లక్ష్యం కేవలం అధిక దిగుబడులను సాధించడమే కాదు- ఉత్పత్తిని విలువగా మార్చడం, దాన్ని మార్కెట్లకు తీసుకెళ్లడం, మార్కెట్‌ను ప్రపంచంతో అనుసంధానం చేయడం, ప్రపంచస్థాయిలో పోటీపడేలా చిన్న రైతును సిద్ధం చేయడం! ఒకప్పుడు తెలంగాణ ఆహార స్వావలంబన కోసం పరుగులు తీసింది.

# ఇండిగోపై విచారణ జరుగుతోందన్న రామ్మోహన్ నాయుడు

**మొదటి పేజీ తరువాయి**



అంతర్గత ప్రణాళికా లోపం, సిబ్బంది రోస్టరింగ్ వ్యవస్థలోని సమస్యల వల్లే జరిగిందని ఆయన తేల్చిచెప్పారు. "ప్రస్తుతం మనం చూస్తున్న ఇండిగో సంక్షోభానికి వారి సిబ్బంది రోస్టరింగ్ వ్యవస్థ, అంతర్గత ప్రణాళికా వైఫల్యమే కారణం" అని మంత్రి అన్నారు.

సంఘటనల క్రమాన్ని వివరించిన కేంద్ర మంత్రి

ఈ సందర్భంగా మంత్రి పూర్తి వివరాలను సభ ముందుంచారు. ఇండిగో సంక్షోభానికి ముందు ఏం జరిగిందో వివరించారు. హైకోర్టు ఆదేశాల మేరకు పైలట్లు, సిబ్బంది విధి నిర్వహణ సమయాలకు సంబంధించిన కొత్త నిబంధనలను ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. ఈ నిబంధనల అమలుకు ముందు అన్ని విమానయాన సంస్థలతో, భాగస్వాములతో విస్తృతంగా చర్చలు జరిపినట్లు వివరించారు. మొత్తం 22 మార్గదర్శకాలలో 15 నిబంధనలను జూలై 1న, మిగిలిన 7 నిబంధనలను నవంబర్ 1 నుంచి అమలులోకి తెచ్చామని చెప్పారు. కొన్ని విమానయాన సంస్థలు తమ ప్రత్యేక అవసరాల రీత్యా (రాత్రిపూట కార్యకలాపాలు, ఈశాన్య రాష్ట్రాల రూట్లు, ఏటీఆర్ విమాన సర్వీసులు) కొన్ని మినహాయింపులు కోరాయని, వాటిపై డీజీసీఏ పలు దఫాలుగా చర్చలు జరిపిందని తెలిపారు. కఠినమైన భద్రతా ప్రమాణాలను అంచనా వేసిన తర్వాతే అనుమతించదగిన మార్పులకు ఆమోదం తెలిపామని అన్నారు. కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాక నెల రోజుల పాటు కార్యకలాపాలు సజావుగా సాగాయని గుర్తుచేశారు. "డిసెంబర్ 1న కూడా ఇండిగో సంస్థ ప్రతినిధులతో సమావేశం జరిగింది. వారు కొన్ని వివరణలు కోరగా, మంత్రిత్వ శాఖ వాటిని అందించింది. ఆ సమావేశంలో కూడా ఇండిగో తమకు ఎలాంటి సవాళ్లు ఉన్నాయని చెప్పలేదు, ఏ సమస్యనూ మా దృష్టికి తీసుకురాలేదు. కానీ డిసెంబర్ 3న అకస్మాత్తుగా విమానాలు రద్దు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలిసిన వెంటనే పౌర విమానయాన శాఖ జోక్యం చేసుకొని పరిస్థితిని చక్కదిద్దింది" అని మంత్రి వివరించారు.

భద్రత విషయంలో రాజీ లేదు

"ప్రయాణికుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. పైలట్లు, సిబ్బంది, వ్యవస్థ, ప్రయాణికులు.. అందరి సంక్షేమం ప్రభుత్వానికి ముఖ్యమే. అన్ని విమానయాన సంస్థలు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని మంత్రిత్వ శాఖ చాలా స్పష్టంగా ఉంది" అని రామ్మోహన్ నాయుడు నొక్కి చెప్పారు. ఇది ఇండిగో సంస్థ రోజువారీ కార్యకలాపాలకు సంబంధించిన అంశమని, తమ సిబ్బందిని, రోస్టర్‌ను నిర్వహించుకోవాల్సిన బాధ్యత వారిదేనని అన్నారు. నిబంధనలు సక్రమంగా అమలయ్యేలా చూడటమే తమ పాత్ర అని, ఆ విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై ఇప్పటికే విచారణ జరుగుతోందని, ప్రభుత్వ స్పందన చాలా దృఢంగా ఉంటుందని మంత్రి పునరుద్ఘాటించారు. "మేం కఠిన చర్యలు తీసుకుంటాం. భవిష్యత్తులో నిబంధనల ఉల్లంఘనకు పాల్పడకుండా ఇదొక ఉదాహరణగా నిలుస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

# కరెంట్ ఛార్జీలపై సీఎం చంద్రబాబు గుడ్‌న్యూస్




కరెంటు ఛార్జీలు ఈ ఏడాది కూడా పెంచమని... వచ్చే ఏడాది పెంచుకుంటామని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో చాలా చోట్ల గ్రౌండ్ వాటర్ పెంచగలిగామన్నారు. ఏపీ బ్రాండ్ రాష్ట్రంలో పూర్తిగా దెబ్బతిన్నదని.. పరిశ్రమలను వెళ్లగొట్టారని మండిపడ్డారు. విద్యా వ్యవస్థలో ఆంగ్ల మీడియం అని చెప్పి డ్రాపవుట్లను పెంచారన్నారు. ఆలిండియా లెవల్‌లో టాప్ ఫైవ్ ఉన్న ఎడ్యుకేషన్ సిస్టంను టాప్ త్రీ లేదా వన్‌కు తీసుకువస్తామని స్పష్టం చేశారు. భూగర్భ జలాలను పెంచడం కూడా చేశామన్నారు. ఇటీవల జరిగిన ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పెట్టుబడుల గురించి అందరికీ తెలిసిందన్నారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయం ఎలా పెరిగిందో చూస్తే రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతోందని అర్థమవుతోందన్నారు. ప్రజలకు ఈ విషయాలన్నీ తెలియాలనే ఉద్దేశంతో అన్నీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర విభజన తరువాత టీడీపీ అయిదేళ్లు అధికారంలో ఉందన్నారు. ఇక్కడ సరాసరి జీఎస్టీ 13.5 శాతం సాధించామని... కేంద్ర జీఎస్డీపీ కన్నా ఎక్కువ సాధించామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక 12.02 శాతం వృద్ధి సాధించామని.... ఆల్ ఇండియా లెవల్‌లో 9.8 శాతంగా ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాగా.. 2025-26 తొలి అర్థ సంవత్సరం (ఏప్రిల్ నుంచి సెప్టెంబర్)... అలాగే 2వ త్రైమాసికం (జూలై నుంచి సెప్టెంబర్) ఫలితాలను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. స్థిర ధరల వద్ద నమోదైన ఆర్థిక వృద్ధి, రాష్ట్ర స్థూల ఉత్పత్తి, గ్రాస్ వాల్యూ అడిషన్, వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలు నమోదు చేసిన వృద్ధి గణాంకాలను విడుదల చేశారు. విభజన వల్ల రాష్ట్రానికి వ్యవస్థీకృతమైన నష్టం జరిగిందని ఈ సందర్భంగా సీఎం అన్నారు. 2019-24 పాలన వల్ల వ్యవస్థలు డీఫంక్ట్ అయ్యాయని... రాష్ట్రం అప్పుల్లో కూరుకు పోయిందని తెలిపారు. గత పాలకుల విధ్వంస పాలన వల్ల గ్రోత్ రేట్ తగ్గి రూ.7లక్షల కోట్ల జీఎస్డీపీ కోల్పోయామని వెల్లడించారు. గ్రోత్ రేట్ లేకపోవటం వల్ల రూ. 76,195 కోట్ల ఆదాయం కోల్పోయామన్నారు. గత ప్రభుత్వంలో ఎక్కువ వడ్డీలకు అప్పులు తేవటం వల్ల ప్రజాధనానికి నష్టం కలుగుతోందని చెప్పారు. రుణాల రీ-షెడ్యూలింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బ్రాండ్ తగ్గినప్పుడు వడ్డీ రేటు పెరిగిపోతుందని... తద్వారా రెవెన్యూ జీఎస్డీపీలో రాష్ట్రం చాలా నష్టపోయిందని చెప్పుకొచ్చారు. 25 ఏళ్ల క్రితం చేసిన ఐటీ పాలసీ వల్ల తెలుగు వాళ్ల తలసరి ఆదాయం గరిష్టస్థాయిలో ఉందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు ఎలా పెంచాలన్నదే ఎప్పుడూ తన ఆలోచన అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### రెండో త్రైమాసికం ఫలితాలు:

రెండో త్రైమాసికం ప్రస్తుత ధరల్లో రాష్ట్ర జీఎస్డీపీ మొత్తంగా 11.28 శాతం వృద్ధి రూ.4,00,377 కోట్ల విలువైన జీఎస్డీపీ నమోదు. ఇదే సమయానికి భారతదేశ జీడీపీ 8.7 శాతంగా ఉంది. గతేడాది 2వ త్రైమాసికంలో రాష్ట్ర జీఎస్డీపీ 10.17 శాతంగా ఉంది. దీని విలువ రూ.3,59,778. అంటే ఈ త్రైమాసికంలో జీఎస్డీపీ గతేడాదితో పోల్చుకుంటే 1.11 శాతం పెరిగింది. 2వ క్వార్టర్‌కి రాష్ట్ర జీవీఏ 11.30 శాతం ఉండగా, జాతీయ జీవీఏ 8.7 శాతంగా నమోదైంది. రాష్ట్రంలో వ్యవసాయ - అనుబంధ రంగాల జీవీఏ 10.70 శాతం , పరిశ్రమల రంగం 12.20 శాతం, సేవల రంగం 11.30 శాతం వృద్ధి నమోదైంది. జాతీయ స్థాయిలో జీవీఏ వృద్ధి చూస్తే వ్యవసాయ రంగం 1.8 శాతం, పరిశ్రమల రంగం 8.5 శాతం, సేవల రంగం 10.6 శాతంగా ఉంది.

# తెలంగాణ అభివృద్ధి కోసం క్యూర్, ప్యూర్, రేర్ మోడల్స్

**మొదటి పేజీ తరువాయి**

ఈ సదస్సు జరుగుతోంది. సోమ, మంగళవారాల్లో ఇది కొనసాగనుంది. 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. అందరి సహకారంతో తాము లక్ష్యాన్ని అందుకుంటాం : కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నామని అన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేది తమ ఆశయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని లక్ష్యంగా పెట్టుకున్నదని గుర్తు చేశారు. జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతం ఉండాలనేది తమ ఆశయమని చెప్పారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు ఆహ్వానిస్తున్నామని, లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం తమకుందని, అందరి సహకారంతో తాము లక్ష్యాన్ని అందుకుంటామని వివరించారు.

తెలంగాణ అభివృద్ధి కోసం క్యూర్, ప్యూర్, రేర్ మోడల్స్ : రేవంత్ రెడ్డి

సోనియా, మన్మోహన్ నేతృత్వంలో తెలంగాణ కల సాకారమైందని, తెలంగాణ దేశంలోనే కొత్త రాష్ట్రమని అన్నారు. అన్ని రంగాల నిపుణులు వచ్చినందుకు చాలా సంతోషమని తెలిపారు. దేశజనాభాలో 2.9 శాతమే ఉన్నా 5 శాతం ఆదాయం ఇస్తున్నామని, ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించామని, 3 జోన్లను సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించామని, క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నామని తెలిపారు. చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ స్ఫూర్తిగా ముందుకెళ్తున్నామని, గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ 20 ఏళ్లలోనే అత్యధిక పెట్టుబడులు సాధించిందని అన్నారు. తెలంగాణలో గ్వాంగ్‌డాంగ్ నమూనా అమలు చేయదలిచామని, చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ తమకు ఆదర్శమని వివరించారు. "దేశ స్వాతంత్ర్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించి భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ వేశారు. మేం కూడా తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నాం. ఇందుకు మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రాజ్యాంగ నిర్మాతల నుంచి ఎంతో స్ఫూర్తిని పొందాం. తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారు. దేశజనాభాలో 2.9 శాతమే ఉన్నా 5 శాతం ఆదాయం ఇస్తున్నాం. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించాం. 3 జోన్లను సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించాం. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నాం."- రేవంత్ రెడ్డి, సీఎం 2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది లక్ష్యం : వికసిత్ భారత్ దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. నిర్ణీత లక్ష్యాలు నిర్దేశించుకుని తెలంగాణ ముందుకెళ్తోందని అన్నారు. 2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది లక్ష్యమన్న గవర్నర్, మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. "వికసిత్ భారత్ దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తోంది. 2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చాం. విమానాశ్రయాలు, రైల్వేలు, రోడ్ల విస్తరణ దిశగా చర్యలు చేపట్టాం."- జిష్ణుదేవ్ వర్మ, గవర్నర్ పరిశ్రమల హబ్‌గా తెలంగాణ మారుతోంది : తెలంగాణ గ్లోబల్ సమిట్ విజయవంతమైందని, ఈ రాష్ట్రం ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోందని కైలాస్ సత్యార్థి అన్నారు. 20 లక్షల మంది రైతుల రుణాలు మాఫీ చేశారని, మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే అవకాశం కల్పించారని గుర్తు చేశారు. వికసిత్ భారత్ లక్ష్యం దిశగా ఈ రాష్ట్రం వేగంగా అడుగులు పడుతున్నాయని, 2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారుతుందని, గాంధీ, నెహ్రూ చూపిన దారిలో రేవంత్‌రెడ్డి పాలన నడుస్తోందని తెలిపారు. "బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అసాధ్యం. సమస్యలకు ప్రతి భారతీయుడూ ఒక పరిష్కారం చూపిస్తాడు. ఐకమత్యం, శాంతియుత పరిస్థితులతోనే అభివృద్ధి సాధ్యం. మొత్తం ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా చూస్తాం. ప్రపంచం ఎదుర్కొనే అనేక సమస్యలకు భారత్ వద్ద పరిష్కారం. అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వాల నినాదం కావాలి."- కైలాస్ సత్యార్థి ఫ్యూచర్ ఆఫ్ ఇండియా : కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు రెండేళ్లు పూర్తయిందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఉత్పత్తి, నిర్మాణ రంగాల్లో అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచామని అన్నారు. దేశంలోనే తొలిసారి ఏఐ విలేజ్ నిర్మిస్తున్నామని, స్పష్టమైన లక్ష్యంతో.. ధైర్యంగా, వేగంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఏఐ, స్కిల్స్ యూనివర్సిటీలు వస్తున్నాయని, తమకు విజన్ ఉందని, తగిన ప్రణాళిక ఉందని, ఇది ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ మాత్రమే కాదని, ఫ్యూచర్ ఆఫ్ ఇండియా అని వివరించారు. పదేళ్లలో లక్ష కోట్ల పెట్టుబడులు : తెలంగాణలో ట్రంప్ మీడియా టెక్నాలజీస్ సంస్థ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఫ్యూచర్‌సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమిట్ వేదికగా సంస్థ డైరెక్టర్ ఎరిక్ ఈ మేరకు ప్రకటించారు. వచ్చే పది సంవత్సరాలల్లో రూ.లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించారు. వచ్చే పదేళ్లలో ఈ రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో ఘన స్వాగతం లభించిందని, మంచి ఆతిథ్యం ఇచ్చారని తెలిపారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకెళ్లాలని అన్నారు. స్పష్టమైన ఆలోచనలతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని కొనియాడారు. కేంద్రం మరింత సహకారం అందిస్తుందని ఆశిస్తున్నాం : బెంగళూరుతో హైదరాబాద్ పోటీ పడుతోందని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అన్నారు. తర్వాత తరానికి ఏం కావాలో ఈ ప్రభుత్వం ఆలోచించిందని తెలిపారు. చిన్న రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ కూడా గొప్ప వాటా కలిగి ఉందని కొనియాడారు. కాలిఫోర్నియా వంటి నగరాల్లో 13 లక్షల మంది భారత ఇంజినీర్లు పనిచేస్తున్నారని గుర్తు చేశారు. ఐటీ కంపెనీలకు బెంగళూరు, హైదరాబాద్ గమ్యస్థానంగా ఉన్నాయని అన్నారు. తెలంగాణ, బెంగళూరుకు కేంద్రం మరింత సహకారం అందిస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు.అంతకుముందు వేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించిన సీఎం, సదస్సు ప్రాంగణంలో తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహం ఆవిష్కరించారు.

**మొదటి పేజీ తరువాయి**

# పెట్టుబడుల సునామీ!

ఆశీనులైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతోపాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, నోబెల్ బహుమతి గ్రహీత కైలాశ్ సత్యార్థి, అపోలో గ్రూపుల ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ శోభన కామినేని, ట్రంప్ గ్రూపు డైరెక్టర్ ఎరిక్ స్విడర్ తదితరులు ప్రసంగించారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ, విదేశాల నుంచి పలువురు పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. పలు రాష్ట్రాల పెట్టుబడిదారులు, కన్సల్టెంట్లు, బ్యాంకింగ్ ప్రతినిధులు, అనేక రంగాల ప్రముఖులు తరలి వచ్చారు. ప్రధాన వేదిక కిక్కిరిసిపోవడమే కాకుండా పలువురు ప్రతినిధులు నిలబడే ఉండాల్సి వచ్చింది. దాంతో, కార్యక్రమ వ్యాఖ్యాతలు పలుమార్లు వారిని కూర్చోవాలని పిలుపునివ్వాల్సి వచ్చిందంటే సదస్సు ఏ స్థాయిలో విజయవంతం అయ్యిందో అర్థం చేసుకోవచ్చు. ఇక, 'రండి.. మా రాష్ట్రంలోని అవకాశాలు చూడండి' అని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిస్తే.. వాటిని అందిపుచ్చుకునేందుకు సిద్ధం అంటూ పెట్టుబడిదారులు ఒప్పందాలు చేసుకున్నారు. నిజానికి, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటూ కంపెనీలను ఆహ్వానించడానికి ఇప్పటి వరకూ ప్రభుత్వ ప్రతినిధులు స్విట్జర్లాండ్‌లోని దావోస్ వెళ్లేవారు. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సుల్లో పాల్గొనేవారు. కానీ, దానికి భిన్నంగా రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలిసారిగా దావోస్‌నే హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. హైదరాబాద్‌లో తొలిసారిగా నిర్వహించిన సదస్సు సూపర్ హిట్ అయింది. తొలిరోజే ఏకంగా 35కిపైగా సంస్థలు రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. గత పదేళ్లలో ఎప్పుడూ లేనట్లుగా తెలంగాణకు ఒక విజన్‌ను రూపొందించి.. రాష్ట్రాభివృద్ధికి భవిష్యత్తు కార్యాచరణను సిద్ధం చేసిన సీఎం రేవంత్ రెడ్డిని ప్రపంచ ఆర్థిక వేదిక ఎండీ నుంచి.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతినిధి ఎరిక్ స్విడర్ వరకూ ప్రతి ఒక్కరూ ప్రశంసల్లో ముంచెత్తారు.

### ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ రూ.41 వేల కోట్లు

తొలిరోజు ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ 41 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందాలను చేసుకుంది. ఈ సంస్థ తరఫున సమ్మిట్‌కు హాజరైన దాని డైరెక్టర్ ఎరిక్ స్విడర్ అయితే సీఎం రేవంత్‌ను ఆకాశానికి ఎత్తేశారు. అంతేనా.. రాబోయే పదేళ్లలో లక్ష కోట్లు పెట్టుబడి పెడతామని ప్రకటించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో బ్రూక్‌ఫీల్డ్ యాక్సిస్ వెంచర్స్ కూటమి రూ.75 వేల కోట్లతో గ్లోబల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, డీప్ టెక్ హబ్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. అలాగే, పునరుత్పాదక విద్యుత్తు, ఈవీ ఇన్ఫ్రా విస్తరణకు విన్ గ్రూప్ రూ.27,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.

### పెట్టుబడులు పెట్టిన ఇతర సంస్థలు ఇవే..

స్థానిక వెంచర్లకు సిడ్బీ స్టార్టప్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ సంస్థ రూ.1,000 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. దీనికితోడు వరల్డ్ ట్రేడ్ సెంటర్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుకు రూ.1000 కోట్లను పెట్టుబడి పెట్టనుంది. ఎవ్రెన్/యాక్సిస ఎనర్జీ రూ.31,500 కోట్లతో సోలార్ పవర్, విండ్ పవర్ మెగా ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. మేఘా ఇంజనీరింగ్ గ్రూప్ రూ.8 వేల కోట్లతో సోలార్, పంప్డ్ స్టోరేజ్, ఈవీ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. ఏరో స్పేస్, డిఫెన్స్ రంగాల్లో నిర్వహణ, మరమ్మత్తు, ఓవర్ హాలింగ్ (ఎంఆర్‌వో)తోపాటు కార్గో విస్తరణకు జీఎంఆర్ గ్రూప్ రూ.15,000 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది.డిఫెన్స్, ఏవియానిక్స్ తయారీకి అపోలో మైక్రో సిస్టమ్ లిమిటెడ్ రూ.1,500 కోట్లు పెట్టుబడులకు సిద్ధపడింది. సోలార్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో మిస్సైల్ భాగాలు, ఏరో ఇంజన్ స్ట్రక్చర్‌కు రూ.1,500 కోట్లు, ఎంపీఎల్ లాజిస్టిక్స్ కంపెనీ రూ.700 కోట్లు, టీవీఎస్ ఐఎల్‌పీ రూ.200 కోట్లు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. రెన్యూసిస్, మిడ్‌వెస్ట్, అక్షత్, గ్రీన్ టెక్ ఎలక్ట్రానిక్స్, హైడ్రోజన్ టెక్ విస్తరణకు రూ.7,000 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. డిస్ట్రిబ్యూటెడ్ హైడ్రోజన్ టెక్నాలజీ రంగంలో సోహీ టెక్ ఇండియా రూ.1,000 కోట్లు, ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కృష్ణా పవర్ యుటిలిటీస్ రూ.5,000 కోట్లు, సిమెంట్ రంగ విస్తరణకు అల్ట్రా బ్రైట్ సిమెంట్స్, రెయిన్ సిమెంట్స్ రూ.2000 కోట్లకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

### సీతారాం స్పిన్నర్స్ రూ.3 వేల కోట్లతో టెక్స్‌టైల్ యూనిట్ నెలకొల్పనుంది.

షోలాపూర్ తెలంగాణ టెక్స్‌టైల్ అసోసియేషన్ అండ్ జీనియస్ ఫిల్టర్స్ పవర్ లూమ్ టెక్నికల్ యూనిట్ రూ.960 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. ప్రముఖ సంస్థ అతిరథ్ హెూల్డింగ్స్ రాష్ట్రంలో 25 కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు నెలకొల్పనుంది. వీటిని స్థాపించేందుకు 4 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. హైదరాబాద్‌లో అత్యాధునిక విశ్వవిద్యాలయం, వైద్య విద్య, పరిశోధనా కేంద్రం నిర్మాణానికి రూ.200 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు అపోలో గ్రూప్ ఒప్పందం చేసుకుంది. రాబోయే మూడేళ్లలో రూ.1700 కోట్ల పెట్టుబడి పెడుతున్నామని, ప్రోటాన్ థెరపీ, ఇన్నోవేషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. అంతర్జాతీయ మోటార్ స్పోర్ట్స్ సంస్థ సూపర్ క్రాస్ ఇండియా తెలంగాణలో ప్రపంచస్థాయి రేసింగ్ ట్రాక్, శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయనుంది. ఇది క్రీడా పర్యాటకం అభివృద్ధికి దోహదం చేయనుంది. యూనివర్సిటీ ఆఫ్ లండన్ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో ఆధునిక నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది.

### విభిన్న రంగాల్లో వేల కోట్ల పెట్టుబడులు

రైజింగ్ సదస్సుల్లో విభిన్న రంగాల నుంచి రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, గ్రీన్ ఎనర్జీ, విద్యుత్, రవాణా, విద్య, వైద్యం, పర్యాటకం, వినోదం.. ఇలా పలు రంగాల పారిశ్రామికవేత్తలు తెలంగాణ ప్రభుత్వంతో పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఒక్క ఇంధన రంగంలోనే లక్ష కోట్ల రూపాయలకుపైగా పెట్టుబడులు తరలివచ్చాయి. తద్వారా 1,52,300 మందికి ఉద్యోగాలు కల్పిస్తామంటూ 14 సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి. ఫ్యూచర్ సిటీలో కొత్త జూ పార్క్ ఏర్పాటుకు రిలయన్స్‌కు చెందిన వంతారా ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు. అలాగే, సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో తొలి రోజు డీప్ టెక్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ రంగాల్లో పలు పెట్టుబడుల ఒప్పందాలపై సంతకాలు చేశారు.

# తల్లి తండ్రులు పిల్లల బాధ్యత..!



### జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** తల్లి తండ్రులకు కంటనీరు పెట్టించిన వారు ఎంత దురద ృష్టవంతులో ఆనంద భాష్పాలు తెప్పించిన వారు అంతటి అద ృష్టవంతులు. వాళ్ళు ఉన్నంత కాలము మనము ఉంటాము. మనం ఉన్నతం కాలము వాళ్ళు ఉండరు, బిడ్డలు శక్తి సామర్థ్యాలు పొందే కాలంలో తల్లి తండ్రులకు శక్తి సామర్థ్యాలు తగ్గిపోతాయి. బిడ్డలకు ఉన్నతమైన భవితపై ఆశలు చిగురించే సమయంలో తమ భవితపై అంతులేని అనిశ్చితికి లోనయ్యే సమయం వారిది. బిడ్డలకు కొత్త కొత్త ప్రపంచాలు ఏర్పడే కాలంలో బిడ్డలే తమ ప్రపంచంగా మారే కాలం తల్లి తండ్రులది. రేపటి అంతులేని ఆశ బిడ్డలది. రేపటిపై అర్థంకాని అయోమయం తల్లి తండ్రులది. తమ జీవితాలని పెట్టు బడిగా పెట్టి పిల్లల భవితను తీర్చి దిద్దిన తల్లితండ్రులకు కొంత ప్రేమ మరికొంత ఆసరా ఇంకొంత ధైర్యం కలిగించవలసినది ఆ బిడ్డలే! తమకంటూ ఏమి మిగుల్చుకోని తల్లి తండ్రుల త్యాగాలను గుర్తించకున్నా బాధ పడని తల్లితండ్రులు ఏవోవో కోరికలతో అత్యాశలతో స్థాయికి మించి పిల్లల కోరికలతో నిష్టురంగా మాట్లాడితే కలిగే బాధ వర?నాతీతము. జీవితాన్నిచ్చిన తల్లితండ్రులకు రెండు పూటలా తిండితో పాటు రెండు మాటలు ప్రేమతో మాట్లాడితే ఎంత ఆనందిస్తారో.! ఏ తల్లి తండ్రులు బిడ్డలకు భారంగా మారాలని కోరుకోరు. తమ పనులు తాము చేసుకుంటూ దాటిపోవాలనే ఆశిస్తారు. అలా జరగనప్పుడు వారి ఖరి ప్రయాణానికి అంతులేని ప్రేమను పంచి ఆనందంగా ముగించటం బిడ్డల బాధ్యత. ఆ దేవుడు కూడా మెచ్చుకొనేది అటువంటి జీవులనే. తల్లి తండ్రులను గౌరవించని వాడు ఎన్ని పూజలు చేసినను ఆ దేవదేవుడు స్వీకరించడు.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

# మధ్యంతర పరీక్ష ఫలితాలు భేష్

### కాంప్లెక్స్ అధికారి గణేష్ సింగ్





**అక్షర విజేత క ృష? :** క ృష? మండలంలోని ప్రాథమిక పాఠశాల ముదుమాలను కాంప్లెక్స్ అధికారి గణేష్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భరేగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ తో కలిసి 3వ తరగతి తెలుగు, 2వ తరగతి ఆంగ్లము, 5వ తరగతి గణితం పాఠ్య బోధనను పరిశీలించారు. మధ్యంతర పరీక్ష ఫలితాల ఆధారంగా విద్యార్థులను వారి యొక్క సామర్థ్యాలను మూల్యాంకన%శీ% చేసి సంత ృప్తివ్యక్తం చేశారు, ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు

# ప్రజావాణికి 12 ఫిర్యాదులు

### ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి
### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లాఅదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సోమవారము సమీక ృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 12 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర ,డి ఆర్ డి ఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గ ృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి లో పథకాలు అందుకున్న అక్కతమ్ముడు



**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ పట్టణానికి చెందిన మీసేవ నిర్వాహకుడు గంట్యాల ప్రవీణ్ లక్ష్మీ దంపతుల కుమారుడు గంట్యాల హర్షిత్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో వీర కుంఫు అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కుంగ్ ఫు డో ఛాంపియన్ షిప్ 2025 లో కరాటే పోటీలో పాల్గొని విజయం సాధించి స్వర? పథకాన్ని అందుకున్నాడు. ప్రవీణ్ కుమార్తె గంట్యాల హారిణి కూడా కుంగ్ ఫు డో పోటీలో పాల్గొని గెలుపుతో వెండి పథకాన్ని సాధించి రాయికల్ పట్టణ ప్రజల ప్రశంసలు పొందారు. ఈ సందర్భరేగా కుంగ్ ఫు డో మాస్టర్ కనక ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం పిల్లల క ృషి, పట్టుదల, సాధన ఈ విజయానికి కారణమని అన్నారు.

## గ్రామాల మౌలిక సదుపాయాల కల్పన కోసం అనునిత్యం కృషి చేస్తా ఝ- జగిత్యాల ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్

### ఏకగ్రీవంగా ఎన్నికైన వీరాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గానికి అభినందన





**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ మండలం వీరాపూర్ గ్రామం లో గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన దిండిగాల గంగవ్వ రామస్వామి లను మరియు పాలకవర్గం (వార్డు సభ్యులు)ను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శాలువాలతో సత్కరించి అభినందనలతో కూడిన శు భాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల మౌలిక సదుపాయాలు కల్పన కోసం అనునిత్యం క ృషి చేస్తానని వీరాపూర్ రామాజీపేట రోడ్డు మంజూరైన దని కొన్ని కారణాల వల్ల పనుల ప్రారంభం ఆలస్యం జరిగిందని త్వరలో ఆ రోడ్డు పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. గ్రామంలో పాఠశాల అభివ ృద్ధి, రోడ్లు, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి క ృషి చేస్తానని అన్నారు. గ్రామంలో సర్పంచ్ ను వార్డు సభ్యులను ఏకగ్రీవం గా ఎన్నుకున్న వీరాపురం ప్రజలకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అభినందనలు తెలిపారు.

## వీరాపుర్ గ్రామఅభివృద్ధికి మీతో పాటు నేను కూడా తోడ్పడుతా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి




**అక్షర విజేత రాయికల్ :** రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ మరియు వార్డు సభ్యులను గ్రామ ప్రజలందరూ ఏకగ్రీవం చేసిన వీరాపుర్ గ్రామ ప్రజలకు అభినందనలు తెలియజేస్తున్నానని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇంద్రభవన్ లో వీరాపురం గ్రామ సర్పంచ్ దిండిగాల గంగు రామస్వామి గౌడ్ మరియు వార్డు సభ్యులు దుంపల నర్సిరెడ్డి, లావణ్య, తోట్ల రెడ్డి, అంజన్న, నరేష్,మురళి, మమత, అమీర్ బీ లను మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భరేగామాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ దిండిగల రామస్వామి గౌడ్ గతంలో సర్పంచిగా ఉన్ననాడే గ్రామానికి సంబంధించిన త్రాగునీటి ఎద్దడి లేకుండా రాయికల్ రోడ్డుకు బావి తవ్వించి నీటి సమస్యను పరిష్కరించారని గుర్తు చేస్తూ, వీరాపుర్ గ్రామ ప్రజలు గతంలో సర్పంచ్ గా రామస్వామి గౌడ్ చేసిన అభివ ృద్ధి పనులను ద ృష్టిలో ఉంచుకొని తిరిగి రామస్వామి గౌడ్ సర్పంచ్ అవుతూనే బాగుంటదని గ్రామాన్ని ఐక్యంగా నిలబెడతారని గ్రామ అభివ ృద్ధి కొరకు పాటుపడతారని భావనతోనే, మహిళా రిజర్వేషన్ కావడంతో రామస్వామి సతీమణి గంగు ను వీరాపుర్ గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎంపిక చేయడం అభినందనీయమన్నారు.

## జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు



**అక్షర విజేత,గణపురం:** గణపురం మండల కేంద్రంలోని ఫ్రోబెల్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు జిల్లాస్థాయిలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో పాల్గొని సీనియర్ విభాగం మొదటి బహుమతి సాధించిన విద్యార్థులు పి వైశాలి,పి దీక్ష త ృతీయ బహుమతిని బి.రుతిక చౌహన్,ఈ సాన్వితలు. గెలుచుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో గెలుపొందిన విద్యార్థినిలకు జిల్లా విద్యాధికారి ఎం రాజేందర్ బహుమతులు, సర్టిఫికెట్లు అందజేసి విద్యార్థినిలను అభినందించడం జరిగింది. ఈ సందర్భరేగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యల్ క ృష? మాట్లాడుతూ విద్యార్థినిలు సైన్స్ ఫెయిర్ లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ ద ృష్టి కోణం పెరుగుతుందని,ప్రయోగాలు చేయడం ద్వారా ప్రాక్టికల్ పరిజ్ఞానం పెరిగి, కొత్త ఆలోచనలు అభివ ృద్ధి చేసుకునే అవకాశం లభిస్తుందని ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి వేదికగా నిలుస్తుందని,పోటీ భావన ఆత్మవిశ్వాసం పేరిగి శాస్త్రం పై ఆసక్తి పెరుగుతుందనితెలిపారు. జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో గెలుపొందిన విద్యార్థినిలను పాఠశాల కరస్పాండెంట్ ప్.శివశంకర్ పాఠశాల డైరెక్టర్లు, ఎల్ యాదగిరి, సుంకరి జగన్ రెడ్డి అభినందించడం జరిగింది.

## బీఆర్ఎస్‌లో చేరిన సర్పంచ్ అభ్యర్థి,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి..



**అక్షర విజేత పరకాల ప్రతినిధి :** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంధపెల్లి ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మంధపెల్లి మిరియా తదితరులతో కలిసి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు.ఈ సందర్భరేగా మాజీ ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్‌కు స్వఛరేదంగా రాజీనామా చేశామని పేర్కొన్నారు. గ్రామాభివ ృద్ధి జరుగాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేండ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ పల్లెల అభివ ృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేశారని వెల్లడించారు.పార్టీలో చేరిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి మంధపెల్లి ప్రసాద్,మిరియా,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంధపెల్లి సుధాకర్,యూత్ నాయకులు మంధపెల్లి వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుంటపల్లిలో గులాబీ జెండా ఎగరడం ఖాయం..చల్లా ధర్మారెడ్డి..

### బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి పెంతల సువర?కు మద్దతు తెలుపుతూ బిఆర్ఎస్ లో చేరిన మహిళలు,సొసైటీ డైరెక్టర్,మాజీ ఉప సర్పంచ్,కాంగ్రెస్ నాయకులు..



**అక్షర విజేత: హన్మకొండ/సంగెం :** వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం సంగెం మండలం కుంటపల్లి గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి పెంతల సువర?కు మద్దతు తెలుపుతూ గ్రామం నుండి సుమారు 50 మంది మహిళలు, సంగేమ్ సొసైటీ డైరెక్టర్ గోపతి రాజకుమార్,మాజీ ఉప సర్పంచ్ గోపతి సారంగంలతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీని వీడుతూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి పార్టీ కండువాకప్పి మాజీ ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భరేగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..ఇదే ఉత్సాహంగా గ్రామంలో మహిళలకు నిత్యం అందుబాటులో ఉంటున్న మన అభ్యర్థి పెంతల సువర?ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అధికార దాహంతో పూటకో పార్టీ మారే వారికి సువర? గెలుపు చెంప పెట్టులా మారాలని అన్నారు.అధికార బలంతో ప్రజలను భయ బ్రా%శీ%తులకు గురిచేస్తే సహించేదిలేదని మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారంలో ఉన్న,ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ ఎప్పుడు ప్రజల పక్షం ఉంటుందని అన్నారు.బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో సంగెం సొసైటీ డైరెక్టర్ గోపతి రాజకుమార్,కుంటపల్లి మాజీ ఉప సర్పంచ్ గోపతి సారంగం లతో పాటు బందెల ప్రసాద్,జక్క వెంకటేష్,జక్క కుమార్,నాణిబోయిన వికాస్,నేరెళ్ల స్వర?లత,గాదె అనిత,ఆమిరెడ్డి జ్యోతి,ఎనపోతుల రాధమ్మ,పడాలా సరస్వతి,దానం లక్ష్మి,సింగం భూతల్లి,ఎనపోతుల సునీత,కావటి శారద,గోవిందుల ప్రమీల తో పాటు 50 మ%శీ%దికిపైగా చేరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో విధులు కీలకం జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ. గౌతమ్ రెడ్డి





**అక్షరవిజేత,రాయికల్:** గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా జరగాలని జగిత్యాల జిల్లా పరిషత్ సీ.ఈ.వో. గౌతంరెడ్డి అన్నారు. రాయికల్ మండలంలో జరిగే అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు రెండవ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణకార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ గౌతమ్ రెడ్డి హాజరై పలు అంశాలపై మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో విధులు చాలా కీలకమని, రీపోలింగ్ కు అస్కారం లేకుండా ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా జరగాలన్నారు ప్రతి అంశంపై క్షుణ?ంగా అవగాహన కల్పించుకుని విధులు నిర్వర్తించాలన్నారు. ఎన్నికల ఒకరోజు ముందు ఎన్నికల సామాగ్రి సేకరించడం, ఓటర్ లిస్టు బ్యాలెట్ పేపర్ నూ చెక్ చేసుకోవడం, చాలెంజ్ ఓటు పి.ఓ. డైరీ నింపడం, ఓట్ల కౌంటింగ్, ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహణ, సర్పంచ్,ఉప సర్పంచ్ ల నియామక పత్రాలు ఇవ్వడం పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జడ్పీ డివిజనల్ సీ.ఈ.ఓ నరేష్,జిల్లా విద్యాధికారి రాము,మండల అభివ ృద్ధి అధికారి బింగిచిరంజీవి, ఎంపీఓ సుష్మ ప్రధాన శిక్షకులు, అధికారులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం స్ట్రాంగ్ రూమ్ సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి




**అక్షరవిజేత,సిద్దిపేట ప్రతినిధి :** ఈవిఎం లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ సందర్శించిన సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి సందర్శించారు.ఈ సందర్శనలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి ఈవిఎం గోదాం ను నియమావళి ప్రకారం ఓపెన్ చేసి సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక నియోజకవర్గాల వారీగా మిషన్ లను భద్రపరిచిన ద్వారాలను వాటికున్న సీల్ లను పరిశీలించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలు ప్రకారం అన్ని భద్రత చర్యలు తీసుకుంటున్నామని, గోదాం లోపల, బయట, చుట్టు పరివారం మొత్తం ప్రతిదీ సిసి కెమెరాలో నిక్షిప్తం అవుతాయని రాజకీయ పార్టీ ప్రతినిధులకు కలెక్టర్ తెలిపారు. విజిటర్ రిజిస్టర్ లో సంతకం చేశారు. అనంతరం గోదాం అందరి సమక్షంలో ముఖ ద్వారానికి తాళం వేసి సీల్ వేసారు. ఈ పూర్తి ప్రక్రియ వీడియో గ్రఫీ తీశారు.

# సర్పంచ్ అలాగే వార్డు ఎన్నికల సందర్భంగా అభ్యర్థులకు అధికారిక సూచనలు వెల్లడించిన గీసుగొండ సిఐ విశ్వేశ్వర్



**అక్షర విజేత వరంగల్ బ్యూరో :** సర్పంచ్ అలాగే వార్డు సభ్యులకు ఎన్నికల సందర్భంగా గీసుగొండ సిఐ విశ్వేశ్వర్ అభ్యర్థులకు అధికారిక సూచనలు వివరించారు ఎన్నికల ఆచార నియమావళి (ఎం సి సి) అమలులో ఉన్న సమయంలో శాంతి భద్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు గీసుకొండ పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు తో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నాం. అన్నారు ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి అక్రమాలు లేదా చట్ట ఉల్లంఘనలు సహించబడవు చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎటువంటి నిస్సందేహంగా కఠిన చర్యలు తీసుకోబడతాయి. అన్నారు అలాగే ప్రజాశాంతికి భంగం వాటిల్లకుండా ఎన్నికల విధి విధానాలను తప్పక పాటిస్తారని కోరుకుంటూ పలు సూచనలు చేస్తున్నాం.

1.పోటీ చేయు ఏ అభ్యర్థి కూడా రెచ్చగొట్టే, విద్వేషం సృష్టించే ప్రసంగాలు చేయకూడదు లేదా కులాల, మతాల మధ్య విభేదాలు కలుగజేసే ప్రసంగాలు లేదా పనులు చేయకూడదు.

2.జాతి, మతం, కులం, ప్రాంతం ఆధారంగా ఓటు వేయమని లేదా వేయకూడదని ఎవరిని కోరరాదు.

3.దేవాలయాలు, మసీదులు, చర్చిల వంటి పూజాస్థలాలను ఎన్నికల ప్రచారం కోసం వేదికలుగా ఉపయోగించరాదు.

4.ఓటర్లను ప్రభావితం చేయడానికి మద్యం అలాగే డబ్బు పంపిణీ చెయ్యరాదు.

5.పోటీ చేయు ఏ అభ్యర్థి, ప్రచార సమయంలో ఎటువంటి ప్రమాదకర ఆయుధాల ఉపయోగించరాదు.

6.పోటీ చేయు ఏ అభ్యర్థి వ్యక్తిగత జీవితానికి సంబంధించిన, ప్రజా జీవితానికి సంబంధం లేని విషయాలపై సాక్ష్యాలు లేకుండా ఆరోపణలు చేయరాదు.

7.అభ్యర్థుల వ్యక్తిగత నివాసాల వద్ద నిరసనలు, ప్రదర్శనలు నిర్వహించరాదు.

8.ప్రైవేట్ అలాగే ప్రభుత్వ భవనాలపై ముందస్తు రాతపూర్వక అనుమతి లేకుండా జెండాలు ఎగరవేయడం, పోస్టర్లు అతికించడం లేదా నినాదాలు రాయడం చేయరాదు. అనుమతి తీసుకున్న పక్షంలో దాని ప్రతిని తక్షణమే ఎన్నికల అధికారికి పంపాలి.

9.ఇతర అభ్యర్థులు లేదా పార్టీల ప్రచార సామాగ్రి లేదా పోస్టర్లు తొలగించడం లేదా ధ్వంసం చేయరాదు.

10.ఎన్నికల చట్టం ప్రకారం కులం మతం ఆధారంగా ఓట్లు కోరడం లేదా మత చిహ్నాలను ఉపయోగించడం ఓటు వేయమని అడగడం నేరం.

11.ఇతర పార్టీలు అలాగే అభ్యర్థుల సమావేశాలను అడ్డుకోవడం లేదా భంగపరచడం నేరం.

12. ప్రచార ఊరేగింపు ప్రారంభానికి ముందే తేదీ, సమయం, మార్గం, ముగింపు ప్రదేశం నిర?యించాలి అలాగే దానిని ఖచ్చితంగా పాటించాలి.

13.ప్రచార ఊరేగింపు వివరాలను ముందుగానే స్థానిక పోలీసు అధికారులకు తెలియజేయాలి, తద్వారా అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయవచ్చు.

14. ప్రచార ఊరేగింపు మార్గంలో నిషేధాజ్ఞలు ఉన్నట్లయితే, ప్రత్యేక అనుమతి పొందినప్పుడే వాటిని మినహాయించి, లేకపోతే నిషేధాజ్ఞలను ఖచ్చితంగా పాటించాలి.

15.తప్పుడు ప్రచారం, ఫేక్ న్యూస్, రెచ్చగొట్టే పోస్టులు పెడితే వారి పై ఐటి చట్టం కింద కేసుల నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం అటువంటి చర్యలకు గ్రూప్ అడ్మిన్లు బాధ్యతగా వహించాల్సి ఉంటుంది.

16. ఎటువంటి అనుమానాస్పద కదలికలు లేదా చట్ట ఉల్లంఘనలు మీ దృష్టికి వస్తే వెంటనే సమాచారం ఇవ్వండి అని

గీసుకొండ సిఐ విశ్వేశ్వర్ పోలీస్ స్టేషన్ హెల్ప్‌లైన్ ఫోన్ నంబర్లు వెల్లడించారు

8712685031
8712585240
8712685251

# మహోన్నత ఘట్టం సాక్షాత్కరించిన రోజు డిసెంబర్ 9

తెలంగాణ వచ్చుడో%ూ% కేసీఆర్ సచ్చుడో!'
నినాదంతో ఢిల్లీని వణికించిన ఉద్యమం

పార్లమెంట్ వేదికగా తెలంగాణ బిల్లు కోసం
పోరాడిన రోజుల్ని గుర్తు చేసిన మాజీ ఎంపీ

తెలంగాణ పోరాటంలో అమరుల త్యాగాలను
తరతరాలకు తెలియజేయాలి

డిసెంబర్ 9 'విజయ్ దివస్' ఘనంగా జరపాలి :
పార్టీ శ్రేణులకు మాజీ ఎంపీ నామ పిలుపు

**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీని 'విజయ్ దివస్'గా ఘనంగా నిర్వహించుకోవాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చిన నేపథ్యంలో నియోజకవర్గ కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహించి కేసీఆర్ దీక్ష, తెలంగాణ పోరాటం, అమరుల త్యాగాలను ప్రజలకు, భవిష్యత్ తరాలకు గుర్తుచేయాలని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పార్టీ శ్రేణులను కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆరు దశాబ్దాలుగా అనేక దశల్లో జరిగిన ఉద్యమంలో భాగంగా, స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకోవాలనే తుది సంకల్పంతో కేసీఆర్ చేపట్టిన దీక్ష ఫలించిన మహోన్నత ఘట్టం సాక్షత్కరించిన రోజు డిసెంబర్ 9 అని నామ గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగిందని నాటి తెలంగాణ పోరాటాన్ని, అమరుల త్యాగాలను నామ %శ్రీ%స్మరించుకున్నారు. చావు--బతుకుల మధ్య ఉన్న.. తెలంగాణ రాష్ట్ర సాధన సంకల్పానికి ఊపిరి పోసిన నాయకుడు కేసీఆర్ "తెలంగాణ వచ్చుడో.కేసీఆర్ సచ్చుడో" అనే నినాదంతో మలి దశ తెలంగాణ ఉద్యమాన్ని దేశ వ్యాప్తంగా ఉప్పొంగించిన ఘనత కేసీఆర్‌దేనని నామ పేర్కొన్నారు. ప్రాణాలకు తెగించి, నిమ్స్ ఆస్పత్రిలో చావు%--%బతుకుల మధ్య ఉండి కూడా తెలంగాణ రాష్ట్ర సాధన సంకల్పాన్ని ఊపిరి పోస్తూ ముందుకు నడిపిన నాయకుడు కేసీఆర్ అంటూ కొనియాడారు. నాడు పదిహేనవ లోక్‌సభలో తాను టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేతగా, తెలంగాణ రైతు బిడ్డగా పార్లమెంట్‌లో జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో స్వయంగా కేసీఆర్ దీక్ష అంశాన్ని లేవనెత్తి సభలో చర్చకు తీసుకురావాలని పోరాడానన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం సహచర సభ్యుడు, ఒక ఉద్యమ నాయకుడు ఆమరణ నిరాహార దీక్షలో ఉండి చావు%--%బతుకుల మధ్య ఆస్పత్రిలో ఉన్నారని, ఆ దీక్షను విరమింపజేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆ సమావేశంలో తాను స్పష్టంగా చెప్పానన్నారు. తాను వ్యక్తం చేసిన అభిప్రాయానికి అన్ని పార్టీల వారు మద్దతు తెలిపారని, నాడు బీజేపీ తరపున దివంగత నేత సుష్మా స్వరాజ్ కూడా ఈ అంశాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రస్తావించారన్నారు. దీక్షలో ఉన్న కేసీఆర్ పరిస్థితిని పార్లమెంట్ వేదికపై గట్టిగా ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తెలంగాణ బిల్లును ప్రవేశపెట్టాలని నిరంతరం గళమెత్తామని తెలిపారు. అంతేకాకుండా స్పీకర్ ఫార్మాట్‌లో తాను, కేసీఆర్ ఇద్దరం కూడా రాజీనామా పత్రాలు సమర్పించిన విషయాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై పార్లమెంట్‌లో గళమెత్తి, సభను స్తంభింపజేసిన రోజులవని



తెలియజేసారు. ఆ పోరాటాల ఫలితంగానే తెలంగాణ బిల్లు ముందుకు వచ్చి రాష్ట్ర ఆవిరాహేనికి దారి తీసిందని స్పష్టం చేశారు.తెలంగాణ చరిత్రను తరతరాలకు గుర్తు చేయాలి - తెలంగాణ రైతు బిడ్డగా బిల్లు పై తొలి ఓటు.ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నాడు తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమకారులు, ఉద్యోగులు నిరంతరం తమ వాణి వినిపించారన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమం ఉప్పొంగి, ఢిల్లీ మెడలు వంచి చివరికి తెలంగాణ సాధించామన్నారు, తెలంగాణ బిల్లు లోక్‌సభలో ప్రవేశపెట్టిన వేళ స్వరాష్ట్రం కోసం తెలంగాణ రైతు బిడ్డగా తానే తొలి ఓటు వేసిన విషయాన్ని నామ తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్ర ఆవిరావేం జరిగిందన్నారు. కేసీఆర్ ఉద్యమ నాయకుడిగా ప్రాణాలకు తెగించి తెలంగాణ తీసుకొచ్చారని, ఆనాటి ఉద్యమ స్ఫూర్తి, అమరుల త్యాగం నేటి తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువరాదన్నారు. అందుకే డిసెంబర్ 9 'విజయ్ దివస్'ను ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించి ఉద్యమ చరిత్రను ప్రజలకు గుర్తు చేయాలని నామ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# సర్పంచ్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షించి ప్రచారంలో పాల్గొన్న



భూక్యా సురేష్ నాయక్





**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాలతో తుంబూరు దయాకర్ రెడ్డి సూచనలతో ఖమ్మం రూరల్ మండలం కస్నా తండా గ్రామపంచాయతి ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా వెళ్లి సిపిఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బానోత్ పాప నాయక్ కత్తేర గుర్తు కు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రచారం లో పాల్గొని కోరిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ . ఈ సందర్భంగా వారితో పాటు ఖమ్మం రూరల్ మండల నాయకుల మారుతి. ఉపేందర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకన్న, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, భద్ర చారీ, కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొని వారి విజయాన్ని కాంక్షించారు.

# నా బలం బలగం మీరే ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

మన ఊరిని అభివృద్ధి చేస్తా

ఊరి సేవకుడిగా పనిచేస్తా

కొటాలగూడ సర్పంచ్ అభ్యర్థి ఎల్లనోల్ల రవీందర్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామ అభివృద్ధిని సాధించేందుకు నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అని కొటాలగూడ సర్పంచ్ అభ్యర్థి ఎల్లనోల్ల రవీందర్ అన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోగల కొటాలగూడ గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మన ఊరిని అభివృద్ధి చేసేందుకు నాకు ఒక్క అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నా బలం నా బలగం ఓటరు దేవుళ్లేనని స్పష్టం చేశారు. గెలిస్తే సర్పంచ్ అవుతానని అన్నారు. కానీ మీ ఇంటి మనిషిగా ఎల్లప్పుడూ నమ్మకంగా ఉంటానని విశ్వాసం వ్యక్తం చేశారు.

# బిజెపి సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

ఓటర్లకు బిజెపి రాష్ట్ర నేత కొయ్యల ఏమాజి విజ్ఞప్తి



**అక్షర విజేత బెల్లంపల్లి :** రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరుస్తున్న సర్పంచ్, వార్డు సభ్యులను భారీ మెజారిటీ తో గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, న్యాయవాది కొయ్యల ఏమాజి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ రోజు తాండూరు మండల కేంద్రంలో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంబాల తిరుపతి గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొయ్యల ఏమాజి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బిజెపి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. గ్రామ పంచాయతీలకు కేంద్రం నేరుగా నిధులు విడుదల చేస్తున్నదని తెలిపారు. కేంద్రం నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఇంకా త్వరగా అభివృద్ధి చెందాలని ఉంటే బిజెపి అభ్యర్థులను గెలిపిస్తేనే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు భరత్ కుమార్, జిల్లా కార్యదర్శి మహేందర్ గౌడ్, సీనియర్ నాయకులు పులగం తిరుపతి, శేషగిరి, పుట్ట కుమార్, తాండూరు సర్పంచ్ అభ్యర్థి కంబాల తిరుపతి, విజయ్ కుమార్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ లో ప్రతిభ కనబర్చిన బెల్లంపల్లి విద్యార్థినిలు




**అక్షర విజేత బెల్లంపల్లి :** తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ 2025-26 అస్మిత ఖేలో ఇండియా జోనల్ సెలెక్షన్ 6,7 2025 తేదీలలో సంగారెడ్డిలోని బదర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి జననీ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. కిక్ బాక్సింగ్ ఓపెన్ ఛాంపియన్ షిప్ విజేతలు: మ్యూజికల్ ఫామ్ లో యు.చరణ్య బంగారు పతకం టీ అన్విత గాయత్రి బంగారు పతకం సాధించి వీరు ఫిబ్రవరి డిల్లీ లో జరగబోయే ఓపెన్ నేషనల్ లెవెల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొననున్నారు. అస్మిత ఖేలో ఇండియా లో మ్యూజికల్ ఫామ్ లో కర?కొండ వైష?వి బంగారు పతకం -32%న్ర్త% పాయింట్ ఫైట్ విభాగంలో ఎండీ. తమన్నా బంగారు పతకం 37%న్ర్త% లైట్ కాంటాక్ట్ విభాగంలో ఎస్. రుచిత బంగారు పతకం జె. సిరివెన్నెల వెండి పతకం, -42%న్ర్త% పాయింట్ ఫైట్ విభాగంలో ఎస్కె. కరీష్మ రాగి పతకం, -47%న్ర్త% పాయింట్ ఫైట్ విభాగంలో డి. ప్రతీక రాగి పతకం, -46%న్ర్త% లైట్ కాంటాక్ట్ విభాగంలో ఎండీ. ఆయేషా రాగి పతకం, o55%న్ర్త% లైట్ కాంటాక్ట్ విభాగంలో ఎండీ.కరిష్మా రాగి పతకం, సీనియర్ -50%న్ర్త% పాయింట్ ఫైట్ విభాగంలో జి. మానస బంగారు పతకం సాధించారని, బంగారు, వెండి పతకాలు సాధించిన విద్యార్థులు ఈ నెల 25నుండి మధ్యప్రదేశ్ లో జరగబోయే అస్మిత ఖేలో ఇండియా స్టేట్ సెలెక్షన్ లో పాల్గొంటారని జననీ సెల్ఫ్ డిఫెన్స్ కోచెస్ అంబాల శిరీష జయప్రసాద్ లు తెలిపారు. వీరిని జననీ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ టెక్నికల్ డైరెక్టర్ ఆవుల రాజనర్సు, ప్రధాన కార్యదర్శి జడి సుప్రియ, మరియు కిక్ బాక్సింగ్ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీలత అభినందించారు

# ఫ్యూచర్ సిటీకి అన్నపూర? స్టూడియో తరలింపు



**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** ఫ్యూచర్ సిటీలో ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ సమ్మిట్ లో నాగార్జున ప్రధాన ఆకర్షణగా నిలిచారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట ఆయన ఫ్యూచర్ సిటీకి వచ్చారు. అక్కడ ముఖ్యమంత్రితో కలిసి స్టాల్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా నాగార్జున కీలక వ్యాఖ్యలు చేశారు. అన్నపూర? స్టూడియోస్ ని కూడా ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తాంమని ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొనడం సంతోషంగా ఉందిని..ప్రభుత్వ విజన్ డాక్యుమెంట్ నేను చదివాను, చాలా అదుతేంగా ఉందని ప్రశంసించారు. ఇక్కడ ఒక ఫిలిం హబ్ ని కూడా తయారు చేయాలని చర్చలు జరుగుతున్నాయని. అన్నపూర? స్టూడియోస్ ని కూడా ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తామన్నారు. అయితే కొత్తగా ఫ్యూచర్ సిటీలో అన్నపూర? స్టూడియోను నిర్మిస్తారా లేకపోతే..పూర్తిగా బంజారాహిల్స్ నుంచి తరలిస్తారా అన్నది క్లారిటీ లేదు. అన్నపూర? స్టూడియోను నిర్మించినప్పుడు అవి కొండలు, గుట్టలు, అతి కష్టం మీద నిర్మాణాలను పూర్తి చేశారు. ఇప్పుడు అన్నపూర? స్టూడియో అత్యంత బిజీ ఏరియాల్లో ఒకటి. ఆ ల్యాండ్ వేల కోట్ల ఖరీదు చేస్తుంది. హిల్ట్ పాలసీలో భాగంగా అన్నపూర? స్టూడియోను ఫ్యూచరీ సిటీకి తరలించేలా ఏమైనా ఒప్పందం చేసుకుంటున్నారా అన్నది తెలియాల్సి ఉంది. హిల్ట్ పాలసీ ప్రకారం ప్రభుత్వం ఓ పర్పస్ కోసం కేటాయించిన భూములు అంటే..ఫ్యాక్టరీ లేదా సినీ స్టూడియో వంటి వాటికి కేటాయించిన భూములు వాటికే వినియోగించాలి. ఇతర వాటికి అనుమతి లేదు. అన్నపూర? స్టూడియో స్టూడియో నిర్వహణకు మాత్రమే ఆ స్థలంలో వినియోగించాలి. మల్టీ యూజ్ గా ప్రభుత్వం మారిస్తే, శివారు ప్రాంతానికి స్టూడియో తరలించి అక్కడ రియల్ ఎస్టేట్, హోటల్స్ వంటివి చేసుకోవచ్చు. నాగార్జునలో మంచి వ్యాపారి ఉన్నారు ఆయన ఏ నిర?యం అయినా తీసుకోవచ్చు.

# జర్నలిస్ట్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి శ్రద్ధాంజలి ఘటించిన కోరిపల్లి శ్రీనివాస్ మాదిగ



**అక్షర విజేత ఖమ్మం:-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణం లక్ష్మీదేవి పల్లి మండలం బోడగుట్టలో నివాసం ఉంటున్న తెలంగాణ పత్రిక ఆర్ సి సీనియర్ రిపోర్టరు హ్యాండ్ జర్నలిస్ట్ కొప్పుల రమేష్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కొద్దిసేపటి క్రితం ఓ హాస్పిటల్లో చికిత్స పొందుతూ తుది శ్వాసవించారు అని తెలిసిన చింతిస్తూ వెంటనే వారి కుటుంబ సభ్యు ఫోన్ ద్వారా పరమశించి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ధైర్యం తెలిపి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ వెంటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దండోరా నాయకులకు ఆదేశాలు ఇచ్చి వారి అంతిమ యాత్రలో పాల్గొనాలని ఆదేశించిన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దేవరకొండ కిరణ్ మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుక్క ముడి సంపత్ కొత్తగూడెం పట్టణ ఇంచార్జ్ ఇనగంటి శ్రీను మాదిగ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మునగలేటి వీరస్వామి అశ్వరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ బుల్లా శ్రీను దుంపటి బాబురావు లు పాల్గొన్నారు.

# మన ఊరి అభివృద్ధి కోసం కృషి చేస్తా

సేవ చేయడానికి ఒక్కసారి అవకాశం కల్పించండి

ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేయండి

కొటాలగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి వడ్డే శేఖర్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మన ఊరు అభివృద్ధి కోసం రాత్రింబగళ్లు పనిచేస్తానని కొటాలగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి వడ్డే శేఖర్ అన్నారు. గ్రామానికి సేవ చేయడానికి ఒక్కసారి అవకాశం కల్పించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోగల కొటాలగూడ గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి వడ్డే శేఖర్ మీడియాతో మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామం అభివృద్ధి చెందలేదని ఆయన ఘాటుగా స్పందించారు.గ్రామంలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ ఓపెన్ సైడ్ డ్రైనేజీల నిర్మాణం పనులను చేపడుతామని తెలిపారు. ఇంటి గ్రామాలకు వెళ్ళేందుకు ఫార్మేషన్ రోజులను వేస్తానని అన్నారు.గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. ఓటరు దేవుళ్ళు ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మీ కుటుంబ సభ్యులలో ఒక వ్యక్తి గా మసులుకుంటానని స్పష్టం చేశారు. గ్రామస్తులందరూ ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

నా బలం బలగం మీరే

మీలో ఒకరిగా మసులుకుంటా

కామారెడ్డిగూడ సర్పంచ్ అభ్యర్థి చించెట్టి శంకరమ్మ



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పాలకురాలిగా కాకుండా మీ సేవకురాలిగా సేవ చేస్తానని కామారెడ్డిగూడ సర్పంచ్ అభ్యర్థి చించెట్టి శంకరమ్మ అన్నారు. పదవి కోసం నేను రావట్లేదు. కానీ ఊరి ప్రగతి కోసం ఎన్నికల్లో నిలబడ్డానని ఆమె స్పష్టం చేశారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోగల కామారెడ్డి గూడ గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి చించేట్టి శంకరమ్మ మీడియా తో మాట్లాడారు. గెలిస్తే సర్పంచ్ అవుతా కానీ ఎప్పటికీ మీ మనిషిగానే మసులుకుంటానని విశ్వాసం వ్యక్తం చేశారు. నేను అధికారం కోసం రావడం లేదు. మన ఊరి అభివృద్ధి కొరకు వస్తున్నానని అన్నారు. గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు అందరితో సమన్వయం చేసుకుంటూ వెళ్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అండర్ డ్రైనేజీ ఓపెన్ డ్రైనేజీ నిర్మాణాలు చేస్తానని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు పింఛన్లు రేషన్ కార్డులు అర్హులైన పేదలకు ఇప్పిస్తానని స్పష్టం చేశారు.

## పోలీసులు -- సర్పంచ్ అభ్యర్థులతో సమావేశం





**అక్షరా విజేత బెల్లంపల్లి :** తాళ్లగుజాల మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్ అభ్యర్థులతో పోలీసులు సమావేశం నిర్వహించారు. బెల్లంపల్లి సర్కిల్‌కు చెందిన సుమారు పది మంది పోలీసు సిబ్బంది పాల్గొన్న ఈ సమావేశానికి సి.ఐ చి. హనోక్ నాయకత్వం వహించారు. ఆయనతో పాటు ఎస్.ఐ రామక ృష?, ఎస్.ఐ శ్రీధర్, తాళ్లగుజాల పోలీసు స్టేషన్ సిబ్బంది, రాములపల్లి అవుట్‌పోస్ట్ కానిస్టేబుళ్లు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా జరగాలంటే ప్రతి అభ్యర్థి చట్టపరంగా ప్రవర్తించాలనే దానిపై పోలీసులు స్పష్టమైన సూచనలు చేశారు. కులం, మతం, భాష పేరుతో ప్రజల్లో ఉద్రిక్తతలు రేపే ప్రకటనలు నిషేధమని అధికారులు తెలిపారు. మతం లేదా కులం పేరిట ఓట్లు అడగడం ఎన్నికల నేరమని స్పష్టం చేశారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల వంటి ప్రార్థనా స్థలాల్లో ప్రచారం చేయరాదని, అభ్యర్థుల వ్యక్తిగత జీవితంపై అసత్య ఆరోపణలు చేయడం కూడా చట్టవిరుద్ధమని వివరించారు. వ్యక్తుల ఇళ్ల ఎదుట నిరసనలు, పికెటింగ్, ఇతర అభ్యర్థుల ప్రచార సామగ్రిని ధ్వంసం చేయడం వంటి చర్యలు పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. పోలింగ్‌కు నలభై నాలుగు గంటల ముందు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాదని, పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల పరిధిలో ప్రచారం నిషేధమని తెలిపారు. ఓటర్లకు లంచాలు ఇవ్వడం, వస్తువులు పంపిణీ చేయడం, ఓటర్లకు రవాణా సదుపాయం కల్పించడం వంటి చర్యలు ఎన్నికల నేరాలుగా పరిగణించబడతాయని అధికారులు స్పష్టం చేశారు.ప్రతీ అభ్యర్థి, ప్రతీ కార్యకర్త చట్టం పాటిస్తేనే ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయని, శాంతి భద్రతకు భంగం కలిగించే ఏ చర్య జరిగినా కఠిన చర్యలు తప్పవని సి.ఐ చి. హనోక్ హెచ్చరించారు.

## గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా

ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

మన ఊరిని అభివృద్ధి చేస్తా

ఊరి సేవకుడిగా పనిచేస్తా

పీరంపల్లి సర్పంచ్ అభ్యర్థి భావనోళ్ల గురువారెడ్డి




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామ అభివృద్ధిని సాధించేందుకు నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అని సర్పంచ్ అభ్యర్థి భావనోళ్ల గురువారెడ్డి అన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోగల పీరంపల్లి గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మన ఊరిని అభివృద్ధి చేసేందుకు నాకు ఒక్క అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నా బలం నా బలగం ఓటరు దేవుళ్లేనని స్పష్టం చేశారు. గెలిస్తే సర్పంచ్ అవుతానని అన్నారు. కానీ మీ ఇంటి మనిషిగా ఎల్లప్పుడూ నమ్మకంగా ఉంటానని విశ్వాసం వ్యక్తం చేశారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు బంద్ :పోలీస్ కమిషనర్



**అక్షర విజేత ఖమ్మం:-** డిసెంబర్ 11,14,17 తేదీలలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. డిసెంబర్ 11 న జరిగే ఎన్నికలకు డిసెంబర్ 9 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 11న ఎన్నికలు ముగిసి, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడించే వరకు ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలి. (కొణిజర్ల,రఘునాథపాలెం, వైరా, బోనకల్, చింతకాని, మధిర, ఎర్రుపాలెం ) అదేవిదంగా డిసెంబర్ 14 న జరిగే ఎన్నికలకు డిసెంబర్ 12 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 14న ఎన్నికలు ముగిసి, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడించే వరకు ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలి. (కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి,ముదిగొండ, నేలకొండపల్లి,తిరుమలాయపాలెం) డిసెంబర్ 17 న జరిగే ఎన్నికలకు డిసెంబర్ 15 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 17న ఎన్నికల ముగిసి, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడించే వరకు ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలి. (ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ,వేంసూర్, సింగరేణి) అదేవిదంగా అయా తేదీలలో ఆయా మండలల్లో వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, మూసివేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలలో భాగంగా మూసివేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలుతీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా సహకరించాలని కోరారు.

## పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తాండూర్ పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**అక్షర విజేత బెల్లంపల్లి :** రామగుండం పోలీస్ కమిషనర్, మంచిర్యాల డీసీపీ ఆదేశాల మేరకు రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా సాగేందుకు తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుభద్ర కాలనీ, బుధవారం అంగడి బజార్, రాజీవ్ నగర్, ఐ బి అండర్ బ్రిడ్జి, మేజర్ తాండూర్ గ్రామపంచాయతీలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల్లో అక్రమాలు, డబ్బు పంపిణీలు, బెదిరింపులు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ రవికుమార్ హెచ్చరించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయేందుకు పటిష్ఠ బందోబస్తు చేయనున్నట్టు తెలిపారు.కార్యక్రమంలో ఏసీపీ రవికుమార్, తాండూర్ సిఐ దేవయ్య, తహసీల్దార్ జోత్స్న, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై కిరణ్ కుమార్, మాదారం ఎస్సై సౌజన్య, కన్నెపల్లి ఎస్సై భాస్కర్ రావు, భీమిని ఎస్సై విజయ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఇట్లు కిరణ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ తాండూర్

# గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా

మీ ఆప్యాయత అనురాగాలు కావాలి

రిమోట్ గుర్తుకు ఓటు వేయండి

మెండుగా గెలుపు అవకాశాలు

సిద్ధులూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి మాల శ్రీనివాస్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పాలకూనిగా కాకుండా మీ ఇంటి సేవకునిగా పనిచేస్తానని సిద్ధులూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి మాల శ్రీనివాస్ అన్నారు. రిమోట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోగల సిద్ధులూరు గ్రామంలో మాల శ్రీనివాస్ గడపగడపకు తిరుగుతూ రిమోట్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మీ ఆప్యాయత అనురాగాలు నాపై చెడి వానలా ఓట్ల రూపంలో కురవాలని ఓటర్లను వేడుకున్నారు. మాల శ్రీనివాసును బలపరుస్తూ రిమోట్ గుర్తుకు ఓటు వేయాలని గుర్తు చేశారు. రిమోట్ గుర్తు ప్రచార పర్వంలో గెలుపు అవకాశాలను అందిపుచ్చుకుంటున్నది. మాల శ్రీనివాస్ సిద్ధులూరు గ్రామంలో గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రచార కమిటీ సభ్యులు బేగరి రాములు, జైదుపల్లి కిష్టయ్య



తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉయ్యూరు ద్రాక్షావతి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారంలో పాల్గొన్న చామకూరి



**అక్షర విజేత ఖమ్మం :** పాపటపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉయ్యూరు ద్రాక్షావతి ఉంగరం గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని సర్పంచ్ అభ్యర్థితో కలిసి ఇన్చార్జ్ ఎండీ ఖాదర్ బాబా, కొత్తపల్లి నీరజ కార్పొరేటర్, 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ , లక్ష్మణ్ గౌడ్, పాషా, వెంకట నారాయణ, వార్డ్ అభ్యర్థి రవీందర్, వాడు అభ్యర్థి నాగమణి ఇంటింటికి తిరుగుతూ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సేవకురాలిగా పని చేస్తా

కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి

మన ఊరి ప్రగతి కోసం వచ్చాను

నా బలం బలగం మీరే

మీ ఇంటి మనిషిగా మసులుకుంటాను

పులుసుమామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కేశపల్లి ఐశ్వర్య రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పాలకురాలిగా కాకుండా గ్రామ సేవకురాలిగా పనిచేస్తానని పులుసుమామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కేశపల్లి ఐశ్వర్య రెడ్డి అన్నారు. కేశపల్లి ఐశ్వర్య రెడ్డిని బలపరుస్తూ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోగల పులుసు మామిడి గ్రామంలో గడపగడపకు తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. నేను అధికారం కోసం రాలేదు. మీ ఇంటి మనిషిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని ఆమె స్పష్టం చేశారు. మన ఊరి ప్రగతి లక్ష్యంగా కృషి చేసేందుకు నాకు ఒక్క అవకాశం కల్పించాలని ఓటరు దేవుళ్ళను వేడుకున్నారు. నా బలం బలగం మీరేనని ఆమె ఓటర్ల మెప్పు పొందేందుకు కృషి చేశారు.

## బషీరాబాద్ మండలంలో జోరుగా సాగుతున్న ఎన్నికల ప్రచారం

పాలకుడిగా కాదు మీ సేవకుడిగా చూడండి. ఎండపేల్లి మల్లారెడ్డి





**అక్షర విజేత, తాండూరు :** బషీరాబాద్ మండల కేంద్రంలో 11వ వార్డు అభ్యర్దిగా పోటీచేసిన యాగ ప్రశాంత్ కుమార్ ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలకు పెద్దలకు ,అక్కా చెల్లెలకు , అన్నా తమ్ములకు ,యూత్ సభ్యులకు అందరికి నమస్కారములు మీ యాగ ప్రశాంత్ కుమార్ 11వ వార్డు అభ్యర్థిగా ప్రజాసేవ లక్ష్యంగా ప్రజల బాధలే తన బాధలుగా భావిస్తూ నిరంతరం ప్రజా శ్రేయస్సుకే కృషి చేస్తా.ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకాగా మారి అనునిత్యం ప్రజల మధ్య నిలిచివుంటాను. చదువుకున్న వ్యక్తిగా మన 11వ వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి, ప్రతి ప్రజా సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించే విధంగా,ప్రజా సమస్యలను తీర్చడం కోసం మీ ముందుకు ఒక నాయకుడిగా కాకుండా ఒక సేవకుడిగా మీ ముందుకు వస్తున్నా...ప్రతి ఒక్కరు మీ యొక్క మంచి మనసుతో దీవించి 11వ వార్డు అభ్యర్థి గా గెలిపించి ఆశీర్వదించగలరని ప్రార్థిస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఎం. నాగేంద్రయ్య, యాగ నందకిషోర్, యాగ రాజేష్, వై. మహేష్ కుమార్, శివకుమార్, ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు

## సర్పంచ్ అభ్యర్థులతో కాశీపేట అధికారుల సమన్వయ సమావేశం



**అక్షర విజేత బెల్లంపల్లి :** కాశీపేట, డిసెంబర్ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాశీపేట మండలంలో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంపై ముఖ్య సూచనలు అధికారులు అందజేశారు.సమావేశంలో మంథమర్రి సిఐ, కాశీపేట తహసీల్దార్, ఎంపీడిఓ, ఎమ్‌పిఒ, ఎన్నికల వ్యయ పర్యవేక్షకులు, దేవాపూర్ ఎస్ఐ పాల్గొన్నారు. అభ్యర్థులకు నడవడి నియమాలు, ప్రచార పరిమితులు, గ్రామాల్లో శాంతిభద్రతల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికల వ్యవస్థలో పాటించాల్సిన నిబద్ధతపై వివరించారు.ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిబంధనలకు లోబడి ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు లేకుండా నిర్వహించేందుకు అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని అధికారులు సూచించారు.

## అబాకస్ పోటీలలో రాణించిన వాణినికేతన్ విద్యార్థులు



**అక్షర విజేత ఇల్లంతకుంట:** జోనల్ లెవెల్ అబాకస్ పోటీలలో వాణినికేతన్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో జరిగిన పోటీలలో మంద మెగాన్ష్, నంది రిశ్విత, తీగల శాన్విక, మామిడి అరవింద్ లు విజేతలుగా నిలిచారు. గాజుల మహేష్ బాబు, దూది అద్విత్ రెడ్డి, లింగంపల్లి దేవాన్ష్, అన రాశి సురేఖ, వజ్జపల్లి యాగ్నిక, గూడెల్లి ఆరుశ్, ఈదుల చిద్విలాసిని, ఎలుక సహస్ర, గడ్డమీది శ్రీ వైజ్ఞిక, సిరికొండ రిత్విక్, బిల్లవేణి దీక్షిత్, బొమ్మ కంటి రక్షిత్ రెడ్డి, కుక్కల హిమశ్రీ లు ప్రతిభ కనబరిచారు. అబాకస్ పోటీలలో రాణించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనిధి, అబాకస్ ఉపాధ్యాయులు రాజు, రమేష్, రాజు, సుమంగళిలతో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## నిండు మనసుతో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఆశీర్వదించండి!

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా!!

బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రాజపేట వెంకటేశ్వర్!!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలో శివంపేట గ్రామంలో చేపట్టిన ఇంటింటి ప్రచారంలో నిండు మనసుతో ఆశీర్వదించి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాజీపేట వెంకటేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాది జెడ్పిటిసి పాప శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాది జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త ఓటర్లను విజ్ఞప్తి చేశారు. గ్రామ పరిస్థితులు మార్చే లక్ష్యం తో మీ ముందుకు వచ్చానని నిండు మనసుతో సర్పంచ్ అభ్యర్థిగా ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్ మహాశయులకు సర్పంచ్ అభ్యర్థి వెంకటేశ్వర్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలకు పరిష్కారం చూస్తానని అందరికీ అందుబాటులో ఉంటూ సాయ సహకారాలు శక్తి వంచన లేకుండా గ్రామంలో పని చేస్తాను అని అన్నారు.ఇంటింటి ప్రచారంలో ఎక్కడ పోయిన కూడా వారికి ఘనంగా స్వాగతం పలుకుతూ సర్పంచ్ అభ్యర్థి వెంకటేశ్వర్ ను ఆశీర్వదించి, మా ఓటు మీకే అని భరోసా కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలోస్థానిక ఓటర్ మహాసేనులు వార్డ్ మెంబర్స్ యువకులు, మహిళలు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కత్తెర గుర్తుకు ఓటు వేసి గ్రామ ప్రజలు ఆశీర్వదించాలి



స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి

కురువ, నిర్మల శేఖర్





**అక్షరవిజేత, తాండూరు :** నా బలం బలగం మీరే కత్తెర గుర్తుకు ఓటు వేసి గ్రామానికి సేవ చేయడానికి ఒక్కసారి అవకాశం కల్పించాలని ఆమె ఓటర్లను విజ్ఞప్తి చేశారు. స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కురువ. నిర్మల శేఖర్ సోమవారం బషీరాబాద్ మండలం కాశంపూర్ గ్రామానికి స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కురువ నిర్మల శేఖర్ గ్రామంలో గడపగడపకు తిరుగుతూ కత్తెర గుర్తు కు ఓటు వేసి గ్రామంలో గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. ఓటరు దేవుళ్ళు కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మీ కుటుంబ సభ్యులలో ఒక సభ్యురాలిగా మసులుకుంటానని ఆమె స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్. శ్రీనివాస్ మాజీ సర్పంచ్. వెంకటయ్య మాజీ ఉపసర్పంచ్ అంజలయ్య. కృష్ణారెడ్డి వార్డ్ సభ్యులు అశోక్. బాబు షరీఫ్. వీరేశం. నరసింహులు మరియు యువకులు మహిళలు ప్రచారంలో పాల్గొన్నారు

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనే మా లక్ష్యం







టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి, పత్రిక కు అనుబంధ కాదు

గత రాష్ట్ర, జిల్లా కమిటీలన్నీ రద్దు

త్వరలో నూతన రాష్ట్ర, జిల్లా కమిటీల ఏర్పాటు

వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య

**అక్షర విజేత ఖమ్మం:-** అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు సాధించేవరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పోరాడుతుందని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మంలోని కోణార్క్ హోటల్‌లో సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సంఘం పనిచేస్తుందని తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ పట్ల కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మామిడి సోమయ్య తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులను అయోమయానికి గురి చేసేందుకు, సంఘం తమదే అన్నట్లుగా కొందరు మాజీ నాయకులు చేస్తున్న ప్రచారాలను జర్నలిస్టులు నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్‌లోని వ్యవస్థాపక సభ్యులు అన్ని జిల్లాలు తిరుగుతూ సంఘం బలోపేతానికి ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో కూడా సంఘాన్ని బలోపేతం చేయడానికి త్వరలో జిల్లా మహాసభ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ప్పటికీ జర్నలిస్టుల ప్రధాన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి టీడబ్ల్యూజేఎఫ్ సిద్ధమవుతుందని హెచ్చరించారు. జర్నలిస్టుల పక్షాన నిలబడి సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఐఎఫ్‌డబ్ల్యూజే నిరంతరం పోరాడుతోందని అన్నారు. జర్నలిస్టుల కోసం ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలని, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ తీసుకుంటున్న ప్రతి నిర్ణయం పూర్తిగా జర్నలిస్టుల సంక్షేమం కోసమేనని మామిడి సోమయ్య మరోసారి స్పష్టం చేశారు. ఎలాంటి రాజకీయ పార్టీ ప్రభావం లేకుండా, పూర్తిస్థాయి స్వతంత్రతతో టీడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తోందని చెప్పారు. గతంలో కొందరు సంఘం పేరును దుర్వినియోగం చేసి వ్యక్తిగత ప్రయోజనాలు పొందేందుకు యత్నించారని విమర్శించారు. ఇకపై అలాంటి వాటికి తావులేకుండా క్రమశిక్షణాత్మక విధానాలతో సంఘాన్ని ముందుకు తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంతో పాటు ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, వేతన భద్రత, వృద్ధాప్య పెన్షన్, అక్రెడిటేషన్ విధానాల్లో పారదర్శకత వంటి అంశాలపై కూడా ప్రభుత్వ స్థాయిలో సమగ్ర పోరాటం చేపడతామని తెలిపారు. ఈ సమస్యలన్నింటిపై త్వరలో ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించడంతో పాటు వివిధ దశల్లో ఉద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లా జర్నలిస్టులు సంఘ పునర్నిర్మాణంలో చురుకుగా పాల్గొని బలమైన కమిటీ నిర్మాణానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న జిల్లా కమిటీల్లో యువ జర్నలిస్టులకు సముచిత ప్రాధాన్యం ఇస్తామని, అనుభవజ్ఞులైన సీనియర్ జర్నలిస్టుల సలహాలు, మార్గదర్శకత్వంతోనే సంఘాన్ని ముందుకు నడిపిస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల సాధన కోసం చిన్న పెద్ద పత్రికలతో పాటు అందరూ జర్నలిస్టులు తమతో కలిసి రావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సమావేశానికి హాజరైన జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ లక్ష్యాలను స్వాగతిస్తూ పూర్తి మద్దతు ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘం తీసుకునే ప్రతి పోరాటంలో భాగస్వాములుగా ఉంటామని స్పష్టం చేశారు. సమావేశం చివర్లో సమిష్టి ఉద్యమంతోనే జర్నలిస్టుల హక్కులను సాధించగలమని నినాదాలు చేస్తూ సమావేశాన్ని ముగించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు అడ్‌హాక్ కమిటీని ప్రకటించారు. ఖమ్మం జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ కన్వీనర్‌గా టీ. సంతోష్ చక్రవర్తి, కో-కన్వీనర్లుగా అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, నానబాల రామకృష్ణ, వందనపు సామ్రాట్‌లను రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఇప్పటివరకు ఉన్న టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర, జిల్లా కమిటీలన్నీ రద్దు చేసినట్లు, త్వరలో కొత్త రాష్ట్ర కమిటీతో పాటు అన్ని జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం సత్తుపల్లి కి చెందిన సీనియర్ రిపోర్టర్ దమ్మాలపాటి సత్యనారాయణ మృతికి సంతాపం ప్రకటించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, జి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి. గోపాల్, సూర్యాపేట కమిటీ బాధ్యులు పాల్వాయి జానయ్య, సీనియర్ జర్నలిస్టులు రఘురాం, సాదిక్ పాషా, న్యాయ సలహాదారులు పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట సర్పంచ్ అబ్యర్థి నకిరకంటి నరేష్ జోరు ప్రచార హంగామా



**అక్షర విజేత, రామన్నపేట :** రామన్నపేట సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన తర్వాత గ్రామంలో ప్రతి ఒక్క వ్యక్తిని కలుపుతూ దీటుగా ప్రచారం చేస్తున్నారు ఒక్కడే ప్రతి సమావేశం దూకుడుతో వ్యాపారవేత్త ముందుకు వెళ్తున్నాడు. నరేష్ ఈ సందర్భం గా మాట్లాడుతు ప్రజలకు అందుబాతులో ఉంటానని ప్రజాసేవ మరియు అభివృద్ధి ముఖ్యలక్షణం గా చేస్తాను అని చెప్పడం జరిగింది.

# నాగార్జున రేవంత్ రెడ్డి స్నేహం: వివాదం తర్వాత కొత్త అధ్యాయం



**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** అక్కినేని నాగార్జున తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మధ్య వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే.అక్రమ కట్టడాల కూల్చివేతలో భాగంగా నాగార్జున కన్వెన్షన్ హాల్ కూల్చివేయడం,మంత్రి కొండా సురేఖ నాగార్జునపై అనుచిత వ్యాఖ్యలు చేయడం వంటివి జరిగాయి. దీనిపై నాగార్జున పరువు నష్టం దావా కూడా వేశారు. కొండా సురేఖ క్షమాపణలు చెప్పడంతో కేసు వెనక్కి తీసుకున్నారు.ఇప్పుడు నాగార్జున, సీఎం రేవంత్ రెడ్డి కలిసి,తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్, కోసం స్టాళ్ళను పరిశీలించడం చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్‌ను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలనే తన ఆలోచనను వెల్లడించారు.

# గుండెపోటుతో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం



**అక్షర విజేత, కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎర్రోజు దేవేందర్ గుండెపోటు కారణంగా సోమవారంనాడు మృతి చెందారు. హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ కరీంనగర్‌లోని గాంధీ చౌరస్తాలో మధ్యాహ్నం 12 గంటల వరకు ట్రాఫిక్ డ్యూటీలో పాల్గొన్నారు. డ్యూటీ ముగించుకుని ఇంటికి చేరుకున్న వెంటనే ఆయన ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. 1992లో ఏఆర్ కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో చేరిన దేవేందర్, ఆ తర్వాత సివిల్ పోలీసు కానిస్టేబుల్‌గా కన్వర్షన్ పొంది, ప్రస్తుతం హెడ్ కానిస్టేబుల్‌గా తన సేవలు అందిస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ?ఈ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ మృతి పట్ల ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విషయం తెలిసిన వెంటనే ట్రాఫిక్ ఏసీపీ, సీఐలు, ఎస్ఐలు తదితర పోలీసు ఉన్నతాధికారులు ఆసుపత్రికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

# వార్డు అభివృద్ధి ప్రథమ లక్ష్యం

గ్యాస్ పొయ్యికి ఓటు వేయండి

వార్డు సమస్యలను పరిష్కరిస్తా

మీ ఇంటి మనిషిగా సేవ చేస్తా

పులుసుమామిడి రెండవ వార్డు అభ్యర్థి వడ్ల రాజేశ్వరి ఆనంద్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పులుసు మామిడి గ్రామంలోని రెండవ వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరిస్తానని పులుసుమామిడి గ్రామ 2వ వార్డు అభ్యర్థి వడ్ల రాజేశ్వరి ఆనంద్ అన్నారు. గ్యాస్ పొయ్యికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను వేడుకున్నారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోగల పులుసు మామిడి గ్రామంలో గడపగడపకు తిరుగుతూ గ్యాస్ పొయ్యికి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా బలం బలగం రెండవ వార్డు ఓటర్ల దేవుళ్ళు మీరేనని ఆమె స్పష్టం చేశారు. పాలకురాలిగా కాకుండా సేవకురాలిగా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

మీలో ఒకరిగా మసులుకుంటా

కొటాలగూడ సర్పంచ్ అభ్యర్థి బచ్చం గారి శ్వేత వేమారెడ్డి





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పాలకురాలిగా కాకుండా మీ సేవకురాలిగా సేవ చేస్తానని కొటాలగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బచ్చం గారి శ్వేత వేమారెడ్డి అన్నారు. పదవి కోసం నేను రావట్లేదు. కానీ ఊరి ప్రగతి కోసం ఎన్నికల్లో నిలబడ్డానని ఆమె స్పష్టం చేశారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలో గల కొటాలగూడ గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి బచ్చం గారి శ్వేత వేమారెడ్డి మీడియా తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.నేను అధికారం కోసం రావడం లేదు. మన ఊరి అభివృద్ధి కొరకు వస్తున్నానని అన్నారు. గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు అందరితో సమన్వయం చేసుకుంటూ వెళ్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అండర్ డ్రైనేజీ, ఓపెన్ డ్రైనేజీ నిర్మాణాలు చేస్తానని చెప్పారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు పింఛన్లు రేషన్ కార్డులు అర్హులైన పేదలకు ఇప్పిస్తానని స్పష్టం చేశారు. పొలాల పెళ్లెందుకు ఫార్మేషన్ రోడ్లను వేయిస్తామని, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని అన్నారు.

# అంబడిపూడి రాజ్యలక్ష్మి కి నివాళులర్పించిన మల్లి బాబుయాదవ్



**అక్షర విజేత కామేపల్లి:-** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన దివంగత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబడిపూడి రంగయ్య సతీమణి అంబడిపూడి రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం నాడు జరిగిన వారి దశ దిన కర్మ కార్యక్రమాలకు మాజీ జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తుకు చేసుకుని, వారి సహ ధర్మచారిణి గా కుటుంబ బాధ్యతలు నిర్వర్తించి స్వర్గస్తులయ్యారని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుమారుడు సుధాకర్ రావు మరియువారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధనియాకుల హనుమంతరావు బానోతు నరసింహ నాయక్, గుంటుపల్లి శోభన్ బాబు, పసుమర్తి రామచంద్రయ్య, మాగం వెంకటేశ్వర్లు, మల్లెల అనంత రాములు, శబరి నాథ్, బత్తుల ఉపేందర్, పల్లె వెంకటనారాయణ, షేక్ ఫతే మహమ్మద్, కొమ్మినేని శ్రీనివాసరావు, ధనియాకుల మాధవరావు, చంద్రశేఖర్, కటకం శ్రీనివాసరావు అంబడిపూడి పకీరయ్య,జక్కంపూడి వెంకటేశ్వర్లు చల్ల మల్లయ్య, ధరావత్ లాలు, పల్లె వెంకట్రా ములు, పల్లె నాగేశ్వరరావు, పల్లంకొండ బ్రహ్మం, జాటోత్ రామా నాయక్, అంబడిపూడి వెంకన్న, మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా డివిజన్లోని ప్రజల సమస్యల పై కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన గోగిఖర్ శివకుమార్

కాప్రా డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారానికి ముందడుగు..



**అక్షర విజేత, మేడ్చల్ కాప్రా :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని సాయి నగర్ స్మశాన వాటిక ముందు నెలకొన్న మట్టి కుప్పలు, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. అలాగే సాయి నగర్ సాయిబాబా నగర్ ప్రాంతాల్లో నెలకొన్న స్ట్రీట్ లైట్ సమస్యలు కారణంగా ప్రతిరోజూ ప్రజలు చీకట్లో ఇబ్బంది పడుతున్నారు.ఈ రెండు ముఖ్యమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలనే కోరుతూ, నేను స్వయంగా కమిషనర్ కి వినతిపత్రం సమర్పించాను.ప్రజల సమస్యలంటే నా బాధ్యత. కాప్రా డివిజన్ అభివృద్ధి కోసం ప్రతి చిన్న సమస్యనైనా పట్టించుకుని పరిష్కారం దిశగా ముందుకు సాగుతాను.

# రామన్నపేట సర్పంచ్ అబ్యర్థి నకిరకంటి నరేష్ జోరు ప్రచార హంగామా





**అక్షర విజేత, రామన్నపేట :** రామన్నపేట సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన తర్వాత గ్రామంలో ప్రతి ఒక్క వ్యక్తిని కలుపుతూ దీటుగా ప్రచారం చేస్తున్నారు ఒక్కడే ప్రతి సమావేశం దూకుడుతో వ్యాపారవేత్త ముందుకు వెళు_న్నాడు. నరేష్ ఈ సందర్భం గా మాట్లాడుతు ప్రజలకు అందుబాతులో ఉంటానని ప్రజాసేవ మరియు అభివృద్ధి ముఖ్యలక్షణం గా చేస్తాను అని చెప్పడం జరిగింది.

# గ్రామ సమస్యలను పరిష్కరిస్తా

ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

పాలకురాలిగా కాకుండా సేవకురాలిగా పనిచేస్తా

మీ కుటుంబ సభ్యులలో ఒకరిగా మసులుకుంటా

పులుసుమామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి నారెగూడెం ఇందిరమ్మ



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామంలో ప్రతి వార్డులోని సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పులుసుమామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి నారగూడెం ఇందిరమ్మ అన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోగల పులుసు మామిడి గ్రామంలో ఆమె గడపగడపకు తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్ దేవుళ్లను వేడుకున్నారు. గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా వాటిని పరిశీలించి పరిష్కరిస్తానని ఆమె స్పష్టం చేశారు. తాగునీటి సమస్యను తొలి ప్రాధాన్యతగా భావించి పరిష్కరిస్తానని చెప్పారు. గ్రామంలో అండర్ డ్రైనేజీ ఓపెన్ సైడ్ డ్రైనేజీలను నిర్మిస్తానని ఆమె వెల్లడించారు. నా బలం నా బలగం ఓటర్ దేవుళ్లేనని ఆమె కొనియాడారు. నేను పాలకురాలిగా కాకుండా మీకు సేవకురాలిగా కృషి చేస్తానని తెలిపారు.

# గ్రామ సమస్యలను పరిష్కరిస్తా

ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

పాలకురాలిగా కాకుండా సేవకురాలిగా పనిచేస్తా

మీ కుటుంబ సభ్యులలో ఒకరిగా మసులుకుంటా

కొటాలగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కొత్తగడి స్వర్ణ ప్రియ



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామంలో ప్రతి వార్డులోని సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కామారెడ్డి గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కొత్తగడి స్వర్ణ ప్రియ అన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోగల కొటాలగూడ గ్రామంలో ఆమె గడపగడపకు తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్ దేవుళ్లను వేడుకున్నారు. గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా వాటిని పరిశీలించి పరిష్కరిస్తానని ఆమె స్పష్టం చేశారు. తాగునీటి సమస్యను తొలి ప్రాధాన్యతగా భావించి పరిష్కరిస్తానని చెప్పారు. గ్రామంలో అండర్ డ్రైనేజీ ఓపెన్ సైడ్ డ్రైనేజీలను నిర్మిస్తానని ఆమె వెల్లడించారు. నా బలం నా బలగం ఓటర్ దేవుళ్లేనని ఆమె కొనియాడారు. నేను పాలకురాలిగా కాకుండా మీకు సేవకురాలిగా కృషి చేస్తానని తెలిపారు.

# ఈ నెల 21న నిర్వహించనున్న లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి


జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్.



**అక్షర విజేత ఖమ్మం:-** ఈ నెల 21న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కం న్యాయ సేవా సదన్ చైర్మన్ జీ. రాజగోపాల్ అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం సోమవారం న్యాయ సేవా సదన్ లో ఇంచార్జ్ కార్యదర్శి ఎం. కల్పన అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, పెండింగ్ కేసులు సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు, దీనిలో రాజీ పడదగిన అన్ని క్రిమినల్, మోటార్ ప్రమాద, చెక్ బౌన్స్, బ్యాంక్, మనోవర్తి కేసులు, సివిల్ కేసులు ఈ లోక్ అదాలత్ లో పరిష్కరిస్తారని, ఈ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచేందుకు కృషి చేయాలన్నారు. మోటర్ ప్రమాద కేసులలో ఇన్సూరెన్స్ కంపెనీలు మానవతా కోణంలో ఆలోచించి త్వరితగతిన నష్టపరిహారం అందించేందుకు కృషి చేయాలన్నారు. కక్షిదారుల విలువైన సమయం, డబ్బు వృధా కాకుండా శాశ్వత అంతిమ పరిష్కారానికి లోక్ అదాలత్ ను ఆశ్రయించాలన్నారు. సివిల్ కేసులలో రాజీ పడడం ద్వారా చెల్లించినటువంటి కోర్టు ఫీజులు సైతం తిరిగి పొందవచ్చు అన్నారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమమని ఇందులో పరిష్కరించుకుంటే అప్పీలుకు వెళ్లే అవకాశం కూడా లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చట్టం న్యాయంపై అవగాహన లేనివారికి సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా ఈ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. లోక్ అదాలత్ లో రాజీ పడితే ఇరుపక్షాలు గెలుపొందినట్లే అన్నారు. 695 క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు 450, బ్యాంకు కేసులు 100, భార్యాభర్తలకు సంబంధించిన కేసులు 150, మోటర్ ప్రమాద కేసులో 180, సివిల్ దావాలు 295, ఇతర కేసులు 2000 ఇప్పటి వరకు గుర్తించినట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్ ను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రెండవ అదనపు న్యాయమూర్తి వెంపటి అపర్ణ, అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, డిఫెన్స్ కౌన్సిల్ శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, ఇన్సూరెన్స్ న్యాయవాదులు గంగాధర్, సీత రామారావు, రాము, గుప్తా, పోలీసులు, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రియాక్టర్ దారుణ హత్య





**అక్షర విజేత, మేడ్చల్ జవహర్ నగర్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాకేత్ కాలనీలోని ఫాస్టర్ బిల్లాబాంగ్ స్కూల్ ముందు ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిని గుర్తు తెలియని దుండదులు కత్తులతో నరికి, రివాల్వర్ తో కాల్చి నడిరోడ్డుపై దారుణంగా దారుణ హత్య చేశారు. నడి రోడ్డుపై ఘంటా వెంకటరత్నం అనే(50) రరియల్టర్ ను కత్తులతో నరికి చంపిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఉదయం 7:30 గంటల ప్రాంతంలోపాఠశాలలో తన పాపను స్కూల్లో దించి యాక్టివా నెంబర్ టిఎస్ 08 ఈపీ 3075 స్కూటర్ పై తిగిగి వెళుతున్న క్రమంలో దాడి చేశారు దుండగులు, వెంకటరత్నం అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే గతంలో వెంకటరత్నం ధూల్పేట్ లో డబుల్ మర్డర్ కేసులో నిందితుడుగా ఉన్నట్టు, ఇతనిపై రౌడీ షీట్ ఉన్నట్లు సమాచారం, ఆర్థిక లావాదేవీలు కారణంగా హత్య జరిగినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు జవహర్ నగర్, కుషాయిగూడ పోలీసులు. విగత జీవిగా పడి ఉన్న వెంకటరత్నంను చూసి భార్య, పిల్లలు లబోదిబోమని బోరున విలపిస్తున్నారు.

# గ్లోబల్ తెలంగాణ రైజింగ్ సమ్మిట్ 2047 కాలుష్యాన్ని తగ్గించడానికి

ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగం



**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** తెలంగాణ కొత్త ఆశయంతో పురోగమిస్తున్నందున మా ప్రభుత్వం క్లీన్ మొబిలిటీని కేవలం పర్యావరణ లక్ష్యంగా కాకుండా, ప్రజారోగ్యం, ఆర్థిక వృద్ధి, ఇంధన భద్రత మరియు పట్టణ నివాసయోగ్యతకు ప్రాథమిక స్తంభంగా చూస్తుంది. తెలంగాణ 2047 నాటికి జీరో-ఎమిషన్ మొబిలిటీలో దిక్సూచిగా ఎదగాలి గ్రీన్ మొబిలిటీ 2047 కోసం విజన్. మా దీర్ఘకాలిక దృష్టి భారతదేశం యొక్క నికర-జీరో నిబద్ధతలు మరియు తెలంగాణ రైజింగ్ విజన్ 2047తో సమానంగా ఉంటుంది. మేము సురక్షితమైన, స్మార్ట్, డిజిటల్, పారదర్శకమైన మరియు స్థిరత్వ లక్ష్యాలతో పూర్తిగా అనుసంధానించబడిన రవాణా పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నాము. ఇందులో ఆధునికీకరించబడిన మౌలిక సదుపాయాలు, అధునాతన సాంకేతికతలు మరియు బలమైన పాలన సంస్కరణలు ఉన్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలకు బలమైన ప్రోత్సాహం ఎలక్ట్రిక్ మొబిలిటీని వేగవంతం చేయడానికి, తెలంగాణ దేశంలో అత్యంత ఉదారమైన ఇవి ప్రోత్సాహక విధానాలలో ఒకదాన్ని ప్రవేశపెట్టింది. జీవో. ఎంఎస్.నం. 41 16.11.2024 కింద, మేము డిసెంబర్ 31, 2026 వరకు అన్ని ఇవి లకు రోడ్డు పన్ను మరియు రిజిస్ట్రేషన్ రుసుమును 100% మినహాయింపు మంజూరు చేసాము. ఇది ఇవి స్వీకరణలో గణనీయమైన పెరుగుదలకు దోహదపడింది. ఇవివ్యాప్తి 0.60% డిసెంబర్ 2023,నుండి 1.39% నవంబర్ 2025,కి పెరిగింది. డిసెంబర్ 2023 మరియు నవంబర్ 2025 మధ్య, రూ. 806.85 కోట్ల విలువైన పన్ను రాయితీలు 1,59,304 %జుఎ%లకు మద్దతు ఇచ్చాయి. ఈ సంఖ్యలు వేగంగా పెరుగుతున్న వినియోగదారుల విశ్వాసం మరియు పరిశ్రమ ప్రతిస్పందనను సూచిస్తాయి. 30.09.2024న నోటిఫై చేయబడిన మా వాహన స్క్రాపేజ్ పాలసీలో గ్రీన్ టాక్స్ మినహాయింపు, పెండింగ్ జరిమానాల మినహాయింపు మరియు పాత వాహనాలను స్క్రాప్ చేసిన తర్వాత కొత్త వాహనాలను కొనుగోలు చేసినందుకు పన్ను రాయితీలు ఉన్నాయి. తెలంగాణలో 3 ఫంక్షనల్ రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీస్ ఆర్ వి ఎస్ఎఫ్ లు ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, 2,000 కంటే ఎక్కువ ప్రభుత్వ వాహనాలు స్క్రాప్ చేయబడ్డాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో నవంబర్ 2025 వరకు, 2,390 ప్రభుత్వ మరియు 1,097 ప్రైవేట్ వాహనాలు స్క్రాప్ చేయబడ్డాయి. ఇది పరిశుభ్రమైన గాలి, సురక్షితమైన రోడ్లు మరియు వృత్తాకార ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుంది. పారదర్శక, సాంకేతికతతో నడిచే పరీక్షా పర్యావరణ వ్యవస్థను నిర్మించడం మేము 37 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏటిఎస్, ఏర్పాటు చేస్తున్నాము. జిల్లాకు ఒకటి మరియు హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతంలో నాలుగు. రూ. 296 కోట్లకు పరిపాలనా అనుమతి ఇవ్వబడింది మరియు దశ-%×%లో టెండర్లు జరుగుతున్న 15 స్టేషన్లు ఉన్నాయి. ఏటి ఎస్ మాన్యువల్ జోక్యాన్ని తగ్గిస్తాయి ఫిట్‌నెస్ పరీక్షకు శాస్త్రీయ ఖచ్చితత్వాన్ని తీసుకువస్తాయి. ఉద్గార సమ్మతిని నిర్ధారిస్తాయి మరియు రహదారి భద్రతను మెరుగుపరుస్తాయి. క్లీన్ లాస్ట్-మైల్ అర్బన్ మొబిలిటీ ఓఆర్ఆర్ ఆటో రిఫార్మ్. హైదరాబాద్ వేగంగా విస్తరిస్తోంది మరియు మేము చివరి మైల్ మొబిలిటీని స్థిరమైన పద్ధతిలో పరిష్కరిస్తున్నాము. జీవో. ఆర్ టి 263 06.06.2025 కింద, ప్రభుత్వం మంజూరు చేసింది. 20,000 ఎలక్ట్రిక్ ఆటోలు 10,000 సిఎన్జి ఆటోలు 10,000 ఎల్పిజి ఆటోలు 25,000 రెట్రో-ఫిటెడ్ ఎలక్ట్రిక్ ఆటోలు ఒక్కొక్కరికి ఒక పర్మిట్ మాత్రమే.. అనుమతించ బడుతుంది మరియు ఓఆర్ ఆర్, పరిమితుల్లోని అన్ని డీజిల్- పెట్రోల్ ఆటో పర్మిట్లు నిలిపివేయబడతాయి.ప్రభుత్వం ఒక ప్రారంభ అడాప్టర్ అన్ని ప్రభుత్వ విభాగాలు మరియు రాష్ట్ర కార్పొరేషన్లు తమ విమానాల కోసం ఏటా కనీసం 25% ఇవి లను కొనుగోలు చేయాలని లేదా అద్దెకు తీసుకోవాలని మేము ప్రతిపాదించాము. ఇది మార్కెట్‌కు ఒక ఉదాహరణగా నిలుస్తుంది మరియు తెలంగాణలో ఓఈఎం వృద్ధికి మద్దతు ఇస్తుంది. రోడ్డు భద్రత, డిజిటల్ పరివర్తన మరియు ఆవిష్కరణ మేము ఈ దిశగా ముందుకు సాగుతున్నాము. సారథి మరియు వాహన్ ద్వారా డిజిటలైజేషన్ సజావుగా కదలిక కోసం అన్ని రవాణా చెక్-పోస్టుల రద్దు హైవేలు మరియు నగర కారిడార్లలో ఏ%×%- ఆధారిత అమలు. అధునాతన డ్రైవింగ్ శిక్షణా సంస్థలు మరియు ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లు జీరో-ఎమిషన్ మొబిలిటీ మరియు జీరో-ఫ్యాటాలిటీ రోడ్లు కలిసి ఉండాలి. 2047కి ముందుకు సాగే మార్గం మా రోడ్‌మ్యాప్‌లో ఇవి ఉన్నాయి. భారీ ఏవిఛార్జింగ్ మౌలిక సదుపాయాల విస్తరణ బ్యాటరీ రీసైక్లింగ్ మరియు వృత్తాకార ఆర్థిక వ్యవస్థలు డ్రైవర్లు మరియు సాంకేతిక నిపుణులను అప్‌స్కిల్లింగ్ చేయడం. ఎలక్ట్రిక్ బస్సులు మరియు ఆటోలతో సహా క్లీన్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఏI- ఆధారిత అమలు మరియు ఉద్గార పర్యవేక్షణ వాతావరణం, రవాణా మరియు పట్టణ ప్రణాళిక లక్ష్యాల ఏకీకరణ గ్రీన్ మొబిలిటీ అనేది నినాదం కాదు-ఇది ఒక సమిష్టి బాధ్యత మరియు ఆర్థిక అవకాశం. ప్రగతిశీల విధానాలు, డిజిటల్ పాలన, ఆవిష్కరణ మరియు పౌరుల భాగస్వామ్యం ద్వారా 2047 నాటికి భారతదేశాన్ని క్లీన్ మొబిలిటీలో నడిపించాలని తెలంగాణ నిశ్చయించుకుంది. పరిశ్రమ మరియు ఆవిష్కర్తలతో కలిసి, మేము పరిశుభ్రమైన, సురక్షితమైన, తెలివైన, సమానమైన మరియు ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వ రవాణా పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తాము.

# మహిళా న్యాయవాదులకు "సబియా సుల్తానా" స్ఫూర్తిదాయకం

సబియా సుల్తానా విశేషమైన సేవలకు ప్రశంసనీయం.

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందా చేతుల మీదుగా సత్కారం

**అక్షర విజేత షాద్నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సీనియర్ న్యాయవాది, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సబియా సుల్తానాను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందా సత్కరించారు. భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల ముగింపు వేడుకల్లో భాగంగా, సీనియర్ న్యాయవాది సబియా సుల్తానాను హైదరాబాద్‌లో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అబిడ్స్‌లోని బొగ్గులకుంట తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో నిర్వహించారు. న్యాయమూర్తి సూరిపల్లి నందా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సబియా సుల్తానాను శాలువాతో సత్కరించి, జ్ఞాపిక పుష్పగుచ్ఛం, ప్రశంసా పత్రం అందజేశారు. న్యాయ రంగంలో ఆమె దశాబ్దాల సేవను మరియు అనేక మంది మహిళా న్యాయవాదులకు స్ఫూర్తి దాయకంగా ఆమె పాత్రను గుర్తిస్తూ, ఆమె అంకితభావం మరియు వృత్తిపరమైన నైపుణ్యాన్ని గుర్తించడానికి ఈ సత్కారాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజు నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ, "చట్టపరమైన అవగాహనను వ్యాప్తి చేయడంలో మరియు చట్టపరమైన సహాయం అవసరమైన వ్యక్తులకు మద్దతు ఇవ్వడంలో సబియా సుల్తానా విశేషమైన పాత్ర పోషించారనీ ఆమె సేవలను కొనియాడారు. ఆమె సేవలు నిజంగా ప్రశంసనీయం అని " ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో న్యాయవాదులు, న్యాయ పండితులు మరియు రాజ్యాంగ విలువలను ఆరాధించేవారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సభ్య సుల్తాను అత్యుత్తమ గౌరవం లభించడంతో పట్టణ ప్రజలు స్నేహితులు మిత్రబృందం శుభాభినందనలు తెలుపుతున్నారు.



సబ్యాసుల్తాన్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు నేరంగంలో అందిస్తున్న సేవలకు గాను లభించిన గుర్తింపు ఈ ప్రాంతానికి కూడా గౌరవ మర్యాదలు తీసుకువచ్చిందని పేర్కొంటున్నారు. తన సేవలను గుర్తించిన సంస్థకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు..

# రేవల్లి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేశాం

మంది పైసలకు కాంగ్రెస్ మంగళ హారతులు పడుతుంది.

మండలం చేశాం...సాగు,తాగు నీరు అందించాం

పారిశ్రామిక వాడల కుంభకోణంలో రేవంత్ 9250 కోట్ల దోపిడి.

బి.సి.బిడ్డ సాయి ఈశ్వరాచారిధీ ప్రభుత్వ హత్య

ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లిటీ :** సర్పంచ్ ఎన్నికలలో బాగంగా రేవల్లి మండల కేంద్రంతో పాటు కొంకలపల్లి,బండ రవిపాకుల గ్రామాల బి.ఆర్.ఎస్ బలపరిచిన అభ్యర్థులు పబ్బతి.పర్వతాలు,పెద్దముక్కలక్ష్మీ,శ్రీరాములు తరపున విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాకముందు రేవల్లి ఒక మూలకు విసిరేసిన గ్రామములో ఉండేదని తాను ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులుగా,మంత్రిగా రేవల్లి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేశామని అన్నారు.రేవల్లి నీ మండలం చేయడం, ఒక్క గజం భూమి కూడా ఎండకుండా సాగు,తాగు నీరు అందించామని కె.జి.బి.వి పాఠశాల,కళాశాల ఏర్పాటు చేశామని మండలానికి కావలిసిన అన్ని మౌలిక వసతులు కల్పించామని అన్నారు.చేసిన అభివృద్ధినీ కాపాడుకోలేని దుస్థితిలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారని ఆది వారి చేతకాని తనానికి నిదర్శనం అని దుయ్యబట్టారు.తెలంగాణ తల్లి విగ్రహం నుండి ఊరి బయటి వరకు కోటి రూపాయలతో సి.సి డబల్ రోడ్ మంజూరు చేయిస్తే ఆది వేయడం మాని నిధులు కాంగ్రెస్ నాయకులు దారి మళ్లించారని విమర్శించారు.

**రైతుల నడ్డి విరిచిన కాంగ్రెస్**

యూరియా కొరత,కరెంట్ కోతలు, మద్దతు ధర లేక,ధాన్యానికి బోనస్ లేక,రైతు భరోసా ఎగ్గొట్టడం,అసంపూర్తి రుణ మాఫీ, ఒక్క రైతు కూడా బీమా రాకపోవడంతో రైతులు దిక్కు లేని పక్షులల్లాగా అప్పుల పాలవుతున్నారని ఘాటుగా విమర్శించారు

**బి.సిలను మోసం చేసింది కాంగ్రెస్ .**

బి.సిల పట్ల కపట ప్రేమ చూపి కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మోసం చేశారని ఆత్మాభిమానం కలిగిన బి.సి బిడ్డలను రోడ్ల పాలుజేసిందని వాపోయారు.బి.సిలను చేసిన మోసాన్ని తట్టుకోలేక సాయి ఈశ్వారచారీ ఆత్మహత్య చేసుకున్నారని ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. బి.సి బిడ్డలు ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందని నిరుద్యోగులు ప్రభుత్వం తిరుగుబాటు చేసి ఉద్యోగాలు సాధించుకోవాలని అన్నారు.

**హామీలు అమలు చేయాలని గల్లా పట్టి నిలదీయండి.**

ఎన్నికలలో ఓట్లు దండుకోవడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను మహిళకు 2500,ఆసరా పింఛన్లు 4000,తులం బంగారం, నిరుద్యోగులకు భృతి,కె.సి.ఆర్ కిట్టు,విద్యార్థినులకు స్కూటీలు,విద్యార్థి బరోసా,బకాయి పడ్డ రైతు భరోసా,బకాయి పడ్డ బోనస్ ఇచ్చి ఓట్లకు రావాలని నిలదీయాలని పిలుపునిచ్చారు. రాబోయే రెండ్లలో బి.ఆర్.ఎస్ సర్కార్ వస్తుందని అభివృద్ధి జరగాలంటే బి.ఆర్.ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బోర్ల భీమన్న,శివరామ్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,మాజీ ఛైర్మెన్ పలుస.రమేష్ గౌడ్,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ నవీన్ కిజాతీయ స్థాయి లో గోల్డ్ మెడల్







**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ఆచార్లగూడెం గ్రామం కి చెందిన నవీన్ జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో గోల్డ్ మెడల్ దక్కింది. మొదటి నేషనల్ లెవెల్ ఫోటోగ్రఫీ నిర్వహించిన తెలుగు ఆర్ట్ ఫోటోగ్రాఫి మరియు వివిడ్ ఫోటోగ్రఫీ సొసైటీ ఆధ్వర్యంలో రెండురోజులు జరిగిన ఫోటోగ్రఫీ వర్క్ షాప్ గాంధారి జీవన విధానా శైలి మీద మదర్ అండ్ చైల్డ్ ఛాయాచిత్రం తీసిన ఫోటోకు ప్రముఖ ఫోటోగ్రాఫర్ శ్రీ నవీన్ జాతీయస్థాయి మొదటి బహుమతి, మేమిటో గోల్డ్ మెడల్ సాధించారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కర్ణాటక మహారాష్ట్ర ఒరిస్సా సహా పలు రాష్ట్రాలకు చెందిన 60 మందికి పైగా ఫోటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో దిగ్గజ ఫొటోగ్రాఫర్లతో పోటీ పడిన నవీన్ బహుమతి లభించడం విశేషం గతంలోనూ జాతీయస్థాయి పోటీల్లో నవీన్ నగదు పురస్కారాలు గెలుచుకున్నారు. జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ బహుమతి రావడం పట్ల జిల్లాకు చెందిన ఫోటోగ్రాఫర్లు వీడియోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు. విశాల బంగారం నేలకొండపల్లి ఎస్సై సంతోష్ నవీన్ ని అభినందించారు.

# జిహెచ్ఎంసి అధికారులతో పెండింగ్ పనులపై కార్పొరేటర్ గీత ప్రవీణ్ సమీక్ష సమావేశం



**అక్షర విజేత, మేడ్చల్ చిల్క నగర్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ మండలం పరిధిలోని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తన కార్యాలయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో డివిజన్లోని పెండింగ్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు డివిజన్ లోని పెండింగ్ పనులకు నూతన ప్రతిపాదనలు తయారు చేయాలని, టెండర్ అయిన పనులకు ఇనాగ్రేషన్ అయిన వెంటనే కాంట్రాక్టర్లతో పనులు చేయించాలని, సాంక్షన్ అయిన నూతన పనులకు వెనువెంటనే ఇనాగ్రేషన్ కు అన్ని ఏర్పాట్లు చేయాలనిఆదేశించారు.కార్యక్రమంలో డీఈ వెనెల్ గౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ పాల్గొన్నారు.

# మేడ్చల్ కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరణ







### దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్..

**అక్షర విజేత, మేడ్చల్ కలెక్టరేట్ :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (114) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆన్ లైన్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే క్లియర్ చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సిఎంఓ ప్రజావాణి పెండింగ్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సహకార సంఘాల మహా ధర్నా



**అక్షర విజేత, గంపలగూడెం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక జేఏసీ పిలుపు మేరకు గంపలగూడెం సహకార బ్యాంకు బ్రాంచ్ ఎదుట సహకార సంఘం ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు.. ఉద్యోగులు ఐక్యంగా పాల్గొని తమ డిమాండ్లకు మద్దతుగా నిరసన తెలిపారు. జేఏసీ నాయకులు,బ్రాంచ్ ఆర్గనైజర్,సీఈఓలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం....

### ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి...

### మాజీ,ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్





**అక్షర విజేత, తాండూరు :** బషీరాబాద్ మండల కేంద్రమైన మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అనూప్ ప్రసాద్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కరుణ అదే ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

**ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ఎంపీపీ, కరుణ అజయ్ ప్రసాద్ ఇంటింటి ప్రచారంలో మాట్లాడుతూ..**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి మీకోసం పనిచేస్తానని గ్రామ అభివృద్ధి ధ్యేయంగా అధికార పార్టీ నిధులతో మరింత అభివృద్ధి చేస్తానని ఆయన ఓటర్లకు హామీ ఇస్తూ ప్రచారంలో ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానన్నారు. రైతు రుణ మాఫీ,మహిళలకు పావులా వడ్డీ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమైంది అన్నారు. అలాగే ఇచ్చిన హామీలు ఉచిత బస్సు,ఉచిత విద్యుత్ రైతులకు మాట ఇచ్చిన ప్రకారం సన్నాలకు బోనస్,ఇందిరమ్మ మహిళా శక్తిచీరలు,ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల కోసం ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అనూప్ ప్రసాద్ ఇంటింటి ప్రచారంలో ఉంగరం గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి మీకోసం పనిచేస్తానని గ్రామ మరింత అభివృద్ధి చేస్తానని ఉన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలతో ప్రచారంలో పాల్గొన్నారు

# ప్రజల సంక్షేమం నా ధ్యేయం

# జోరందుకున్న శ్రావణ్ కుమార్ ప్రచారం







**విజేత న్యూస్ దుగ్గొండి :** దుగ్గొండి మండలం బంధం పల్లి గ్రామంలో బి ఆర్ ఎ స్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శ్రావణ్ కుమార్ ప్రచారం ముమ్మరంగా సాగుతోంది ప్రచారంలో భాగంగా ప్రతి ఇంట్లో ఉన్న ఓటర్ అభ్యర్థులను నా గుర్తు ఉంగరం అని ప్రతి గడప కు తెలియజేస్తూ అదే విధంగా యువత కూడా ఆలోచన చెయ్యాలని బి ఆర్ ఎ స్ అభ్యర్థి శ్రావణ్ కుమార్ కోరారు మర్చిపోకుండా నన్ను గెలిపిస్తే ఊరిలో ఉన్న ప్రతి సమస్య కి పరిస్కారంలో ముందుండి నడిపించే బాధ్యత ఇవ్వాలని అలాగే భారీ మెజారిటీ తో గెలిపించాలన్నారు, మీ ఊరి బిడ్డగా అందరూ నన్ను ఆశీర్వదించండి అండగా ఉంటానన్నారు గ్రామ సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు

# పంచాయతీ ఎన్నికల్లో కీలకంకానున్న బయటి ఓటర్లు

### ప్రసన్నం చేసుకోవడానికి అభ్యర్థుల వేట

### నగరాలు, పట్టణాల్లో ఉండే వారిపై అభ్యర్థుల దృష్టి

### రప్పించేందుకు ఏర్పాట్లు







**అక్షరవిజేత,పాపన్నపేట :** స్థానిక సంస్థలు ఐన సర్పంచ్ ఎన్నికల్లో బయటి ఓట్లు కీలకం కానున్నాయి.వలస ఓట్లను ప్రసన్నం చేసుకోవడానికి అభ్యర్థులు నానా తంటాలు పడుతు వేట కొనసాగిస్తున్నారు. 'కాకా నమస్తే..! అంటూ అందరికీ వరుసలు కలుపుతూ అంతా క్షేమమేనా... బాగున్నారా? మన గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్నా, మీరేమో ఊళ్లో లేరు. ఈ నెల 11న ఎలక్షన్ లు తప్పకుండా రావాలి. మీ ఓటు నాకే వేయాలి. కావాలంటే మీ రానుపోను ప్రయాణ ఖర్చులు భరిస్తా, లేదంటే కారు పంపిస్తా' సకల ఏర్పాట్లు చేస్తా తప్పకుండా రావాలని సర్పంచ్ అభ్యర్థులు విజ్ఞప్తులు చేస్తున్నారు.'అన్నా..నేను మన ఊరి నుంచి మాట్లాడుతున్నా మీ ఇంటికి వెళ్లి అమ్మానాన్నలను కలిసి ఆశీర్వాదం తీసుకున్నా, మీరు కూడా నిండు మనసుతో దీవించాలి. ఎంత బిజీగా ఉన్నా ఎలక్షన్ రోజు ఊరికి రావాలి. చిన్నప్పటి నుంచి నేను మీ మధ్య పెరిగాను. మీ ఓట్లు నాకే వేస్తామని మాటివ్వండి అంటూ అభ్యర్థులు వేడుకుంటున్నారు. గ్రామ పంచాయతీ తొలి దశ ఎన్నికలకు మరో రెండు రోజులే సమయం ఉండటంతో రాజకీయ ఉత్కంఠ పెరుగుతోంది. సర్పంచ్, వార్డు పదవులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు స్థానికంగా ఇంటింటికీ ప్రచారం చేస్తూనే.. మరోవైపు గ్రామంలో ఓటుండీ.. పట్టణాలు, నగరాల్లో నివసించే ఓటర్లపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరిస్తున్నారు. అనేక గ్రామాల్లో పోటీ తీవ్రంగా ఉండటంతో- గ్రామం బయటి ఓటర్లే జయాపజయాలకు కీలకమవుతారని అభ్యర్థులు భావిస్తున్నారు. అలాంటి ఓటర్లకు ఫోన్ చేస్తూ- అన్నా, అక్కా,కాక, అమ్మ, వదినమ్మ అని సంబోదిస్తూ ఓటేసేందుకు రావాల్సిందేనంటూ బతి మాలుకుంటున్నారు. ప్రధాన పార్టీల మద్దతుదారులైన అభ్యర్థులు గ్రామంలో ఓటర్ల జాబితా లను పరిశీలిస్తూ ఊరికి దూరంగా నగరాలు, పట్టణాల్లో ఉండే ఓటర్ల సంఖ్య లెక్కలు తీసి కొన్ని పంచాయతీల్లో సగటున రెండు వందల మందికి పైగా ఓటర్లు.. చదువులు, ఉద్యోగ వ్యాపారాల నిమిత్తం ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నట్లు తెలుస్తోంది. ఓటర్లకు ఫోన్ చేయడం నుంచి ఊరికి రప్పించేంతవరకు అన్ని ఏర్పాట్లు చూసుకోవడానికి అభ్యర్థులు తమ అనుచరులతో వాహనాల్లో రప్పించడానికి జోరుగా రవాణా ఏర్పాట్ల ను సైతం చేసుకున్నారు. నగరాలు, పట్టణాల్లో ఉంటున్న వారికి అభ్యర్థులు రాచమర్యాదలు చేస్తున్నారు. ఎన్నికల రోజు గ్రామానికి చేరుకునేందుకు కొందరు వివిధ వాహనాలను ఏర్పాటు చేస్తుంటే.. ఇంకొందరు రవాణా చార్జీలు ఇస్తామని చెబుతున్నారు. ఓటు వేసినందుకు కూడా నజరానాలు ఇస్తామని ఆశ చూపుతున్నారు. గ్రామంలోని బలమైన వర్గాలు, రాజకీయ గ్రూపుల ప్రభావం వీరిపై అంతగా ఉండదని అంచనా.. గ్రామంలో శాశ్వతంగా ఉండే ఓటర్లు ఏదో ఒక ప్రధాన పార్టీవైపు బలంగా ఉంటారు. నగరాలు, పట్టణాల్లో ఉంటున్న గ్రామ ఓటర్లలో చాలా మంది వరకు తటస్థులు ఉంటారని అంచనా. వారిని రప్పించేందుకు అభ్యర్థులు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాలవారీగా బయటి ఓటర్ల డేటాను అభ్యర్థులు సేకరించి వారికి ఉచిత వాహన సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. స్థానికంగా నివసించని ఓటర్లను అభ్యర్థులు గుర్తించి.. ఫోన్లు చేస్తున్నారు. దారిఖ ర్చులు, ఇతర నజరానాల నిమిత్తం ఆన్లైన్ ద్వారా వారికి డబ్బులు పంపిస్తున్నారు. వారిని రప్పించేందుకు ప్రలోబాల పర్వం మొదలైంది. మంగళవారం సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచారం ముగియనుండడంతో ప్రలోబాల పర్వం ప్రారంభమైంది.

# అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీజ్




**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని మియాపూర్ గ్రామ శివార్లలో ఉన్న సప్తగిరి రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచినా మద్యంను పోలీసులు సోమవారం ఉదయం దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. .ఉదయం అందిన సమాచారంతో, ఎస్సై నాగరాజు తన సిబ్బందితో కలిసి రైస్ మిల్లుపై అకస్మాత్తుగా తనిఖీ కొనసాగించగా పెద్ద ఎత్తున మద్యం కాటన్ లు దొరికాయి. వీటి మొత్తం విలువ రూ. 2,56,608గా అంచనా వేశామని ఎస్సై తెలిపారు. మూడో దశ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం నిల్వ ఉంచారనే అనుమానంతో జరిగిన ఈ దాడిలో భారీగా మద్యాన్ని స్వాధీనం చేసుకుని, ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. కానిస్టేబుల్ స్వామి, గౌస్, హెూంగార్డు సాయి, పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించిన ప్రణవ్ బాబు..







### 2 ఏళ్ళలో ప్రతీ గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ది.

### కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధికి మరిన్ని నిధులు.

### బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు హుజురాబాద్ అభివృద్ధికి విరోధకులు..

**అక్షర విజేత, కమలాపూర్ :** ఈనెల 11,17వ తారీఖున జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పనిచేసే అభ్యర్థులను గెలిపించడం ద్వారా గ్రామ అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధికి తోడ్పడాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున కమలాపూర్ మండల పరిధిలోని మర్రిపల్లి,మర్రిపల్లిగూడెం,వంగపల్లి,ఉప్పలపల్లి,అంబాల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రణవ్ కు ఘన స్వాగతం పలికారు.అభ్యర్థుల కోసం గ్రామాల్లోని ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఇంకా 3 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందనీ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా,తమ దృష్టికి వచ్చిన సమస్యలు నేరుగా పరిష్కరించే అవకాశం ఉందని అన్నారు.సంక్షేమ పథకాలు ప్రతి ఇంటి,ఇంటికి చేరవేసే బాధ్యత తాను తీసుకుంటామని అన్నారు.

బీజేపీ,బీఆర్ఎస్ హుజూరాబాద్ అభివృద్ధి నిరోధక పార్టీలు..

హుజూరాబాద్ అభివృద్ధి పట్ల కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే చిత్తశుద్ధి ఉందని,సెంటిమెంట్ డైలాగులు,చస్తా అని బ్లాక్మెయిల్ చేయడం,సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం తప్ప హుజూరాబాద్ కు చేసింది ఏం లేదని,రెండేళ్లుగా ప్రజల మధ్యలో ఉంటూ,ఎన్నికల సమయంలో చెప్పినట్టుగా గెలిచినా,ఓడినా మీకు సేవ చేస్తానని హామీ ఇచ్చినట్టుగా అవకాశం ఉన్న ప్రతి చోట తన వంతు సహాయం అందజేస్తున్నానని అన్నారు.

2 ఏళ్లుగా మీ స్థానం ఎక్కడ?

2 సంవత్సరాల్లో హుజూరాబాద్ ప్రజల గురించి పట్టించుకున్న నాధుడు లేదని,ఎన్నికల సమయం రాగానే ఓట్ల కోసం హుజూరాబాద్ వైపు వస్తున్నారని,ఎమ్మెల్యే ఎన్నికైన నాటి నుండి కౌశిక్ రెడ్డి హుజూరాబాద్ గడ్డకు రూపాయి నిధులైన తీసుకొచ్చాడా అని ప్రశ్నించారు?. కౌశిక్ రెడ్డి తన వింత ప్రవర్తన వల్ల హుజూరాబాద్ నియోజకవర్గ పరువు తీస్తున్నాడని,గతంలో 2 ఏళ్లుగా ఎమ్మెల్సీ గా,విప్ గా ఉండి హుజూరాబాద్ కి ఏం చేయలేకపోయాడని ఇప్పుడు ఎమ్మెల్యే గా రీల్స్ చేసుకుంటూ గడుపోతున్నాడనీ,ఎమ్మెల్యేనే ఏం చేయనప్పుడు ఆ పార్టీ అభ్యర్థులు ఏం చేస్తారని అన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం మీ గడప,గడపకు సంక్షేమ పథకాలు తీసుకొచ్చింది..**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తు వస్తుందనీ,పదేళ్లలో ఇవ్వలేని రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ళు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,సన్న బియ్యం పంపిణీ లాంటి పథకాలు ప్రజల్లోకి తీసుకొచ్చామనీ,ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల సమయంలో లబ్ధిదారులు భావోద్వేగానికి లోనవుతుంటే వారి ఆవేదనతో బీఆర్ఎస్ ఆడుకుందని,పదేళ్లలో ఇల్లిస్తాం అని మాయ మాటలు చెప్పి ఓట్లించుకున్నారే తప్ప కనీసం కట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పంచలేదనీ,ఇది బిఆర్ఎస్ నాయకుల పనితీరనీ అన్నారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల నాయకులు,గ్రామాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# జిల్లాస్థాయి గేమ్స్ లో జాకారం గురుకుల విద్యార్థుల ప్రతిభ

### అభినందించిన ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు



**అక్షర విజేత, ములుగు జిల్లా ప్రతినిధి:-** జిల్లాస్థాయి గేమ్ లో జాకారం గురుకుల విద్యార్థులు ప్రతిభ కనపరచడంతో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు అభినందించారు. సోమవారం రోజున పి ఎం శ్రీ జిల్లా స్థాయి గేమ్స్ , అథ్లెటిక్ పోటీలలో అద్భుతమైన ప్రతిభ జాకారం గురుకుల విద్యార్థులు కనపరిచారు. అండర్ 17 పోటీలలో కబడ్డీలో మొదటి స్థానం, వాలీబాల్లో మొదటి స్థానం, కో కో లో మొదటి స్థానం, ఫుట్ బాలులో మొదటి స్థానం సాధించి డీఈవో సిద్ధార్థ్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు. అథ్లెటిక్ విభాగంలో కూడా లాంగ్ జంప్ లో ఏ. రాంచరణ్ గోల్ మెడల్ షాట్పుట్ లో కౌంస్య పతకం సాధించినాడు. 100 మీ పరుగులో ఎన్. చరణ్ కౌంస్య పతకం సాధించి ఓవరాల్ జిల్లా ఛాంపియన్గాగా నిలిచారు. అన్ని క్రీడలలో తమ జాకారం గురుకుల విద్యార్థులు మొదటి బహుమతులను సాధినందుకు పిడి వెంకట రెడ్డినీ పి ఇ టి చంద్రమౌళినీ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పి ఈ టి, ఫీడిలు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం....



### కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించండి...

### భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్





**అక్షర విజేత,వెంకటాపూర్ (,రామప్ప) :** అధికార పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు రుణమాఫీ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. అలాగే ఇచ్చిన హామీలు ఉచిత బస్సు, ఉచిత 200 యూనిట్ల కరెంట్ ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిందని అన్నారు. బడి కావాలన్నా గుడి కావాలన్నా రోడ్డు కావాలన్నా ఏ ఇతర అభివృద్ధి కావాలన్నా సంక్షేమ పథకాలు కావాలన్నా అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొవాలి బిఆర్ఎస్ బలపరిచిన బిజెపి పార్టీకి ఓటు వేస్తే ఏం లాభం ఉంటుందో ఒక్కసారి గ్రామ ప్రజలు ఆలోచన చేయాలనీ గ్రామ ప్రజలను కోరారు. బీదవారి కష్టసుఖాలు తెలిసిన సర్పంచ్ అభ్యర్థి భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ కత్తెర గుర్తుకు ఓటేసి గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని గ్రామం ప్రజలను విన్నవించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,నాయకులు, కార్యకర్తలు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాపకం ఉంచుకోండి



మారుతున్న జీవనశైలి, స్మార్ట్ ఫోన్‌ల అతివాడకం.. పిల్లల మానసిక స్థితిపై ప్రభావం చూపుతున్నది. వాళ్ల జ్ఞాపకశక్తిని హరిస్తున్నది. ఫలితంగా. చదువులోనూ వెనకబడే ప్రమాదం ఉంటుంది. ఈ విషయంలో సరిగా స్పందించకుంటే.. భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే.. పిల్లల్లో జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. చిన్నారుల ఆసక్తులు, వారి ఇష్టాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వారి ఆలోచనా శక్తిని పెంచేందుకు ప్రయత్నించాలి. కొత్త కొత్త విషయాలను నేర్పించాలి. అప్పుడు వాళ్ల మెదడు కూడా మరింత క్రియాశీలకంగా పనిచేస్తుంది. ధ్యానం, యోగా చేయడాన్ని చిన్నతనం నుంచే అలవాటు చేయాలి. ఇవి పిల్లల్లో ఏకాగ్రతను పెంచుతాయి. జ్ఞాపకశక్తినీ మెరుగుపరుస్తాయి. రెండేళ్ల నుంచి ఆరేళ్లలోపు పిల్లల్లో ఉండే ఆలోచనా పద్ధతిని 'మ్యాజికల్ థింకింగ్'గా వ్యవహరిస్తారు. వీరు రోజంతా ఏవేవో ప్రశ్నలు అడుగుతూనే ఉంటారు. వారి ప్రశ్నలకు తల్లిదండ్రులు, టీచర్లు.. ఓపికతో సమాధానం చెప్పాలి. ప్రతి విషయాన్నీ ఉదాహరణలతో వివరించాలి. చిన్నారులతో ఎక్కువ సమయం గడపాలి. అది వారి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. పేరెంట్స్‌తో గడిపే నాణ్యమైన సమయం.. చిన్నారుల్లో జ్ఞాపకశక్తి పెరగడానికి తోడ్పడుతుంది. వారితో మాట్లాడటం, వారితో కలిసి ఆటలు ఆడటం వల్ల గ్యాడ్జెట్స్‌కు డిస్‌కనెక్ట్ అవుతారు. తల్లిదండ్రులతో మరింత కనెక్ట్ అవుతారు. పిల్లలు తమ పాఠాలను అర్థం చేసుకోవడానికి అవసరమైన సమయాన్ని ఇవ్వాలి. ఏదైనా కొత్త విషయం నేర్చుకునేటప్పుడు వారిపై ఎలాంటి ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. పిల్లల ఉత్సుకతను ప్రోత్సహించాలి. కొత్త విషయాలను నేర్చుకోవడంలో వారిని ఉత్సాహపర్చాలి. కంటినిండా నిద్ర.. పిల్లల్లో జ్ఞాపకశక్తిని బలోపేతం చేస్తుంది. వాళ్లు ప్రతిరోజూ 8 నుంచి 10 గంటల పాటు నిద్రపోయేలా చూడాలి. అందుకోసం ప్రత్యేక షెడ్యూల్ రూపొందించాలి. పిల్లల మెదడుకు పదును పెట్టే ఆటలు ఆడించాలి. చెస్ నేర్పించడంతోపాటు పజిల్స్, సుడోకు, ఆప్టికల్ ఇల్యూషన్స్, క్రాస్‌వర్డ్ పజిల్స్, పిక్చర్ పజిల్స్ వంటివి సాల్వ్ చేయనివ్వాలి. దీనివల్ల పిల్లల మెదడు మరింత చురుకుగా మారుతుంది. జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది.

# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం రాయికల్ ఎస్సై సి.హెచ్. సుధీర్ రావు



గ్రామాల్లో ""పోలీసుల జెండా కవాతు""







**అక్షరవిజేత,రాయికల్ :** గ్రామపంచాయతీ ఎన్నికలలో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని రాయికల్ ఎస్సై సి.హెచ్. సుధీర్ రావు అన్నారు. రాయికల్ మండలంలోని రామాజీపేట, భూపతిపూర్, అల్లీపూర్ గ్రామాలలోని ప్రధాన కూడళ్ళు, పోలింగ్ కేంద్రాలలో జగిత్యాల జిల్లా ఎస్పీ. అశోక్ కుమార్ (ఐ.పి.ఎస్.) ఆదేశాల మేరకు డీ.ఎస్పీ. రఘు చందర్ పర్యవేక్షణలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ సూచనల మేరకు రాయికల్ ఎస్సై సి.హెచ్. సుధీర్ రావు ఆధ్వర్యంలో 50 మంది పోలీసు సిబ్బందితో "పోలీసు జెండా కవాతు"ను (ఫ్లాగ్ మార్చ్) నిర్వహించారు. రాయికల్ మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా స్వేచ్ఛ వాతవరణం లో జరిగేందుకు ప్రజల్లో భద్రతా భావాన్ని కల్పించడానికి ఈ (ఫ్లాగ్ మార్చ్) పోలీస్ జెండా కవాతును నిర్వహిస్తామని రాయికల్ ఎస్సై సుధీర్ రావు తెలుపుతూ, ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలు స్వచ్ఛందంగా ఏలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరిగినా సామాన్య ప్రజలకు ఇబ్బందులు ఏర్పడిన డయల్ 100 కు ఫోన్ చేయగలరు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు మండలంలోని గ్రామాల ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఎస్సై సుధీర్ రావు కోరారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కవాతు కార్యక్రమంలో జగిత్యాల రూరల్ ఎస్సై ఉమాసాగర్ సారంగాపూర్ ఎస్సై పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాయికి పల్లెలో ఇంటింటా ప్రచారం ప్రజల్లో నాగోరావ్‌కు మారుమోగిన మద్దతు

## అభివృద్ధి సేవలే తన లక్ష్యం ఉంగారం గుర్తు

## విజయం దిశగా అడుగులు బలంగా.

## మన్నపూర్ సర్పంచ్ అభ్యర్థి నాగోరావ్ ప్రచారం.





**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడా మండల కేంద్రంలోని మన్నపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి నాగోరావ్ ఉంగారం గుర్తుకు భారీ మద్దతు పొందుతున్నారు. ప్రజల అభివృద్ధి, గ్రామ సమస్యల పరిష్కారం లక్ష్యంగా తీసుకొని ఆయన ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. గాయికి పల్లె గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని నాగోరావ్‌కు తమ పూర్తి మద్దతు ప్రకటించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు వినడం, పరిష్కారాలు చెప్పడం, అభివృద్ధి అజెండాను వివరించడం కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ప్రచార సందర్భంగా నాగోరావ్ మాట్లాడుతూ మన్నపూర్ గ్రామంలోని ప్రతి వాడకు, ప్రతి కుటుంబానికి అభివృద్ధి చేరేలా కృషి చేస్తాను. శుద్ధి నీరు, మంచి రోడ్లు, స్మశాన వాటిక అభివృద్ధి, వీధి లైట్లు, డ్రైనేజ్ వంటి ప్రాథమిక సౌకర్యాల మెరుగుదల నా ప్రాధాన్యం. మీ ఒక్కో ఓటు మా గ్రామానికి దిశా నిర్దేశం అవుతుంది. ఉంగారం గుర్తుకు ఓటేసి నన్ను సర్పంచ్‌గా గెలిపించండి అని ప్రజలను కోరారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ నాగోరావ్ గతంలో గ్రామానికి చేసిన సేవలు, అందరితో కలిసిపోయే స్వభావం, ప్రజల సమస్యలకు వెంటనే స్పందించే తీరు తమకు నమ్మకాన్ని ఇస్తున్నాయని తెలిపారు. యువకులు ప్రచార యాత్రలో నినాదాలు చేస్తూ ప్రజల్లో అద్భుతమైన ఉత్సాహాన్ని నింపారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని, నాగోరావ్ తమ గ్రామానికి అవసరమైన నాయకుడని అభిప్రాయపడ్డారు. గాయికి పల్లె గ్రామంలోని ప్రతి వీధిలో అభ్యర్థి ప్రచారానికి ప్రజలు హర్షాతిరేకంతో స్వాగతం పలికారు.

# గురి మిస్సవొద్దు గురూ!












అది ఓ పూర్వ విద్యార్థుల సమావేశం. కాలేజి వదిలిన ఇరవై ఏళ్లకు వాళ్లందరూ ఒకచోటుకు చేరుకోగలిగారు. వాట్సాప్ గ్రూపుల్లోనో, ఒకే ఊళ్లో ఉండటం వల్లనో కొందరు తరచూ కలుసుకుంటున్నా%ౌ% అందరూ కలిసి కబుర్లు కలబోసుకున్న సందర్భం అదే! నువ్వేం చేస్తున్నావంటే.. నువ్వేం చేస్తున్నావనే పలకరింపులతో సమావేశం మొదలైంది. ఆశ్చర్యం! అప్పట్లో చాలా ప్రతిభావంతులైన కొంతమంది కెరీర్లో వెనకబడి, ఉద్యోగాలకు ఇబ్బందిపడటం కనిపించింది. అరకొరగా స్థిరపడతారనుకున్న మరికొందరు అద్భుతంగా రాణిస్తున్నారు. దీనికి విధి, పరిస్థితులు, దురదృష్టం లాంటి కారణాలు చెప్పుకోవచ్చు. కానీ, కొన్ని విషయాల్లో మన అలసత్వం, చిన్నవే కదా అనుకునే బలహీనతలే జీవితాన్ని శాసిస్తాయి. వాటిని కూడా మనం సరిచేసుకోవచ్చు. కానీ, మన పనితీరును, జీవితాన్ని మెరుగుపరుస్తాయనే భ్రమలో కొన్ని తప్పులు చేస్తుంటాం. అవి తప్పు కాదన్న విషయమే గ్రహించం కాబట్టి%ౌ% సరిదిద్దుకునే ప్రయత్నమే జరగదు. అలాంటి కొన్ని అంశాల గురించి మాట్లాడుకునే ప్రయత్నమిది. చెట్టు మీద పక్షి కన్నును మాత్రమే చూసి బాణం గురిపెట్టిన అర్జునుడికి ఆ రోజున ఏ పరధ్యానాలూ లేకపోవచ్చు. కానీ, కాలం మారింది. అరచేతిలో వైకుంఠంలా తోచే మొబైల్ ఫోన్ దగ్గర నుంచీ నట్టింట తాండవమాడే ఓటీటీ వరకూ అన్నీ మన దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేసేవే. మరోవైపు లక్ష్యాల తీరు కూడా మారిపోయింది. ఒక ప్రభుత్వ ఉద్యోగమో, ఓ సొంత ఇల్లో మాత్రమే ఇప్పటి గురికి సరిపోవడం లేదు. ఖండాలు దాటి వెళ్లాలి, గజాల కొలతల్ని మించిన భవనాలు కొనాలి, అంతులేని ఎత్తులకు ఎదగాలి. అందుకోసం మరింతగా ప్రయత్నించాలి. కాలాన్నీ, డబ్బునూ, ప్రతిభనూ మరింత జాగ్రత్తగా వినియోగించుకోవాలి. ఆ నేపథ్యంలో మరికొన్ని జాగ్రత్తలు తీసుకుంటే కెరీరే కాదు జీవితమే పరిపూర్ణంగా మారుతుంది.

### మల్టి టాస్కింగ్- ఒకేసారి ఎక్కువ తప్పులు

ఉన్న సమయం తక్కువ. సాధించాల్సింది కొండంత. అందుకే అందరూ మల్టి టాస్కింగ్ మీద దృష్టి పెడుతున్నారు. కోడింగ్ చేస్తూనే ఆఫీస్ కాల్, ప్రాజెక్ట్ గురించి సమాచారం వెతుకుతూనే మెయిల్, వంట చేసుకుంటూనే జూమ్ మీటింగ్. ప్రతీ రంగంలోనూ ఈ మల్టి టాస్కింగ్ కనిపిస్తున్నది. స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ పరిశోధన మల్టి టాస్కింగ్ మరింత ఒత్తిడికి దారి తీస్తుందని తేల్చింది. మల్టి టాస్కింగ్ చేస్తున్నప్పుడు అభ్యర్థుల హృదయ స్పందన పెరిగిపోవడాన్ని పరిశోధకులు గమనించారు. అంతేకాదు! ఏకాగ్రతతో చేయాల్సిన పనిని మరో పనితో జోడించినప్పుడు ఏ సమాచారం విలువైంది, ఏ విషయంలో చర్యలు తీసుకోవాలి లాంటి కీలకమైన అంశాలలో పొరపాట్లు చేస్తామట. మన స్వల్పకాలిక జ్ఞాపక శక్తి (%హాష్ట్రశీతీ-వతీఎ ఎవఎశీ-తీఎ%) మీద తీవ్రమైన ప్రభావం చూపడమే ఇందుకు కారణం. ఉదాహరణకు ఆఫీస్ కాల్ వింటూ పనిచేసుకుంటున్నామని మనం అనుకుంటాం. కానీ, ఆ కాల్‌లో అతిముఖ్యమైన విషయం మన చేజారిపోయి, అల్పమైన సందర్భమేమో గుర్తుండిపోతుంది. ఇదే విశ్వవిద్యాలయంలో జరిగిన మరో పరిశోధన, మల్టి టాస్కింగ్ వల్ల పొరపాట్లు కూడా ఎక్కువ అవుతాయని తేల్చింది. ఇలాంటి ఎన్నో కారణాలు వల్ల%ౌ% మల్టి టాస్కింగ్ చేసేటప్పుడు మన ఉత్పాదకత కనీసం 20 శాతం తగ్గిపోతుందని ఓ అంచనా. దురదృష్టం ఏమిటంటే%ౌ% ఈ ప్రక్రియను సమర్థతకు ప్రతీకగా భావించడం. ఆ దృక్పథం సైతం ప్రతికూలమైన ఫలితాలను ఇస్తుందని చెబుతున్నారు.

### నూటికి నూరు శాతం!

ఏం చేసినా పరిపూర్ణంగా (%జూవతీటవష్%) చేయాలని చాలామందికి ఉంటుంది. వినడానికి బాగానే ఉంటుంది. అది ఓ గొప్ప లక్షణంగానూ అనిపిస్తుంది. ఇందులో నిజానిజాలు తెలుసుకోవాలని అనుకున్నారు హార్వర్డ్ బిజినెస్ స్కూల్ పరిశోధకులు. దీనికోసం ఉద్యోగాలకు సంబంధించిన ఓ 95 పరిశోధనల సారాన్ని గమనించారు. వీటన్నిటిలో వ్యక్తమైన అభిప్రాయం ఒక్కటే! ప్రతిదీ పరిపూర్ణంగా చేయాలనుకునే తత్వం, ఉద్యోగానికీ విజయాలకూ అడ్డంకిగా నిలుస్తున్నది. పైకి చూసేందుకు పరిపూర్ణవాదులు అవసరానికి మించి శ్రద్ధ కనబరుస్తున్నట్టుగా, ఎక్కువగా గంటలు పనిచేస్తున్నట్టుగా కనిపిస్తుంది. కానీ, దీర్ఘకాలంలో అది ఒత్తిడి, కుంగుబాటు లాంటి పరిస్థితులకు దారితీస్తున్నది. పని ఒక వ్యసనంగా మారిపోవడం, దానివల్ల ఒంటరితనం, అనుకున్నది నూరు శాతం సాధించలేనప్పుడు నిరాశ%ౌ% లాంటి సవాలక్ష సమస్యలు కనిపించాయి. అన్ని విషయాల్లోనూ పరిపూర్ణంగా ఉండాలనుకునే తత్వం ఓ వ్యక్తి చుట్టూ కనిపించని గోడను కట్టేస్తుంది. తినే ఆహారం దగ్గర నుంచీ తన చుట్టూ ఉన్న బంధాల వరకూ ప్రతిదీ పర్‌ఫెక్ట్‌గా ఉండాలనుకునే ప్రయత్నం నిరంతరం యుద్ధానికి దారితీస్తుంది. మరి దీన్ని నియంత్రించడం ఎలా? తేలికే! ఎక్కడ ఆగాలో స్పష్టత ఏర్పరుచుకోవడం, తప్పులు సహజమని మనకు మనం ఒప్పుకోవడం, సమస్యను ఎవరో ఒకరితో పంచుకోవడం%ౌ% ఇవేవీ కుదరకపోతే థెరపిస్టును కలవడం తప్పకుండా ఫలితాన్ని ఇస్తాయి.

### తెర చాటున

ఏదో ఊసుపోక పని మధ్యలో మొబైల్ చూస్తాం. ఓసారి అలా స్క్రీన్ కదుపుతామా%ౌ% ప్రతి 30 సెకన్లకీ ఓ కొత్త వీడియో కనిపిస్తుంది. ఏదో ఓ వైరల్ వార్త పలకరిస్తుంది. చూస్తుండగానే 30 సెకన్లు కాస్తా 30 నిమిషాలుగా మారిపోతాయి. ఉపశమనం రాదు సరికదా%ౌ% అలసట కూడా తీరదు. 77 శాతం మంది ఉద్యోగులు పని సమయంలో సోషల్ మీడియాలో మునిగిపోతున్నారని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. హార్వర్డ్ బిజినెస్ రివ్యూ ఓ ఆరున్నర వేల మంది ఉద్యోగుల మీద సోషల్ మీడియా ప్రభావాన్ని అంచనా వేసింది. 'ఊరికే ఓ వీడియో చూడండి. ఆ తర్వాత పని చేస్తారా లేకపోతే అలాంటి వీడియోనే చూస్తారా!' అనే సందర్భాన్ని సృష్టించినప్పుడు వరుస వీడియోలకే ఓటు పడటాన్ని గమనించింది. మన దేశానికే చెందిన %చీ×వీనాాచీూ% సంస్థ చేసిన మరో పరిశోధనలో%ౌ% ఒకసారి సోషల్ మీడియాలో తలదూర్చి తీస్తే, మళ్లీ పని మీద పూర్తి ఏకాగ్రత కలగడానికి ఏకంగా 23 నిమిషాలు పడుతుందని తేలింది. సోషల్ మీడియా వల్ల పనితీరే కాదు%ౌ% మానసిక, శారీరక సమస్యలు కూడా వస్తాయన్న విషయం తెలిసిందే. ఆ నష్టాల జాబితా మొదలుపెడితే ఇక అంతే ఉండదు. అందుకే సోషల్ మీడియా వ్యసనం మనకు కూడా ఉందేమో అని సరిచూసుకోవాలి. చూడకుండా ఉండలేకపోవడం, నియంత్రణ లేకపోవడం, తగ్గించే ప్రయత్నం చేస్తే చిరాకు, ఎక్కువ సమయం గడపడం లేదంటూ అబద్ధాలు చెప్పాల్సి రావడం లాంటివన్నీ ఆ వ్యసనానికి లక్షణాలే. నోటిఫికేషన్స్ తీసేయడం, కొన్ని యాప్స్ డిలిట్ చేయడం, ఆఫీసులో సాధారణ ఫోన్ వాడటం%ౌ% లాంటి ఎన్నో చర్యల ద్వారా ఈ వ్యసనం మీద నియంత్రణ సాధించవచ్చు.

### ముక్కలుగా వ్యక్తిత్వం!

మనస్తత్వశాస్త్రంలో ఫ్రాగ్మెంటేషన్ అనే మాట ఉంది. నిర్ణయాలు తీసుకోలేకపోవడం, ఉద్వేగాలలో చిక్కుకోవడం. అయితే ఉద్రేకంగా లేదా నిస్సత్తువగా ఉండటం, మనసుకు నచ్చింది చేయాలని ఉన్నా తీవ్రమైన విముఖత, శరీరం మీద కూడా అభిమానం లేకపోవడం, ఎవరితోనూ సన్నిహితంగా ఉండలేకపోవడం, జీవితం పట్ల విరక్తి%ౌ% ఇలాంటి లక్షణాలు ఉండే స్వభావమిది. చిన్నతనంలో నిర్లక్ష్యం, హింస, కష్టాలు ఎదుర్కొన్నవారిలో ఈ తీరు ఎక్కువగా కనిపిస్తుంది. నిజానికి ఇది ఓ సమస్య అని కూడా ఎవరూ గుర్తించకపోవడమే అసలైన సవాలు. దాన్ని గుర్తించి అధిగమించే ప్రయత్నం చేసినప్పుడు తప్పకుండా సత్ఫలితాలు ఇస్తుంది. తన సమస్యను దగ్గరి వారితో పంచుకోవడం, అనుబంధాలను పెంచుకునే ప్రయత్నం చేయడం, ఏకాగ్రత పెరిగే అలవాట్లు చేసుకోవడం, ప్రకృతి మధ్య గడపడం, తనలో ఉన్న వైరుధ్యాలను అవసరమైతే నోట్ చేసుకుని విశ్లేషించుకోవడం%ౌ% లాంటి సవాలక్ష సూచనల ద్వారా దీన్ని సరిదిద్దుకోవచ్చు. ఇవేవీ పనిచేయకుంటే థెరపిస్టుల దగ్గరకు వెళ్లినా చాలా ఉపయోగం ఉంటుంది.

### వాయిదా!

చాలామంది అద్భుతంగా పనిచేస్తారు. ప్రతిభతో మెప్పిస్తారు. కానీ, గడువు పెడితే మాత్రం గడగడలాడిపోతారు. ఈ పని చేసి తీరాలి, ఇది నిబంధన ప్రకారం సాగాలి అన్న మాటలు వినిపించగానే వాటిని వాయిదా వేయడం మొదలుపెడతారు. చూసేవాళ్లకు అది బద్ధకంగా కనిపిస్తుంది. నిజానికి వాయిదా వేయడం అనేది జ్వరంలాగా ఓ లక్షణం మాత్రమే. వ్యక్తిత్వంలో ఉన్న భయాలకు అది చిహ్నం. వాటిని గుర్తించనంత వరకూ వైఫల్యాలను కప్పిపుచ్చుకోక తప్పదు. ఫలితం అప్పటికప్పుడు కనిపించాలనే అసహనం (%ూతీవంవత్ దీఋుం%), పెంపకంతోపాటు పెరిగిన ఆత్మన్యూనత, తేలికైన ఎంపికనే కోరుకునే తీరు (%జూశ్రీఋుంబతీవ జూతీఱఅఎఱజూశ్రీవ%), కుంగుబాటు, విజయం సాధిస్తానో లేదో అనే ఒత్తిడి (%జూవతీటశీతీఋుఅఎవ ఖఅఞఱవ్‌ఎవౌ% లాంటి ఎన్నో కారణాలు ఇందుకు దారితీస్తాయి. వాయిదా వేయడానికి ఎప్పుడైతే కారణాలు వెతుక్కుంటున్నామో, వాయిదా వేస్తున్నామనే మాటను పడుతున్నామో%ౌ% అప్పుడే మనలో సమస్య ఉందని గుర్తించి తీరాలి. అనుకున్న పనిని వెంటనే చేసెయ్యడం, సమయ పాలన (టైం మేనేజ్‌మెంట్)కు సంబంధించిన %ూూజుజ% లాంటి చిట్కాలను పాటించడం, భయం మూలాలను తెలుసుకునే ప్రయత్నం చేయడం లాంటి చర్యలతో దీన్ని సరిదిద్దుకోవచ్చు.

### జీవితం మరీ అంత చిన్నది కాదు!

ఆయన ఒక్కసారి కూడా సెలవు పెట్టలేదు, తన పనేదో తనది, క్రమశిక్షణకు మారుపేరు. ఇలాంటి మాటలు పొగడ్తలుగా బాగుంటాయి. కానీ, సంస్థకు నష్టం వచ్చినప్పుడు? అందుకే జీవితం అంటే ఆఫీసు కుర్చీనో, ఉద్యోగమో మాత్రమే కాదు. ఓసారి తలెత్తి చుట్టూ ఏం జరుగుతున్నదో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఆఫీసులో ఎలాంటి మార్పులు వస్తున్నాయి, మార్కెట్లో ఎలాంటి నైపుణ్యాలకు విలువ పెరుగుతున్నది అన్న విషయం మీద ఎరుక ఉండాలి. ఇంట్లో పిల్లలు ఏం చేస్తున్నారు, వాళ్ల భవిష్యత్ అవసరాలు ఎలా ఉండబోతున్నాయి అనే ఆలోచనా ఉండాలి. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అంటే ఇంట్లో మొబైల్ చూసుకుంటూనో, నిద్రపోతూనో కాదు%ౌ% కలిసి కాలం గడపడం అని గుర్తించాలి. ఒక్కమాటలో చెప్పాలంటే మంచి పెయింటింగ్%ౌ% ఏదో ఒక చుక్కతోనో గీతతోనో పూర్తయ్యేది కాదు. జీవితం ఓ అందమైన దృశ్యంలా ఉండాలంటే ఇల్లు, ఆఫీసు, చెట్లు, కొండలూ%ౌ% అన్నీ ఉండాల్సిందే!

### ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నాం!

అసలే కదలని మెదలని సెడెంటరీ లైఫ్ ట్కస్టైల్. దానికి తోడు పోషకాలు లేని ఆహారం. ఆపై ఉద్యోగంలో ఒత్తిడి. ఆరంకెల జీతాన్ని, కారు మోడళ్లనీ గమనించుకుంటే సరిపోదు. నడివయసుకు చేరుకోక ముందే అకస్మాత్తుగా మాయం అవుతున్న నేస్తాలు చేస్తున్న హెచ్చరిక ఇదే! అందుకే కెరీర్‌లో ఎదుగుతూనే ఆరోగ్యాన్ని సంరక్షించుకునేందుకు అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చేసిన %ూఱటవం ూఅఎజూశ్రీవ% 7 అనే సూచనను చాలామంది పాటిస్తున్నారు. వేలమంది ఆరోగ్యశైలిని వారిలోని కోట్లాది జన్యువులనూ పరిశీలించిన తర్వాత రూపొందించిన నివేదిక ఇది. ధూమపానం చేయకపోవడంబీ బరువును నియంత్రణలో ఉంచుకోవడంబీ కనీస వ్యాయామంబీ పౌష్టికాహారంబీ కొలెస్ట్రాల్, రక్తపోటు, మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవడం%ౌ% ఈ ఏడు సూత్రాల మీద పట్టు సాధిస్తే%ౌ% నిండైన జీవితం మన సొంతం అవుతుందనీ, పరిపూర్ణ ఆయుష్షు సాధ్యమవుతుందని గణాంకాలతో సహా నిరూపిస్తున్నదీ నివేదిక. ఇవే కాదు రిస్క్ తీసుకునేందుకు భయపడటం, దక్కినవాటి పట్ల కృతజ్ఞతగా లేకపోవడం, ఎవరి జీవితం వారిదే అనుకుంటూ ఇతరులకు సాయం చేసేందుకు వెనకాడటం%ౌ% లాంటి ఎన్నో విషయాలు చాలామందిని తమ ప్రతిభకు తగిన స్థాయిలో ఎదగనీయకుండా చేస్తున్నాయి. ఇలాంటి చిన్నచిన్న అడ్డంకులను దాటుకుంటే ప్రతీ జీవితమూ అద్భుతంగా మారిపోతుందనడంలో అనుమానం లేదు. కావాలంటే ఓసారి పాటించి చూడండి.

### లక్ష్యం ముఖ్యం

జాగ్రత్త ముఖ్యమే. లక్ష్యాన్ని నిర్ణయించుకునేటప్పుడూ, ప్రణాళికలు రూపొందించుకునేటప్పుడూ%ౌ% దారిలో ఉండే సమస్యలను దృష్టిలో ఉంచుకోవడమూ అవసరమే. అలాగని నిరంతరం అడ్డంకుల మీదే మనసును సారిస్తే%ౌ% తెలియకుండానే దాని వైపు ప్రవర్తిస్తాం. రోడ్డు మీద ప్రయాణించేవారికి ఇది అనుభవమే. దారి పక్కనే ఉన్న దిమ్మెను తప్పించాలి అని మనసులో నిశ్చయించుకుని%ౌ% నేరుగా వెళ్లి దాన్నే గుద్దుకుంటారు. అందుకే పైలట్లకు శిక్షణలో ఓ ముఖ్యమైన సూచన చేస్తూ ఉంటారు. %ఖీశీఛబం శీఅ ్ష్టవ జూఫ్ష్టొ చీశీ శీఅ ్ష్టవ శీఏర్ఋుఛశ్రీవం% అని. రన్‌వే మీదకు దిగేటప్పుడు, వేల అడుగుల ఎత్తున ఎగిరేటప్పుడు దారి మీద కాకుండా పక్కన ఉన్న ప్రమాదాల మీద దృష్టి పెడితే ఏకాగ్రతే కాదు, పట్టు కూడా తప్పుతుంది. అర్జునుడు పక్షి కన్నుకే గురిపెట్టిన కథ ఇందుకే చెప్పుకునేది!

### రాజకీయానికి బలయ్యేది మనమే!

ఓ కొత్త ఉద్యోగంలో చేరాం. మిగతావాళ్లకంటే భిన్నమని ఎలా నిరూపించుకోవాలి? జీతంలో, పదోన్నతిలో పై మెట్టుకు ఎలా చేరాలి? ఇంతవరకూ ప్రశ్నలు సబబుగానే ఉంటాయి. కానీ, అంతకు మించితేనే సమస్య. సృజన చూపిస్తే, శ్రమిస్తే%ౌ% మన సత్తా ఎలాగూ తెలుస్తుంది. ఒకరి మెప్పు కోసమో, మరొకరిని తక్కువ చూపించడానికో ప్రయత్నిస్తే మాత్రం దీర్ఘకాలంలో పతనం తప్పదు. సాటి ఉద్యోగి తప్పు చేయాలని ఎదురుచూస్తూ%ౌ% చేస్తే దాన్ని ప్రచారం చేస్తూ సంతోషించడం, గ్రూపులుగా విడిపోవడం, నైపుణ్యాన్ని ఇతరులతో పంచుకోకపోవడం, ఇతరుల గురించి చెడుగా మాటలు, పై అధికారిని పొగడ్తలతో ప్రసన్నం చేసుకోవడం%ౌ% లాంటివన్నీ ఆఫీసు రాజకీయాల కిందకే వస్తాయి. ఆఫీసులో ఇలాంటి వాతావరణం ఉంటే స్పష్టంగా తెలిసిపోతుంది. మనం కూడా అందులో భాగస్వాములు కావాలా వద్దా అనే జంజాటమూ మొదలవుతుంది. చాలామంది ఏదన్నా సంస్థలో కొన్నేళ్లకు మించి పనిచేయకపోవడానికి కారణం ఆఫీసు రాజకీయాలే! వాటిలో మునిగిపోయి, అవమాన భారంతో సంస్థ నుంచి బయటికి వచ్చి%ౌ% రాజకీయాలకు బలైపోయానని చెప్పుకోవడం బాధాకరమే. కానీ, వీటిని తప్పించుకోవడం తేలికే అన్నది కార్పొరేట్ పండితుల మాట.

## పొట్లపల్లి కమల మనోహర్‌రావుపై డాక్యుమెంటరీ



పొట్లపల్లి కమల మనోహర్‌రావు డిసెంబర్ 20, 1919న జన్మించారు. స్వగ్రామం అశ్వరావుపల్లి (రఘునాథపల్లి మండలం, జనగాం జిల్లా). ఆయన నిజాం ప్రభుత్వంలోని సామాజిక సంక్షేమశాఖలో పనిచేశారు. ఆదివాసీ సమూహాల అభివృద్ధి కోసం, ప్రత్యేకంగా గిరిజన సంక్షేమశాఖ ఏర్పాటుకు కృషిచేసి సాధించారు. 1966లో గిరిజన సంక్షేమశాఖ స్థాపించినపుడు ఆయన దాని మొదటి డైరెక్టర్‌గా నియమితులయ్యారు. అప్పటి నుంచి 1975లో పదవీ విరమణ వరకు ఆదివాసీల జీవన విధానం మెరుగుపరచడం కోసం ఎంతో కృషి చేశారు. 'సింగిల్ విండో' పరిపాలనా సూత్రాన్ని ప్రవేశపెట్టిన శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారు. ఆదిలాబాద్ గోండు ఆదివాసీలపై అధ్యయనం చేసిన ప్రొఫెసర్ హైమండార్ఫ్ కమల మనోహర్‌రావు సేవలను గుర్తించి, అభినందిస్తూ కొన్ని లేఖలు కూడా రాశారు. గోండులకు భూమి హక్కు, పట్టాలూ లభించడంలో కమల మనోహర్ రావు కృషి కూడా ఉంది. ఆయనపై ఒక డాక్యుమెంటరీ అధ్యయనం చేస్తున్నాం. ప్రభుత్వ అధికారిగా గిరిజన సంక్షేమానికి ఆయన చేసిన కృషికి సంబంధించిన వివరాలన్నీ సేకరించదలచుకున్నాము. ఆయనకు సంబంధించిన సమాచారం, ఆర్టికల్స్, పుస్తకాలు ఉంటే మాకు తెలియచేయాలని కోరుతున్నాం. ఆయనతో పరిచయం ఉన్నవారు ఆ జ్ఞాపకాలను పంచుకోదలిస్తే, మేమే వచ్చి ఆ వివరాలు రికార్డు చేసుకుంటాము.

## ఉదయాన్నే ఇవి తింటున్నారా.. జాగ్రత్త..



ఉదయాన్నే అల్పాహారం తినడం ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన అల్పాహారంతో మీ రోజును ప్రారంభించాలి. సరైన పోషకాలు లేని అల్పాహారం తీసుకుంటే రోజంతా అలసటగా ఉంటుంది. ఆరోగ్యంపై చెడు ప్రభావం పడుతుంది. కాబట్టి, అల్పాహారంను సమతుల్యంగా ఎంచుకోవాలి. అలా కాకుండా ఉదయాన్నే వీటిని తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**పాలతో తృణధాన్యాలు**

చాలా మంది పాలలో తృణధాన్యాలు వేసుకోని తింటుంటారు. వీటిని ఆరోగ్యానికి మంచివిగా భావిస్తారు. కానీ ఇలా తినడం మంచిది కాదు. ఎందుకంటే తృణధాన్యాలలో చక్కెర ఉంటుంది. ఇది శరీరంలో చక్కెర స్థాయిని ఒక్కసారిగా పెంచేస్తుంది. దీని వల్ల త్వరగా ఆకలేస్తుంది, అంతే కాదు దీర్ఘకాలంలో మధుమేహం వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది.

**బ్రెడ్‌జి**

చాలామంది బ్రెడ్ మంచిదని అల్పాహారంగా దీనిని తీసుకుంటుంటారు. కానీ, ఇది జీర్ణ సమస్యలను తెస్తుంది. బ్రెడ్ ఎక్కువగా ప్రాసెస్ చేయబడిన కార్బోహైడ్రేట్ కాబట్టి ఇది కడుపులో గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు తలెత్తేలా చేస్తుంది. పైగా దీన్ని తిన్న తర్వాత త్వరగా ఆకలేస్తుంది.


**బాగెల్స్‌జి**

బాగెల్స్ కూడా ప్రాసెస్ చేసిన పిండితో తయారవుతాయి. వీటిలో ఫైబర్ లేకపోవడంతో శరీరానికి అవసరమైన పోషకాలు అందవు. అల్పాహారంగా తింటే రక్తంలో చక్కెర మితిమీరినంతగా పెరగొచ్చు. దాంతో పాటు రోజంతా మళ్లీ మళ్లీ తినాలనిపిస్తుంది.

**ఫ్రూట్ జ్యూస్**

చాలా మంది అల్పాహారంగా ఫ్రూట్ జ్యూసులు తీసుకుంటారు. అయితే, చాలా పండ్ల రసాల్లో చక్కెర శాతం అధికంగా ఉంటుంది. పైగా, పండ్లను రసం చేసేటప్పుడు వాటిలో ఉండే ఫైబర్ పోతుంది. ఫైబర్ లేకపోతే, జ్యూస్ తాగిన వెంటనే రక్తంలో చక్కెర పెరుగుతుంది. దీని బదులు తాజా పండ్లు తినడం మంచిది. ఆరోగ్యంగా అనిపించే ప్రతి అల్పాహారం నిజంగా మంచిదే అని అనుకోవద్దు. పోషకాలు సమతుల్యంగా ఉండేలా, జీర్ణశక్తికి అనుకూలంగా ఉండేలా అల్పాహారాన్ని ఎంచుకోవాలి. ఉదయం మీరు ఏమి తింటే అది మీ ఆరోగ్యాన్ని నిర్ధారిస్తుంది. కాబట్టి, జాగ్రత్తగా ఆలోచించి తినండి.

## వయసు పెరిగినా కంటి చూపు తగ్గకుండా ఉండాలా.. ఈ చిట్కాలు పాటించండి



వయసు పెరిగే కొద్దీ మన కంటి చూపు మందగిస్తుంటుంది. ముఖ్యంగా సమీప వస్తువులు స్పష్టంగా కనపడకపోవడం, కంటి శుక్లం , రెటీనా మధ్య భాగం దెబ్బతినడం వంటివి సాధారణంగా వృద్ధాప్యంలో వచ్చే సమస్యలు. ఇంకా మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు కూడా కంటి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అయితే, కొన్ని అలవాట్లు పాటిస్తే వృద్ధాప్యం వచ్చినా కంటి చూపును కాపాడుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**పోషకాల ఆహారం**

విటమిన్ , ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, అలాగే పోషకాలు ఉన్న ఆహారాలు కంటికి చాలా ఉపయోగపడతాయి. ఈ పోషకాలు ఆక్సిడేషన్ (శరీరంలో హాని కలిగించే ప్రాసెస్)ను తగ్గించి, రెటీనా ఆరోగ్యాన్ని కాపాడతాయి. అందుకే ఆకుకూరలు, చేపలు, క్యారెట్, గింజలు ఎక్కువగా తినడం మంచిది.

**నీరుజి**

తగినంత నీరు తాగితే కళ్ళు తేమగా ఉంటాయి. ఇది డ్రై ఐ సిండ్రోమ్ (కళ్ళు ఎండిపోయి అసౌకర్యం కలిగించటం)ను తగ్గిస్తుంది. ఇది వృద్ధాప్యంలో చాలా సాధారణం. కాబట్టి, ఎక్కువగా నీరు తాగుతూ ఆరోగ్యంగా ఉండండి.

**స్క్రీన్ ఎక్కువగా చూడకండి**

కంప్యూటర్, ఫోన్ స్క్రీన్ ఎక్కువగా చూస్తే కళ్ళు అలసిపోతాయి. అందుకే 20-20-20 నియమం పాటించండి. అంటే ప్రతి 20 నిమిషాలకి 20 అడుగుల దూరంలో ఉన్న దేనినైనా 20 సెకన్ల పాటు చూడండి. ఇది కంటి ఒత్తిడిని తగ్గిస్తుంది.

**వ్యాధులను నియంత్రించండి**

మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులను నియంత్రించండి. ఈ వ్యాధులు కంటి రక్తనాళాలకు హాని కలిగించి చూపు కోల్పోవడానికి కారణం అవుతాయి. కాబట్టి మీ చక్కెర, రక్తపోటును తరచూ తనిఖీ చేయించుకుని డాక్టర్ చెప్పిన మందులు సరిగా తీసుకోండి.

**సరైన వెలుతురు**

పుస్తకం చదవడం, పని చేయడం వంటి వాటికి తగినంత వెలుతురు ఉండాలి. తక్కువ వెలుతురులో పని చేస్తే కళ్ళ మీద ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి, వెలుతురు ఉన్న ప్లేస్‌లో పని చేయండి.

**వ్యాయామం చేయండి**

శరీరం ఆరోగ్యంగా ఉండటం కంటి ఆరోగ్యానికి కూడా మంచిది. అలాగే కంటికి సంబంధించిన కొన్ని ప్రత్యేక వ్యాయామాలు కూడా చేయడం వల్ల కంటి శక్తి మెరుగుపడుతుంది. మొత్తానికి, ఈ అలవాట్లు పాటిస్తే వయసు పెరిగినా మీ కంటి చూపును దెబ్బతీయకుండా రక్షించుకోవచ్చు.

# నల్లటి దుస్తులు ఉతికిన వెంటనే రంగు మారితే ఏం చేయాలి? అద్భుతమైన ట్రిక్స్!



ఉప్పును ఆహారంలో మాత్రమే ఉపయోగించరు. ఇంటి పనులలో కూడా ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది నల్లటి దుస్తులను కొత్తగా ఉంచడంలో సహాయపడుతుంది. ఒక బకెట్‌లో ఉప్పు వేసి అందులో నల్లటి దుస్తులను ఉతకాలి. ఇది రంగు మసకబారకుండా నిరోధిస్తుంది. మెరుపు కొత్తదిగా ఉంటుంది. అటువంటి.. నలుపు చాలా మందికి ఇష్టమైన రంగు. చాలా మందికి ఖచ్చితంగా ఈ రంగు చొక్కా లేదా దుస్తులు ఉంటాయి. ఈ రంగు బోల్డ్, అందంగా కనిపిస్తుంటుంది. కానీ దానిని ఉతకడం విషయానికి వస్తే, కొంత ఇబ్బందిగా ఉంటుంది. ఎందుకంటే రంగు మారుతుందేమోనన్న భయం ఉంటుంది. అయితే ఉతికిన తర్వాత కూడా అది మురికిగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో దానిని సరిగ్గా ఎలా శుభ్రం చేయాలో తెలుసుకోండి.

**నల్లటి దుస్తులను విడిగా ఉతకండి:**

చాలా మంది తెల్లటి దుస్తులను ఇతర దుస్తులతో కాకుండా విడిగా ఉతుకుతారు. కానీ నల్లటి దుస్తులను రంగు దుస్తులతో ఉతుతారు. దీనివల్ల నల్లటి దుస్తులపై పేరుకుపోయిన మురికి ప్రత్యేకంగా కనిపిస్తుంది. తెల్లటి దుస్తుల మాదిరిగానే నల్లటి దుస్తులను కూడా విడిగా ఉతకండి. ఇది వాటి రంగును అలాగే ఉంచుతుంది. ఇతర బట్టల నుండి వచ్చే మురికి కూడా వాటికి అంటుకోదు.

**చల్లటి నీటిలో ఉతకాలి:**

వేడి నీటిలో బట్టలు ఉతకడం వల్ల మురికి త్వరగా తొలగిపోతుందని అంటారు కానీ నల్లటి బట్టలు ఉతకేటప్పుడు ఈ తప్పు చేయకండి. వేడి నీటిలో నలుపు రంగు త్వరగా మసకబారుతుంది. అందువల్ల ఈ రంగు దుస్తులను ఎల్లప్పుడూ చల్లటి నీటిలో ఉతకాలి. మీరు వాటిని వాషింగ్ మెషీన్‌లో ఉతికినా లేదా చేతితో ఉతికినా. ఇది ముందు వైపు రంగును ఎక్కువసేపు చెక్కుచెదరకుండా ఉంచుతుంది.

**అల్యూమినియం ఫాయిల్ వాడండి:**

వాషింగ్ మెషీన్‌లో ఎల్లప్పుడూ తేలికపాటి డిటర్జెంట్ ఉంచండి. మెషీన్‌లోని డిటర్జెంట్ బాక్స్‌లో ఉంచడం మర్చిపోవద్దు ఎందుకంటే సబ్బు అందులో పేరుకుపోయి బట్టలకు అంటుకుంటుంది. నల్ల రంగు దుస్తులను మెషీన్‌లో మాత్రమే ఉంచండి. దీని తర్వాత అల్యూమినియం ఫాయిల్ బాల్‌ను తయారు చేసి మెషీన్‌లో ఉంచండి. ఇది బట్టలపై స్టాటిక్ విద్యుత్‌ను విడుదల చేస్తుంది. దీని కారణంగా ధూళి లేదా దారపు ఫైబర్‌లు బట్టలకు అంటుకోకుండా ఉంటుంది

**వెనిగర్ కలిపి కడగాలి:**

నల్లటి బట్టలు ఉతకేటప్పుడు 1 చెంచా తెల్లటి వెనిగర్‌ను డిటర్జెంట్‌తో పాటు వాషింగ్ మెషీన్‌లో కలపండి. మీరు చేతితో బట్టలు ఉతుకుతున్నప్పటికీ, నీటలో వెనిగర్ కలపండి. ఈ నీటిలో బట్టలను కొంతసేపు నానబెట్టండి. ఇది నల్లటి రంగును లాక్ చేస్తుంది. అంటే ఉతికిన తర్వాత కూడా బట్టల నుండి రంగు మసకబారదు. వాటి మెరుపు చెక్కుచెదరకుండా ఉంటుంది.

**ఎండలో నేరుగా ఆరబెట్టవద్దు:**

తరచుగా ప్రజలు బట్టలు ఉతికిన తర్వాత వాటిని ఎండలో నేరుగా ఆరబెడతారు. నల్లటి బట్టలతో ఈ తప్పు చేయకండి. అవి ఒక్కసారి ఉతికితే నీరసంగా, నిర్జీవంగా కనిపించడం ప్రారంభిస్తాయి. వాటిని ఎల్లప్పుడూ నీడలో ఆరబెట్టండి. ఇది సూర్యకిరణాలు నేరుగా బట్టలపై పడకుండా నిరోధిస్తుంది. బట్టల రంగు, నాణ్యత క్షీణించదు.

**ఉప్పు వాడండి**

ఉప్పును ఆహారంలో మాత్రమే ఉపయోగించరు. ఇంటి పనులలో కూడా ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది నల్లటి దుస్తులను కొత్తగా ఉంచడంలో సహాయపడుతుంది. ఒక బకెట్‌లో ఉప్పు వేసి అందులో నల్లటి దుస్తులను ఉతకాలి. ఇది రంగు మసకబారకుండా నిరోధిస్తుంది. మెరుపు కొత్తదిగా ఉంటుంది. అటువంటి దుస్తులను చేతితో ఉతకడం ఎల్లప్పుడూ మంచిది. ఇది బట్టల నాణ్యతను చెడగొట్టదు. అలాగే నల్లటి బట్టలు ఎక్కువ కాలం ఉంటాయి. మీరు వాటిని యంత్రంలో ఉతుకుతుంటే వాటిని సున్నితమైన రీతిలో ఉతకడం మంచిది.

# వర్సిటీల ప్రక్షాళన ఇలా మొదలుకావాలి



కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో విశ్వవిద్యాలయాలను శుద్ధి చేయాలని ఆంధ్రజ్యోతిలో ఇటీవల ఒక రచయిత రాశారు. విశ్వవిద్యాలయాలకు రాజకీయ వాతావరణం కాకుండా విద్యా వాతావరణం అవసరమనేది నిజం. తదనుగుణంగా, అతిథి అధ్యాపక వ్యవస్థ ప్రక్షాళనతోనే ఆ కార్యాచరణ మొదలుకావాలి. ఒక విశ్వవిద్యాలయంలో అతిథి అధ్యాపకుల సగటు వయస్సు 45 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉంటుంది. కొన్ని సందర్భాల్లో 55 సంవత్సరాల వరకూ ఉంటుంది. వారు దాదాపు 20 ఏళ్ల క్రితం తమ పీహెచ్‌డీలను పూర్తి చేసుకొని ఉంటారు. అయినా వారు దేశంలోని ప్రభుత్వ/ప్రైవేట్ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పదవిని పొందలేకపోయారంటే, సమర్థత కొరవడడం వల్ల, వారు రాష్ట్రం వెలుపల ఏ పదవికీ దరఖాస్తు చేసుకోలేదని భావించవచ్చు. ఇక, ఈ అతిథి అధ్యాపకులలో ఎంతమంది లేదా పరీక్షలో అర్హత సాధించారు? చాలా తక్కువ. అర్హత సాధించిన వారు కూడా అనేక ప్రయత్నాల తర్వాతే క్లియర్ చేశారు. ఉదాహరణకు 2018లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం కోసం స్క్రీనింగ్ పరీక్షను నిర్వహించినప్పుడు అతిథి అధ్యాపకులలో ఎక్కువమంది ఈ పరీక్షలో అర్హత సాధించనేలేదు. పైగా వీరిలో చాలామంది ఆంగ్లంలో ఉపన్యసించలేరు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 79 దేశాలకు చెందిన విదేశీ విద్యార్థులున్నారు. తరచుగా వారు ఈ అతిథి అధ్యాపకులు అర్థం కాని ప్రాంతీయ భాషలో తమకు బోధిస్తున్నారని వైస్ ఛాన్సలర్‌కు ఫిర్యాదులు చేశారు. అతిథి అధ్యాపకులు భారతీయ విద్యార్థులు కాపీ చేయడాన్ని ప్రోత్సహిస్తారని కూడా విదేశీ విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. ఒక విద్యార్థి కాపీ చేయడానికి సహకరిస్తూ ఒక గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యుడు పట్టుబడ్డాడు కూడా. ఈ అధ్యాపకుల్లో అత్యధికులు ఆంగ్లంలో వ్యాసం రాయలేరు, ఆంగ్లంలో పుస్తకం చదవలేరు. కొంతమంది గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యులకు ఉన్నత విద్యలో మార్పు గురించి అవగాహన లేదు. వీరిలో చాలామంది దేశంలోని ఉన్నతవిద్యా సంస్థలను సందర్శించలేదు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సెమినార్ పత్రాన్ని సమర్పించలేదు. విశ్వవిద్యాలయాలలోని అతిథి అధ్యాపకులలో ఎక్కువ మంది రాజకీయ లేదా కుల కారణాల ద్వారా ప్రవేశించారు. అతి తక్కువమంది మాత్రమే అర్హతల కారణంగా విశ్వవిద్యాలయాలలో చేరారు. ఇచ్చిన మొదటి నివేదికలోని సిఫార్సులలో ఒకటి విశ్వవిద్యాలయంలో 'ఇన్ బ్రీడింగ్' తగ్గించడం. అంటే ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు వంటి విశ్వవిద్యాలయ పోస్టులను రాష్ట్రం వెలుపలి వ్యక్తులతో భర్తీ చేయాలి. ఆ సిఫార్సుకు వ్యతిరేకంగా, స్థానిక వ్యక్తులనే నియమిస్తున్నారు. వాస్తవానికి, అతిథి అధ్యాపకులలో ఎవరికీ సేజ్, రౌట్లెడ్జ్, స్ప్రింగర్ వంటి అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన జర్నల్స్‌లో ప్రచురణలు లేవు. అనర్హులైన అతిథి అధ్యాపకులను తొలగించడం ద్వారా విశ్వవిద్యాలయాల ప్రక్షాళన ప్రారంభించాలి. విదేశీ విద్యార్థులను ఆకర్షించడానికి కొత్త ప్రభుత్వం విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల సమగ్ర ఎంపిక ప్రక్రియ చేపట్టాలి. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు గత వైభవాన్ని తిరిగి పొందాలి. ముఖ్యంగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం దాని వందవ సంవత్సరంలో సంస్కరణలను చేపట్టాలి. భావితరాలకు రోల్ మోడల్‌గా మారే విద్యా పదవుల్లో ప్రతిభ ఉన్న వ్యక్తులను నియమించాలి.

# బాలకార్మికతకు అంతమెప్పుడు



ఈ రోజు అంతర్జాతీయ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేకదినం. అంటే బానిస సంకెళ్ళను తెంచుకొని, మూసిన కనురెప్పలు విప్పుకొని, రెక్కలు కట్టుకొని స్వేచ్ఛా విహంగాలై చిన్నారులు ఎగిరిపోవాల్సిన రోజు ఇది. ఈ ప్రపంచంలో అత్యంత దయనీయమైన విషయం ఏదైనా ఉందీ అంటే అది బాలకార్మిక వ్యవస్థ. రేపటి తరం అని మురుస్తున్న ఆ భవిష్యత్ తరం వేరే దిక్కులేక అన్నమో రామచంద్రా అంటూ రోడ్డున పడడం ప్రపంచంలో అన్నింటినీ మించిన విషాదం. పాపం, పుణ్యం, ప్రపంచ మార్గం ఏదీ తెలియని బాలలు మోయలేని భారాన్ని మోస్తున్నారు. పలకా బలపం పట్టాల్సిన చేతులు పత్తి చేలల్లో మగ్గిపోతున్నాయి. చెంగు చెంగున గంతులు వేయాల్సిన బాల్యం ఇటుక బట్టీల్లో మసిబారిపోతోంది. కాఫీ హెూటళ్లలో, కారా?నాల్లో, ఇంకా కాదంటే ఖరీదైన ఇళ్ళల్లో పసిబతుకులు వసివాడి పోతున్నాయి. ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా 160 మిలియన్ల మంది బాలలు బాలకార్మిక వ్యవస్థ విషవలయంలో చిక్కుకున్నారని యూనిసెఫ్ లెక్కలు తెలియజేస్తున్నాయి. దీనర్థం ప్రపంచంలోని ప్రతి పదిమందిలో ఒక పసిప్రాణం బాలకార్మిక వ్యవస్థకు బలైపోతోంది. ఇది స్వయంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన గణాంకాలు. బాలలను శారీరకంగా, మానసికంగా, సామాజికంగా అణచివేసి, శ్రమదోపిడీకి పాల్పడుతున్న ధనిక, పెట్టుబడీదారీ వర్గం బాలకార్మిక వ్యవస్థను పెంచి పోషిస్తోంది. బట్టీల్లోనూ, గనుల్లోనూ, కారా?నాల్లోనూ, కార్యాలయాల్లోనే కాదు... చివరకు అక్రమ రవాణా ద్వారా చిన్నారులపై లైంగిక దోపిడీ కూడా సర్వసాధారణంగా మారిపోయింది. దీన్ని అడ్డుకునేందుకు అరాకొరా చర్యలే తప్ప, పూర్తిస్థాయిలో, చిత్తశుద్ధితో జరుగుతున్న పనులు చాలా తక్కువ. బాలకార్మిక వ్యవస్థకు ప్రధానమైన కారణం పేదరికం. రెక్కలు ముక్కలు చేసుకున్నా కడుపు నిండని జీవితాలు చిట్టి చేతుల చిన్నారులను పనుల్లోకి దింపుతున్నాయి. దీనికి తోడు నిరక్షరాస్యత చిన్నారులను బడులవైపు కాకుండా పనుల వైపు మళ్ళిస్తోంది. యావత్ ప్రపంచాన్ని కుదిపేస్తోన్న చైల్డ్ లేబర్ సమస్యని ప్రపంచ దేశాలు దశాబ్దాల క్రితమే గుర్తించినప్పటికీ నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్న చందంగా ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన గణాంకాలకే పరిమితమైంది. ఈ నేలపైన పుట్టిన ప్రతి బిడ్డకీ జీవించే హక్కు ఉంటుంది. బాలలకు విద్య, ఆరోగ్యం... రాజ్యాంగం కల్పించిన హక్కులు. బాలకార్మిక వ్యవస్థ చిన్నారుల ప్రతి హక్కునీ హరించివేస్తోంది. కానీ పేదరికంలో జన్మించిన ప్రతి చిన్నారికీ ఇవేవీ వర్తించడం లేదు. బాలకార్మిక నిషేధ చట్టం పనితీరు, చట్టానికి వ్యతిరేకంగా పనిచేయించుకుంటున్న వారికి వేస్తున్న శిక్షలను బట్టి అంచనా వేయవచ్చు. ఇక స్వంత కుటుంబాల్లోనే బాలకార్మికులుగా మిగిలిపోతున్నవారు మన దేశంలో కోకొల్లలు. తల్లిదండ్రులు కూలికిపోతే, బడిమానేసి, బిడ్డల సంరక్షణ చేస్తున్న చిన్నారుల సంఖ్య మనదేశ పాలకుల లెక్కలకు అందనిది. బడ్జెట్ కేటాయింపుల్లో దేశంలో సంగతి సరే, ప్రపంచవ్యాప్తంగా చూసినా సామాజిక రక్షణ నగదు ప్రయోజనాలు (సోషల్ ప్రొటెక్షన్ క్యాష్ బెనిఫిట్స్) పొందుతున్న బాలలు 26.4 శాతం మాత్రమే. ఇక పేదల ఇళ్ళు గడవని స్థితిలో ప్రభుత్వ పథకాల కోసం ఎదురుచూస్తున్న స్థితి. పేదలు బతుకు గడవని స్థితిలో తమ బిడ్డలనే బానిసలుగా మారుస్తున్నారు. దీన్ని అడ్డుకోవడానికి వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడం తప్ప మరో మార్గమే లేదు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చట్టం చేసి చేతులు దులుపుకునే పరిస్థితి నుంచి దేశం బయటపడాలంటే బడ్జెట్ కేటాయింపులపై దృష్టి సారించాలి. అలాగే వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ, నైపుణ్యం లేమితో బాధపడుతున్న మన దేశంలో భవిష్యత్ తరాల చదువుకి ప్రాధాన్యత అత్యంత ఆవశ్యకం. చిన్నారులను విజ్ఞానవంతులుగా తయారుచేయడంలో తొలి అడుగు అక్షరాస్యతను పెంపొందించడం. బడుల నుంచి దూరమవుతోన్న బాలలను గుర్తించి పాఠశాలల్లోకి వారు అడుగిడే ప్రయత్నం చేయడం. నాణ్యమైన చదువుని పిల్లలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్న విషయం గుర్తించే వరకూ సమైక్యంగా పోరాడటం. ఇందుకు సుదీర్ఘ కార్యాచరణని రూపొందించుకొని ముందుకు సాగాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

## క్రెడిట్ కార్డ్ బిల్లు కట్టమని కస్టమర్‌ను వేధించిన బ్యాంక్! ఊహించని షాకిచ్చిన కోర్టు..



ఢిల్లీ హైకోర్టు క్రెడిట్ కార్డ్ మోసం కేసులో బ్యాంక్‌కు షాకిచ్చింది. కస్టమర్ ఫిర్యాదును నిర్లక్ష్యం చేసి, అనవసర వసూళ్లకు ప్రయత్నించినందుకు బ్యాంక్‌ను మందలించింది. బ్యాంక్ నిర్లక్ష్యానికి రూ.1 లక్ష నష్టపరిహారం, మోసపోయిన మొత్తాన్ని తిరిగి చెల్లించాలని, %జ×దీ×ూ% స్కోర్‌ను సరిచేయాలని ఆదేశించింది. ఢిల్లీ హైకోర్టు క్రెడిట్ కార్డు బిల్లు విషయంలో కస్టమర్, బ్యాంక్ మధ్య తలెత్తిన వివాదంలో ఊహించని షాకిచ్చింది. బ్యాంకు తప్పుగా క్రెడిట్ కార్డ్ బిల్లు డిమాండ్ చేయడమే కాకుండా అతని ఇంటికి కలెక్షన్ ఏజెంట్‌ను పంపడం ద్వారా కస్టమర్‌పై ఒత్తిడి తెచ్చింది. ఈ కేసులో కస్టమర్ క్రెడిట్ కార్డ్ ఉపయోగించి రూ.76,777 మోసపూరిత లావాదేవీ జరిగింది. బ్యాంకుకు వెంటనే తెలియజేసినప్పటికీ అతనికి రికవరీ నోటీసు అందింది. ఈ నిర్లక్ష్యానికి కోర్టు బ్యాంకును తీవ్రంగా మందలించింది. సిటీ బ్యాంక్ ఈ కస్టమర్‌కు జనవరి 2022లో క్రెడిట్ కార్డ్ జారీ చేసింది. ఏప్రిల్ 2022లో అనేక తప్పు లాగిన్ ప్రయత్నాల కారణంగా కార్డ్ బ్లాక్ చేయబడింది. బ్యాంక్ భద్రత పేరుతో వెంటనే కొత్త కార్డ్ జారీ చేసింది, కానీ కస్టమర్ కొత్త కార్డ్‌ను అభ్యర్థించలేదని లేదా యాక్టివేట్ చేయలేదని పేర్కొన్నారు. ఈ సమయంలో అత్యంత షాకింగ్ విషయం జరిగింది. మోసగాళ్ళు కస్టమర్ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌ను మార్చేశారు. బ్యాంక్ పాత నంబర్‌కు సందేశాలు పంపింది, కానీ కస్టమర్‌కు మార్పు గురించి తెలియదు. కొత్త నంబర్‌కు %ూు%లు పంపి, ఏప్రిల్ 6న రూ.76,777 లావాదేవీ జరిగింది. ఏప్రిల్ 12న కస్టమర్‌కు తన కార్డు స్టేట్‌మెంట్‌ను ఇమెయిల్ ద్వారా అందింది. తన పేరు మీద కొత్త కార్డు జారీ చేశారు. దాని కోసం గణనీయమైన మొత్తం ఖర్చు అయినట్లు గుర్తించారు. అతను అదే రోజు బ్యాంకు, సైబర్ సెల్ రెండింటికీ ఫిర్యాదు చేశాడు. బ్యాంకు ప్రారంభంలో దర్యాప్తు పెండింగ్‌లో ఉన్న మొత్తాన్ని తాత్కాలికంగా తిరిగి చెల్లించింది, కానీ కొన్ని నెలల తర్వాత, అది అకస్మాత్తుగా ఫిర్యాదును ముగించి, పూర్తి బ్యాలెన్స్‌తో పాటు వడ్డీ, జరిమానాలను కస్టమర్ నుంచి వసూలే చేసే ప్రయత్నం చేసింది. తమ రికవరీ ఏజెంట్‌ను సైతం కస్టమర్ వద్దకు పంపింది. ఆ ఏజెంట్ కస్టమర్‌ను బెదిరింపులకు కూడా గురి చేయడంతో కస్టమర్ కోర్టును ఆశ్రయించాడు. ఒక కస్టమర్ అనుకోకుండా %ూు% ని పంచుకున్నప్పటికీ, కార్డును వెంటనే బ్లాక్ చేయడానికి బ్యాంకు ఒక వ్యవస్థను కలిగి ఉండాలని కోర్టు స్పష్టంగా పేర్కొంది. ఫిర్యాదు పెండింగ్‌లో ఉన్నప్పుడు, బ్యాంకు జరిమానాలు, ఆలస్య రుసుములు లేదా డబ్బును తిరిగి పొందలేం. ఇంకా కలెక్షన్ ఏజెంట్లు కస్టమర్ల ఇళ్లకు వెళ్లి వారిని బెదిరించడం పూర్తిగా ఆమోదయోగ్యం కాదని కోర్టు స్పష్టంగా పేర్కొంది. కస్టమర్‌కు రూ.1 లక్ష నష్టపరిహారం చెల్లించాలని, మోసం చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించాలని, అతని స్కోర్‌ను వెంటనే సరిచేయాలని కోర్టు బ్యాంకును ఆదేశించింది.

## ఏటీఎం నుంచి డబ్బులు విత్ డ్రా చేస్తున్నారా ..? ఇది తెలియకపోతే నష్టపోతారు..!



ఏటీఎంలో చినిగిన నకిలీ రూ.500 నోట్లు బయటపడటం కలకలం రేపుతోంది. బ్యాంకు ఏటీఎంలపై ప్రజలకు నమ్మకం ఉంటుంది. ఎలాంటి నకిలీ నోట్లు ఉండవని అనుకుంటారు. కానీ ఏటీఎంల నుంచే నకిలీ నోట్లు వస్తున్న ఘటనలు వినియోగదారులను షాక్‌కు గురి చేస్తున్నాయి. త్తాజాగా.. దేశవ్యాప్తంగా నకిలీ నోట్లు కలకలం రేపుతోన్నాయి. కొంతమంది నకిలీ కరెన్సీని తయారుచేసి వాటిని చలామణిలోకి తీసుకొస్తున్నారు. అచ్చం ఓరిజినల్ నోట్ల తరహాలోనే ఇవి ఉంటున్నాయి. వీటిని చూస్తే నికిలీవి అని కూడా ఎవరికీ అనుమానం రావడం లేదు. ఇలాంటివాటిని పోలీసులు పట్టుకున్న ఘటనలు తరచూ వార్తల్లో చూస్తూ ఉంటాం. బయట షాపుల్లో అలా ఉంచితే.. ఏకంగా బ్యాంక్ ఏటీఎంల్లోనే నకిలీ నోట్లు బయటపడుతున్న ఘటనలు షాక్‌కు గురి చేస్తున్నాయి. ఏటీఎంల్లో నకిలీ నోట్లు బయటకొచ్చిన ఉదంతాలు గతంలో చాలానే చోటుచేసుకోగా.. తాజాగా అలాంటి మరో ఘటన వెలుగులోకి వచ్చింది. ఇండస్ ఇండ్ బ్యాంక్ ఏటీఎం నుంచి నకిలీ రూ.500 నోట్లు రావడం చూసి కస్టమర్లు అవాక్కయ్యారు. ఈ ఘటన పంజాబ్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పంజాబ్‌లోని జలంధర్‌లోని నకిలీ రూ.500 నోట్లు బయటపడ్డాయి. 66 అడుగుల రోడ్డులో ఉన్న ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఏటీఎం నుంచి ఒక వ్యక్తి నగదు డ్రా చేశాడు. అయితే ఏటీఎం నుంచి నికిలీ చినిగిపోయిన రూ.500 నోట్లు బయటకొచ్చాయి. ఇతడికే కాకుండా ఈ ఏటీఎం నుంచి నగదు విత్ డ్రా చేసిన మరికొంతమందికి ఇలాంటి నోట్లే వచ్చాయి. ఈ నోట్లపై ఆర్‌బీఐ రాతతో పాటు ఆకుపచ్చ గీత కూడా లేదు. దీనిపై ఏటీఎం సెక్యూరిటీ గార్డుకు కస్టమర్లు ఫిర్యాదు చేయగా.. అతడు బ్యాంకు అధికారులకు వెంటనే సమాచారం అందించాడు. దీంతో బ్యాంక్ సిబ్బంది చేరుకుని ఏటీఎంను మూసివేశారు. బాధితులకు డబ్బులు తిరిగి ఇస్తామని హామీ కూడా ఇవ్వడంతో ఇంతటితో గొడవ సద్దుమణిగింది. తొలుత ఓ వ్యక్తి రూ.10 వేలు విత్ డ్రా చేయగా.. చినిగిన నోట్లు వచ్చాయి. ఇక మరో వ్యక్తి రూ.4 వేలు డ్రా చేయగా.. అతడికి కూడా నకిలీ నోట్లు వచ్చాయి. అయితే బ్యాంకు సిబ్బంది ఈ వ్యవహారంపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు అందించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. ఏటీఎంలో నకిలీ, చినిగిన నోట్లు ఎలా వచ్చాయనే దానిపై సమగ్ర విచారణ జరుపుతున్నారు. నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేశారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకుని నకిలీ నోట్లను అడ్డుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పాత 50 పైసల కాయిన్ ఇప్పటికీ చెల్లుతుందా..? ఆర్బీఐ నుంచి సంచలన ప్రకటన.. ఏమందంటే..?



పాత 50 పైసల నాణెం మీ దగ్గర ఉందా..? ఇప్పటికాలంలో అది చెల్లదని భావించి ఉపయోగించుకోవడం లేదా..? అవి చెల్లవనే ఉద్దేశంతో వ్యాపారులు కూడా కస్టమర్ల నుంచి తీసుకోవడం లేదు. అయితే తాజాగా ఆర్‌బీఐ దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కరెన్సీపై సోషల్ మీడియాలో అనేక పుకార్లు షికార్ చేస్తూ ఉంటాయి. అది చెల్లదు.. ఇది చెల్లదు అంటూ ఫేక్ ప్రచారాలు జరుగుతూ ఉంటాయి. ఈ ప్రచారాలను నమ్మి కొంతమంది వ్యాపారులు కరెన్సీని స్వీకరించరు. గతంలో కరెన్సీపై ఇలాంటి అపోహాలు చాలానే రాగా.. వీటి గురించి ఆర్బీఐ ఎప్పటికప్పుడు క్లారిటీ ఇస్తూ వస్తోంది. అందులో భాగంగా తాజాగా మరో ప్రచారంపై కూడా ఆర్‌బీఐ స్పందించింది. నాణేలపై జరుగుతున్న తప్పుడు ప్రచారంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఒక వీడియో కూడా విడుదల చేసింది. ఇంతకు ఆర్బీఐ ఇచ్చిన క్లారిటీ ఏంటనేది ఇప్పుడు చూద్దాం. తాజాగా వాట్సప్ ద్వారా ప్రజలందరికీ నాణేలపై అపోహలు తొలగిస్తూ ఆర్బీఐ ఒక మెస్సేజ్ పంపింది. వేర్వేరు డిజైన్లు గల నాణేలు చెల్లుతాయని, ఒకే విలువ కలిగిన వేర్వేరు డిజైన్లు గల నాణేలు ఒకే సమయంలో చెలామణిలోనే కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఇక 50 పైసలు, రూ.1, రూ.2, రూ.5, రూ.10, రూ.20 నాణేలు అన్నీ చట్టబద్ధమైనవి, అవన్నీ సుదీర్ఘకాలం చెలామణిలో ఉంటాయని తెలిపింది. నాణేల గురించి తప్పుదారి పట్టించే సమాచారాన్ని లేదా పుకార్లను నమ్మవద్దందంది. ఎటువంటి సందేహం లేకుండా వాటిని స్వీకరించాలని, ఈ విషయాలు అన్నీ తెలుసుకుని జాగ్రత్తగా ఉండాలని ఆర్‌బీఐ తన ప్రకటనలో తెలిపింది. వ్యాపారులు కూడా వీటిని స్వీకరించాలని సూచించింది. రూ.10 నాణేలు చెల్లవంటూ గతంలో ప్రచారం జరగ్గా.. కొంతమంది వ్యాపారులు కస్టమర్ల నుంచి తీసుకోలేదు. దీంతో అవి చెల్లుతాయని ఆర్‌బీఐ క్లారిటీ ఇచ్చినా.. ఇప్పటికీ కొంతమంది వ్యాపారులు స్వీకరించడం లేదు. ఇక పాత 50 పైసల నాణేలను కూడా తీసుకోవడం లేదు. అయితే 50 పైసల కాయిన్ కూడా చెల్లుతుందని, అవి ఏ డిజైన్‌లో ఉన్నా తీసుకోవాల్సిందేనని ఆర్‌బీఐ తాజాగా సూచించింది.

## బంగారంలో పెట్టుబడి పెట్టేవారికి బిగ్ అలర్ట్.. ఈ పని చేస్తే మీకే నష్టం



బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. దీంతో సామాన్యులు గోల్డ్ కొనాలంటేనే భయపడుతున్నారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిణామాలు, యుద్ధాలతో ఈ ఏడాదిలో బంగారం ధర అమాంతం పెరిగింది. రానున్న కొద్ది నెలల్లో మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో బంగారంపై పెట్టుబడి పెట్టాలనుకుంటే.. బంగారం ధరలు బ్రేకులు లేకుండా భారీగా పెరుగుతున్నాయి. తులం బంగారం ఈ ఏడాదిలో ఏకంగా లక్షన్నరకు చేరుకోగా.. వచ్చే ఏడాది నాటికి 30 శాతం వరకు పెరిగే అవకాశముందని బిజినెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో బంగారంపై ఇన్వెస్ట్ చేసేవారు ఎక్కువైపోయారు. అంతర్జాతీయంగా ఆర్థిక అస్థిరతతో స్టాక్ మార్కెట్లు కంటే బంగారంపై పెట్టుబడులు పెట్టడం సురక్షితంగా భావిస్తున్నారు. బంగారం రేట్లు పెరగడానికి ఇదొక కారణమవుతోంది. నేరుగా బంగారం కొనుగోలు చేసి చాలామంది దాచుకుంటూ ఉంటారు. ఇక గోల్డ్ ఈటీఎఫ్‌లలో కొంతమంది ఇన్వెస్ట్ చేస్తే.. మరికొంతమంది బంగారు నాణెలు కొనుగోలు చేస్తూ ఉంటారు.

### గోల్డ్ ఈటీఎఫ్‌లు బెటర్

అయితే బంగారు ఆభరణాలు నిజమైన కొనుగోలు ధరలో 60 నుంచి 70 శాత్రమే అని కోటక్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు కో-చైర్మన్ సంజీవ్ ప్రసాద్ చెబుతున్నారు. అందులోని మిశ్రమలోహాలు, వజ్రాల పనితీరు మందకొడిగా ఉండటం వల్ల భవిష్యత్తుల్లో అమ్మాలంటే రేటు తగ్గుతుంది. ఇక ప్రాసెసింగ్ ఫీజు, విలువైన మిశ్రమాలు నష్టపోవడం వల్ల మీరు కొన్నప్పుడు కంటే బంగారం రేటు విక్రయించాలనుకున్నప్పుడు తగ్గుతుంది. వీటి వల్ల మీకు బంగారంపై అధికా రాబడి లభించదు. దీనికి బదులుగా గోల్డ్ %జుఖీ%లలో పెట్టుబడి పెట్టడం మంచి మార్గమని చెబుతున్నారు. లేదా బంగారు నాణేలు, బార్‌ల వంటి ప్రత్యక్ష పెట్టుబడులు మంచివని అంటున్నారు.

### గోల్డ్ ఈటీఎఫ్‌లు

ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్స్‌లో అనేక గోల్డ్ ఈటీఎఫ్‌లు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో మీరు నెలనెలా సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ రూపంలో పెట్టుబడి పెట్టవచ్చు. దీని వల్ల మీరు డబ్బులు పొదుపు చేసుకోవడంతో పాటు భవిష్యత్తులో అధిక రాబడి పొందవచ్చు. చాలమంది ఇప్పుడు వీటిల్లోనే పెట్టుబడి పెడుతున్నారు. ఫిజికల్ గోల్డ్ కంటే వీటిల్లో ఇన్వెస్ట్ చేయడం మీకు సులువుగా ఉంటుంది.

## ఇండియాలో స్టార్ లింక్ ఇంటర్నెట్ ధరలు ఖరారు.. నెలకు ఎంతో తెలిస్తే షాక్..!




ఇండియాలో త్వరలో రానున్న స్టార్ లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ ధరలు ఖరారు అయ్యాయి. ఈ మేరకు ప్లాన్ వివరాలను స్టార్ లింక్ తన ఇండియా వెబ్‌సైట్‌లో పొందుపర్చింది. నెలకు ఎంత చెల్లించాలనే వివరాలను అధికారికంగా ప్రకటించింది. ప్లాన్ ధరలు చాలా అధికంగా ఉన్నాయి. ఎంతంటే..? ఇండియాలో స్టార్ లింక్ ఇంటర్నెట్ ధరలు ఖరారు.. నెలకు ఎంతో తెలిస్తే షాక్..! భారతదేశంలో ప్రారంభించటానికి స్టార్‌లింక్ దాదాపు అన్ని అవసరమైన ప్రభుత్వ అనుమతులను పొందింది. ప్రస్తుతం, కంపెనీ %ూుజావీ% ఆమోదం, స్పెక్ట్రమ్ కేటాయింపు కోసం వేచి ఉంది. నివేదికల ప్రకారం.. ఈ రెండు ప్రక్రియలు 2025 చివరి నాటికి పూర్తవుతాయని భావిస్తున్నారు. స్టార్‌లింక్ ఉపగ్రహ ఇంటర్నెట్ సేవను దేశంలో జనవరి లేదా ఫిబ్రవరి 2026లో ప్రారంభించవచ్చు. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ప్రపంచవ్యాప్తంగా తమ శాటిలైట్ ఇంటర్నెట్ స్టార్ లింక్ సేవలను తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని దేశాల్లో సేవలను ప్రారంభించగా.. త్వరలో భారత్‌లో కూడా లాంచ్ చేయనున్నారు. కొత్త ఏడాది ప్రారంభంలో ఇండియాలో సేవలు అందబాటులోకి రానున్నాయని తెలుస్తోంది. ఈ లోపు దేశంలోని అనేక సిటీల్లో గ్రౌండ్ స్టేషన్లను స్టార్ లింక్ సిద్ధం చేసుకుంటోంది. సిగ్నల్స్‌ను మెరుగుపర్చి వేగవంతైన ఇంటర్నెట్ అందించేందుకు ఇవి సహాయపడతాయి. ఇంటర్నెట్ లేని గ్రామాల్లో స్టార్ లింక్‌ను ప్రవేశపెట్టనున్నట్లు ఈ నెలలోనే ఎలాన్ మస్క్ ప్రకటించారు. హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ అంతరాయం కలిగి ఉన్న రాష్ట్రాల్లో తొలుత తీసుకురావాలని ప్రణాళికలు సిద్ధం చేశారు.

### స్టార్ లింక్ ఇంటర్నెట్ ధరలు

తాజాగా స్టార్ లింక్ తన వెబ్‌సైట్‌లో ఇండియాలో తమ ధరలను పొందుపర్చింది. దీని ప్రకారం రెసిడెన్షియల్ ప్లాన్ నెలకు రూ.8,600గా నిర్ణయించారు. ఇక యాంటీనా, రౌటర్ కిట్, వన్ టైమ్ హార్డ్‌వేర్ ఖర్చు రూ.34 వేలుగా ఉంది. స్పేస్ ఎక్స్ ఉపగ్రహ నెట్‌వర్క్‌కి అనుసంధానం కావడానికి హార్డ్ వేర్ అవసరమని స్టార్ లింక్ చెబుతోంది. అలాగే ఆన్‌లిమిటెడ్ ఇంటర్నెట్‌తో 30 రోజులు ట్రయల్ పీరియడ్ ఇవ్వనున్నారు. ఒకవేళ కనెక్టివిటీ పట్ల మీరు సంతోషంగా లేకపోతే బయటకి రావచ్చు.

### బిజినెస్ ప్లాన్ ధరలు..?

ఇక వ్యాపారుల కోసం అందించే ఇంటర్నెట్ సర్వీస్ ధరలను స్టార్ లింక్ ఇంకా వెల్లడించలేదు. నియంత్రణ అనుమతులు, రోల్ అవుట్ ప్లాన్లపై చర్చించిన తర్వాత ధరలను నిర్ణయించనున్నారు. ఇతర దేశాల్లో బిజినెస్ ప్యాకేజీలు అధిక వేగాన్ని కలిగి ఉన్నాయి. మారుమూల ప్రాంతాల్లోని కంపెనీలు, పరిశ్రమలకు ఈ ఇంటర్నెట్ ఉపయోగపడే అవకాశముంది.

### గ్రామాలు టార్గెట్..?

అసలు ఇంటర్నెట్ సౌకర్యం లేని మారుమూల గ్రామాలను స్టార్ లింక్ టార్గెట్ చేసింది. గ్రామాల్లోని గృహాలు, చిన్న వ్యాపారుల లక్ష్యంగా ముందుకెళ్లనుంది. బ్రాడ్‌బ్యాండ్, ఫైబర్ నెట్‌వర్క్ కనెక్షన్లలో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలపై దృష్టి పెట్టనుంది. కొండ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు, హైవే పట్టణాలలోని కుటుంబాలకు చేరువ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది స్టార్ లింక్. అయితే స్టార్ లింక్ ఇంటర్నెట్ ధరలు అధికంగా ఉండటంతో ఇండియాలో స్పందన ఎలా ఉంటుందనేది చర్చనీయాంశంగా మారింది.

## ఈ రైళ్లో మీకు మూడు పూటల ఫుడ్ ఫ్రీ.. ఇది ఏ రూట్‌లో ప్రయాణిస్తుందో తెలుసా?




భారతీయ రైల్వేలలో ఉచిత ఆహారం అందించే ఏకైక రైలు సచ్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలు అమృత్‌సర్ నుండి నాందేడ్ వరకు ప్రయాణికులకు లంగర్ ద్వారా ఉచిత అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం అందిస్తుంది. గత మూడు దశాబ్దాలుగా ఈ సేవ లక్షలాది మందికి ఉపయోగపడుతుంది. సిక్కు మత ప్రదేశాలను కలిపే ఈ రైలులో ప్రతిరోజూ 2,000 మందికి పైగా ఉచిత భోజనం తింటారు. భారతీయ రైల్వేలు ప్రపంచంలోని అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్‌లలో ఒకటి. ఇది రోజుకు దాదాపు 13,000 ప్యాసింజర్ రైళ్లను నడుపుతుంది. అంటే ప్రతిరోజూ లక్షలాది మంది రైలులో ప్రయాణిస్తారు. మీరు రైల్లో ఎక్కువ దూరం ప్రయాణిస్తుంటే, మీరు ఇంటి నుండి ఆహారాన్ని వెంట తెచ్చుకుంటారు. కొంతమంది రైలులో ఆహారాన్ని కూడా కొంటారు. అయితే, రైలులో వేడి భోజనాన్ని ఆస్వాదించడానికి మీరు ధర చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ప్రయాణీకులకు ఉచిత ఆహారాన్ని అందించే ఒక రైలు భారతీయ రైల్వేలో ఉందని మీకు తెలుసా..? ఈ ఉచిత ఆహారం ఎలా ఇస్తారు..? ఈ రైలు ఏ మార్గంలో నడుస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.

### ఏ రైలులో ఆహారం ఉచితంగా లభిస్తుంది?

ఆ రైలు పేరు సచ్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ (12715). భారతీయ రైల్వేలలో ఉచిత భోజనం అందించే ఏకైక రైలు ఇదే. సచ్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ దాని 2081 కిలోమీటర్ల ప్రయాణంలో ప్రయాణీకులకు ఉచిత అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం అందిస్తుంది. సచ్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్‌లో గత మూడు దశాబ్దాలుగా ఉచిత ఆహారం అందించబడుతోంది. ఇది లంగర్ (కమ్యూనిటీ కిచెన్) ద్వారా సాధ్యమవుతుంది. ప్రయాణికులు ఎటువంటి రద్దీ లేకుండా తినడానికి వీలుగా రైలు తగినంత సమయం ఆగుతుంది. లంగర్‌లో పాల్గొనడానికి ప్రయాణీకులు తరచుగా తమ సొంత పాత్రలను వెంట తెచ్చుకుంటూ ఉంటారు. ఇందులో ఆకు కూరలు, పప్పులు, ఇతర కూరగాయలు వంటి రుచికరమైన శాఖాహార ఆహారం ఉంటుంది.

### సచ్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ (12715) ఏ మార్గంలో నడుస్తుంది?

సచ్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ అమృత్‌సర్, నాందేడ్ మధ్య నడుస్తుంది. ఈ రైలు రెండు ముఖ్యమైన సిక్కు మత ప్రదేశాలను కలుపుతుంది. అమృత్‌సర్‌లోని శ్రీ హర్మందిర్ సాహిబ్, నాందేడ్‌లోని శ్రీ హజూర్ సాహిబ్. సచ్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ 39 స్టేషన్లలో ఆగుతుంది. ఈ మార్గంలోని ఆరు స్టాప్‌లలో ప్రయాణీకులకు ఉచిత భోజనం అందిస్తారు.. రైలుకు దాని స్వంత ప్యాంట్రీ కూడా ఉంది. కానీ ప్రతి ప్రయాణీకుడికి లంగర్ వడ్డిస్తారు. దాదాపు 2,000 మంది ప్రతిరోజూ ఉచిత భోజనం తింటారు. ఉచిత లంగర్ సేవ దాదాపు 30 సంవత్సరాల క్రితం 1995లో ప్రారంభించబడింది. అప్పటి నుండి లక్షలాది మంది ప్రయాణికులకు ఆహారాన్ని అందిస్తోంది.

## టర్మ్ ఇన్స్యూరెన్స్ తీసుకునేవారు ఈ విషయాలు ఖచ్చితంగా తెలుసుకోండి.. లేకపోతే నష్టపోతారు జాగ్రత్త



టర్మ్ ఇన్స్యూరెన్స్ తీసుకువారి సంఖ్య ఇటీవల భారీగా పెరిగిపోయింది. ఇంతకముందు కూడా ఈ పాలసీలు ఉన్నా ఎక్కువమంది తీసుకునేవారు కాదు. కానీ ఇటీవల వీటివైపు ఎక్కువమంది మొగ్గ చూపుతున్నారు. టర్మ్ ఇన్స్యూరెన్స్ తీసుకునేటప్పుడు తెలుసుకోవాల్సిన విషయాలు ఏంటి అనేది ఇప్పుడు చూద్దాం. ప్రస్తుతం మార్కెట్‌లో అనేక టర్మ్ ఇన్స్యూరెన్స్ ప్లాన్లు అందుబాటులో ఉన్నాయి. కుటుంబసభ్యుల భద్రత కోసం అనేకమంది ఇప్పుడు వీటిని తీసుకుంటున్నారు. కొంతమంది మెడికల్ టెస్టులు నిర్వహించి టర్మ్ ఇన్స్యూరెన్స్ ఇస్తుండగా.. మరికొన్ని బీమా సంస్థలు ఎలాంటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించకుడానే టర్మ్ ఇన్స్యూరెన్స్‌లు అందిస్తున్నాయి. టర్మ్ ఇన్స్యూరెన్స్ తీసుకున్నవారు అకాల మరణం చెందితే కుటుంబసభ్యులకు డబ్బులు చెల్లిస్తారు. అదే పాలసీ గడువు ముగిసే సమయానికి పాలసీదారుడు బ్రతికి ఉంటే ఎలాంటి డబ్బులు రావు. కానీ ఇప్పుడు మార్కెట్లో ప్రీమియం తిరిగి చెల్లించే టర్మ్ ఇన్స్యూరెన్స్ పాలసీలు కూడా ఉన్నాయి.

### టర్మ్ ఇన్స్యూరెన్స్‌కు పెరుగుతున్న డిమాండ్

టర్మ్ ఇన్స్యూరెన్స్‌కు ఇటీవల డిమాండ్ బాగా పెరుగుతోంది. కూటుంబానికి ఆర్థికంగా భద్రత కల్పించేందుకు చాలామంది వీటిని తీసుకుంటున్నారు. బ్యాంకులతో పాటు మరికొన్ని ప్రైవేట్ బీమా సంస్థలు టర్మ్ ఇన్స్యూరెన్స్ పాలసీలు అందిస్తున్నాయి. ఈ పాలసీల్లో ప్రీమియం తక్కువగా ఉండటంతో పాటు బీమా కవరేజీ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల టర్మ్ ఇన్స్యూరెన్స్ తీసుకునేందుకు ఎక్కువమంది ఆసక్తి చూపిస్తున్నారు. ఇక బీమా కవరేజీతో పాటు వ్యవధి ముగిశాక ప్రీమియం తిరిగి చెల్లించే పాలసీలు కూడా చాలానే ఉన్నాయి. కాకపోతే వీటి ప్రీమియం ఎక్కువగా ఉంటుంది. సాధారణ వాటితో పోలిస్తే రీఫండ్ వచ్చే వాటికి రెండింతల ప్రీమియం అధికంగా ఉంటుంది.

### వీటిని పరిశీలించండి

టర్మ్ ఇన్స్యూరెన్స్ తీసుకునేటప్పుడు ఆయా కంపెనీల క్లెయిమ్ సెటిల్‌మెంట్ల రేషియోను చెక్ చేసుకోండి. క్లెయిమ్స్ త్వరగా పరిష్కరించే కంపెనీలను మాత్రమే ఎంచుకోండి. ప్రీమియం రీఫండ్ చెల్లించే సమయంలో అదనపు ఛార్జీలు ఏమైనా వసూలు చేస్తున్నాయనేది కూడా పరిశీలించుకోవాలి. ఇందుకోసం పాలసీ డాక్యుమెంట్లను క్లియర్‌గా చదవాలి. ఇక యాక్సిడెంటల్ డెత్, క్రిటికల్ ఇల్‌నెస్, డిసేబిలిటీ బెనిఫిట్ ఉన్న పాలసీలను ఎంచుకోవడం మంచిది. ప్రీమియం సంవత్సరానికి ఒకసారి చెల్లిస్తారా..? ఆరు నెలలకు ఒకసారి చెల్లిస్తారా? లేదా నెలనెలా చెల్లిస్తారా? అనేది క్నూడా ముఖ్యం.

# బాలయ్య 'అఖండ 2'.. మధ్యలో ఇదేంటి మళ్లీ?



## ఆ విషయంలో పోటీ పడుతున్న చిరు, చరణ్..!

సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్ లో రూపొందిన ఆ మూవీ.. నిన్న వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో రిలీజ్ అవ్వాల్సి ఉంది. అఖండ 2.. ఇప్పుడు ఎక్కడ చూసినా ఆ సినిమా కోసమే చర్చ నడుస్తోంది. సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్ లో రూపొందిన ఆ మూవీ.. నిన్న వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో రిలీజ్ అవ్వాల్సి ఉంది. ముందు రోజు.. డిసెంబర్ 4వ తేదీ రాత్రి ప్రీమియర్స్ తో సందడి మొదలు కావాల్సి ఉంది. కానీ ఆర్థిక ఇబ్బందుల కారణంగా చివరి నిమిషంలో వాయిదా పడింది. దీంతో మళ్లీ సినిమా ఎప్పుడు వస్తుందోనని అంతా ఎదురుచూస్తున్నారు. వాయిదా విషయాన్ని ప్రకటించే సమయంలో.. త్వరలో రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేస్తామని మేకర్స్ చెప్పారు. కానీ ఇప్పటి వరకు విడుదల తేదీని ప్రకటించలేదు. దీంతో అంతా వెయిట్ చేస్తున్నారు. బిడ్డ పుట్టిన తర్వాత స్టార్ కపుల్ ఏం కొన్నారో తెలుసా..! అయితే డిసెంబర్ 25వ తేదీన క్రిస్మస్ పండుగ కానుకగా సినిమాను రిలీజ్ చేస్తారని ఇప్పుడు టాక్ వినిపిస్తోంది. అందుకు అనుగుణంగా మేకర్స్ ఏర్పాట్లు కూడా చేస్తున్నారని, త్వరలో ప్రకటిస్తారని వార్తలు వస్తున్నాయి. ఇంతలో ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్ ఫామ్ యాప్ లో వచ్చిన అప్డేట్.. ఒక్కసారిగా నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఈ నెలలోనే సినిమా రానుందని టాక్ వస్తుండగా.. బుక్ మై షో నిర్వాహకులు వచ్చే ఏడాది మూవీ రిలీజ్ కానుందని మెన్షన్ చేశారు. దీంతో అసలు ఏం జరుగుతుందని సినీ ప్రియులు ఇప్పుడు కామెంట్లు పెడుతున్నారు. అయితే మేకర్స్ అప్డేట్ ఇవ్వలేదని బుక్ మై షో అలా మెన్షన్ చేసిందా లేదా నిజంగా నెక్స్ట్ ఇయర్ వస్తుందా అని అంటున్నారు. హీరోతో పెళ్లి వార్తలు.. మీనాక్షి టీమ్ ఏం చెప్పిందంటే? అయితే వాయిదా పడ్డాక.. అఖండ 2 సంక్రాంతికి వచ్చే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతుంది. కానీ పొంగల్ స్లాట్స్ ఇప్పటికే ఫిల్ అయిపోయాయి. దీంతో అప్పుడు కష్టమని చాలా మంది భావించారు. ఇప్పుడు బుక్ మై షోలో అలా మెన్షన్ చేయడంతో కన్ఫ్యూజ్ అవుతున్నారు. ఏదో ఒకటి క్లారిటీ ఇవ్వాలని నెటిజన్లు కోరుతున్నారు. కాగా.. బాలయ్య కొంతకాలంగా సూపర్ హిట్స్ అందుకుంటూ దూసుకుపోతున్నారు. వరుస విజయాలు సాధిస్తూ సందడి చేస్తున్నారు. యంగ్ హీరోస్ కు గట్టి పోటీనిస్తూ సినిమాల్లో నటిస్తున్నారు. ఇప్పుడు అఖండ-2తో భారీ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంటారని అంచనాలు అందరిలో ఉన్నాయి. మరి అఖండ 2: తాండవం మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందో.. ఎలాంటి విజయం సాధిస్తుందో అంతా వేచి చూడాలి.




ఈ మధ్య కాలంలో సినిమాలకు బజ్ క్రియేట్ చేయడంలో పాటలు ముఖ్య పాత్రను పోషిస్తున్నాయి. అందుకే సినిమా విడుదలకు కొన్ని నెలల ముందు నుంచే పాటలను ఒక్కొక్కటిగా విడుదల చేయడం మనం చూస్తూ ఉన్నాం.

ఈ మధ్య కాలంలో సినిమాలకు బజ్ క్రియేట్ చేయడంలో పాటలు ముఖ్య పాత్రను పోషిస్తున్నాయి. అందుకే సినిమా విడుదలకు కొన్ని నెలల ముందు నుంచే పాటలను ఒక్కొక్కటిగా విడుదల చేయడం మనం చూస్తూ ఉన్నాం. పాటలను విడుదల చేస్తూ సినిమాకు బజ్ క్రియేట్ చేయడంలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఒక పాట హిట్ అయితే సినిమాకు మంచి ఓపెనింగ్స్ వస్తాయి. గతంలో పలు సందర్భాల్లో ఈ విషయం నిరూపితం అయ్యింది. సినిమా ఫలితంతో సంబంధం లేకుండా మినిమం బజ్ క్రియేట్ కావడంతో మంచి ఓపెనింగ్స్ దక్కించుకున్న సినిమాలు చాలానే ఉన్నాయి. అందుకే మొదటి సింగిల్, రెండో సింగిల్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ మధ్య కాలంలో వచ్చిన మీసాల పిల్ల, చికిరి సాంగ్స్ ఆయా సినిమాలపై అంచనాలు ఏ స్థాయిలో పెంచాయో మనం చూస్తూనే ఉన్నాం. 35 ఏళ్ల తర్వాత ఆ నందమూరి హీరో మళ్ళీ వస్తున్నాడు! చిరంజీవి మన శంకరవర ప్రసాద్ గారు... మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న మన శంకరవర ప్రసాద్ గారు సినిమా 2026 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. సినిమాకు దాదాపుగా అయిదు వారాల సమయం ఉంది. ఇప్పటికే సినిమాకు పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది. అందుకు కారణం మీసాల పిల్ల అనడంలో ఎలాంటి సందేహం లేదు. మీసాల పిల్ల భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో సినిమాను చూడాలని కోరుకుంటున్న వారి సంఖ్య పెరిగింది. దాదాపు రెండు నెలల క్రితం వచ్చిన మీసాల పిల్ల పాటకు అప్పుడే యూట్యూబ్ ద్వారా ఏకంగా 77 మిలియన్ వ్యూస్ నమోదు అయ్యాయి. వేలాది మంది ఈ పాటకు రీల్స్ చేయడం కూడా జరిగింది. దాంతో పాట గత రెండు నెలలుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంది. ఎక్కడో ఒక చోట ఈ పాట వినిపిస్తూనే ఉంది. ఈ సినిమాకు భీమ్స్ సిసిరియోల్ సంగీతాన్ని అందిస్తున్న విషయం తెల్సిందే. అఖండ 2.. %ు% లెక్కలు మారనున్నాయా? రామ్ చరణ్ పెద్ది సినిమా చికిరి... ఇక ఈ మధ్య కాలంలో ప్రముఖంగా వినిపిస్తున్న పాటల్లో చికిరి ఒకటి. మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న పెద్ది సినిమా నుంచి వచ్చిన మొదటి సింగిల్ చికిరి కి ఓ రేంజ్‌లో పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. సినిమాలో చరణ్ ఎలా ఉండబోతున్నాడు, హీరోయిన్ జాన్వీ కపూర్‌ను ఎలా చూపించబోతున్నారు అనే విషయాలను చూపిస్తూ చరణ్ డాన్స్ మూవ్స్ ను అద్భుతంగా చూపించడంతో పాటకు మంచి స్పందన వచ్చింది. యూట్యూబ్‌లో ఈ పాట విడుదలై కేవలం నెల రోజులు అయింది. ఇంకా చెప్పాలంటే నెల రోజులకు రెండు మూడు రోజులు తక్కువే అయింది. అయినా ఇప్పటికే పాట ఏకంగా 84 మిలియన్‌ల వ్యూస్‌ను దక్కించుకుంది. యూట్యూబ్ లో ఈ పాట సాధిస్తున్న వ్యూస్ ను చూసి అంతా షాక్ అవుతున్నారు. అదే సమయంలో సినిమాకు బజ్ విపరీతంగా పెరుగుతోంది. గొప్ప మనసు చాటుకుంటున్న దువ్వాడ మాధురి.. బిగ్ బాస్ డబ్బు మొత్తం వారికే.. మీసాల పిల్ల వర్సెస్ చికిరి సాంగ్ ఇతర సినిమాల పాటలు ఈ రెండు సినిమాల పాటలకు ఆమడ దూరంలో ఉన్నాయి. మూడో స్థానంలో రాజాసాబ్ సినిమా నుంచి వచ్చిన రెబల్ సాబ్ పాట ఉంది. ఆ పాటకు యూట్యూబ్‌లో ఇప్పటి వరకు 20 మిలియన్‌ల వ్యూస్ నమోదు అయ్యాయి. మొన్నటి వరకు టాప్ లో ఉన్న మీసాల పిల్ల పాటను చికిరి సాంగ్ వచ్చి రెండో స్థానంకు నెట్టి వేసింది. తక్కువ సమయంలోనే చికిరి సాంగ్ మీసాల పిల్ల రికార్డ్ వ్యూస్ ను బ్రేక్ చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో వచ్చిన చికిరి సాంగ్ కి యూత్ లో మంచి స్పందన దక్కింది. అందుకే ఎక్కడ చూసినా, ఎక్కడ విన్నా చికిరి అంటూ స్టెప్స్ వేస్తున్నారు. యూట్యూబ్‌లో చికిరి, మీసాల పిల్ల పాటలు పోటీ పడుతున్నాయి. చిరు మూవీ సంక్రాంతికి రానుండగా, పెద్ది సినిమా మాత్రం సమ్మర్ ప్రారంభంలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మరి ఈ రెండు సినిమాలు వసూళ్ల విషయంలో పోటీ పడుతాయా అనేది చూడాలి.

## సంక్రాంతి సినిమాలు..
## ఏది ఎప్పుడు రిలీజ్ అవ్వనుంది?



సంక్రాంతి.. తెలుగు ప్రజలకు ఎంత ముఖ్యమైన పండుగో.. టాలీవుడ్ కు కూడా అంతే మెయిన్ పండుగ. ఎందుకంటే పొంగల్ టైమ్ లో కుటుంబ సమేతంగా సినిమాలకు వెళ్లి సరదాగా ఎంజాయ్ చేస్తుంటారు సినీ ప్రియులు. అప్పుడే చిత్రాలను రిలీజ్ చేస్తే మంచి వసూళ్లను రాబట్టుకోవచ్చని మేకర్స్ యోచిస్తుంటారు. దీంతో ముందు నుంచే తమ సినిమాలు.. సంక్రాంతికి విడుదల అంటూ ప్రకటిస్తుంటారు.. కర్చీఫులు వేస్తుంటారు. అయితే ఏటా సంక్రాంతికి మాత్రం బాక్సాఫీస్ వద్ద కచ్చితంగా గట్టి పోటీ ఉంటుంది. అది కామన్ అయిపోయింది. ఈసారి కూడా అదే జరుగుతుంది. ఏకంగా ఏడు సినిమాలు.. సంక్రాంతి కానుకగా థియేటర్స్ లో విడుదల కానున్నాయి. బిడ్డ పుట్టిన తర్వాత స్టార్ కపుల్ ఏం కొన్నారో తెలుసా..! టాలీవుడ్ హీరోలు చిరంజీవి, ప్రభాస్, రవితేజ, శర్వానంద్, నవీన్ పొలిశెట్టి వేర్వేరుగా లీడ్ రోల్స్ లో నటించిన చిత్రాలు పొంగల్ స్పెషల్ గా విడుదల కానున్నాయి. అదే సమయంలో కోలీవుడ్ హీరోలు విజయ్ దళపతి, శివ కార్తికేయన్ వేర్వేరుగా నటించిన సినిమాలు కూడా తెలుగు డబ్బింగ్ వెర్షన్ రూపంలో సందడి చేయనున్నాయి. అయితే ఇప్పుడు దాదాపు ఏడు సినిమాలు రిలీజ్ డేట్స్ కూడా ఖరారు అయినట్లు తెలుస్తోంది. ముందుగా సంక్రాంతి సందడి ప్రభాస్ ది రాజా సాబ్ మూవీతో మొదలవనుంది. ఆ సినిమా జనవరి 9వ తేదీన విడుదల కానుంది. అదే రోజు విజయ్ దళపతి కెరీర్ లో చివరి మూవీగా రూపొందుతున్న జన నాయగన్ కూడా థియేటర్లలోకి రానుంది. హీరోతో పెళ్లి వార్తలు.. మీనాక్షి టీమ్ ఏం చెప్పిందంటే? ఆ తర్వాత జనవరి 12వ తేదీన చిరంజీవి మన శంకర వరప్రసాద్ గారు మూవీ విడుదల అవ్వనున్నట్లు తెలుస్తోంది. ది రాజా సాబ్, జన నాయగన్ వచ్చిన మూడు రోజుల తర్వాత ఆ సినిమా రిలీజ్ కానుందని సమాచారం. సంక్రాంతికి ఏడు సినిమాలు రిలీజ్ అవుతుండగా.. కేవలం చిరు చిత్రం మాత్రం సోలోగా విడుదల అవ్వనుంది. మన శంకర వరప్రసాద్ గారు తర్వాత రవితేజ నటిస్తున్న భర్త మహాశయులకు విజ్ఞప్తి.. జనవరి 13వ తేదీన రిలీజ్ కానుందని సమాచారం. ఆ తర్వాత రోజు నవీన్ పోలిశెట్టి అనగనగా ఒక రాజు మూవీతోపాటు శివకార్తికేయన్ పరాశక్తి సినిమాలు రానున్నాయట. చివరగా శర్వానంద్ నారీ నారీ నడుమ మురారి సినిమా విడుదలవుతుందని టాక్. అయితే మరోసారి లిస్ట్ రూపంలో తెలుసుకుందాం. ది రాజా సాబ్- జనవరి 9 జన నాయగన్- జనవరి 9 మన శంకర వర ప్రసాద్ గారు- జనవరి 12 భర్త మహాశయులకు విజ్ఞప్తి- జనవరి 13 అనగనగా ఒక రాజు- జనవరి 14 పరాశక్తి- జనవరి 14 నారీ నారీ నడుమ మురారి- జనవరి 15

## పాటేసుకుంటున్న రాజు గారు

ప్రస్తుతం నవీన్ పోలిశెట్టి హీరోగా మీనాక్షి చౌదరి హీరోయిన్ గా ఓ మూవీ రాబోతుంది.



ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, జాతి రత్నాలు, మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి మూవీస్ తో బ్యాక్ టు బ్యాక్ హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్లు అందుకున్నాడు టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ నవీన్ పోలిశెట్టి. ఈ హీరో నుంచి సినిమా వస్తుందంటే ఏదో మంచి కంటెంటే ఉంటుందనే నమ్మకాన్ని ఆడియన్స్ కు కలిగించిన నవీన్, మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి తర్వాత స్క్రిప్ట్ సెలక్షన్ లో కాస్త జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాడు. మెగాస్టార్ కాకుండా ఇంకొకరైతే మళ్లీ ఛాన్స్ ఇవ్వరు 2026 సంక్రాంతికి అనగనగా ఒక రాజు ప్రస్తుతం నవీన్ పోలిశెట్టి హీరోగా మీనాక్షి చౌదరి హీరోయిన్ గా ఓ మూవీ రాబోతుంది. అనగనగా ఒక రాజు అనే టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా 2026 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాతో మారి అనే కొత్త డైరెక్టర్ ఇండస్ట్రీకి పరిచయం కానుండగా, సితార ఎంటర్టైన్మెంట్స్ ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. యాక్సిడెంట్ వల్ల ఆలస్యమైన రిలీజ్ జడల్ దెబ్బ కు అబ్బ గుర్తొచ్చేలా! ఆల్రెడీ రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈసారి పండగకి థియేటర్లలో నవ్వులు పూయడం ఖాయని చిత్ర యూనిట్ చాలా ధీమా వ్యక్తం చేస్తోంది. వాస్తవానికి ఈ మూవీ ఎప్పుడో రిలీజవాల్సింది కానీ మధ్యలో నవీన్ కు యాక్సిడెంట్ అవడంతో సినిమా షూటింగ్ లేటవడంతో మూవీ వాయిదా పడి పండక్కి షెడ్యూలైంది. ఇదిలా ఉంటే ఇప్పుడీ సినిమా షూటింగ్ గురించి ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ తెలుస్తోంది. అనగనగా ఒక రాజు సినిమాకు సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోస్ తో జరుగుతుందని, మేకర్స్ ప్రస్తుతం ఓ సాంగ్ ను షూట్ చేస్తున్నారని, ఇది కాకుండా మరో సాంగ్ షూట్ పెండింగ్ ఉందని, ఆ సాంగ్ తో సినిమా మొత్తం షూటింగ్ పూర్తవుతుందని తెలుస్తోంది.

## రాజమౌళి 'వారణాసి'.. మళ్లీ మళ్లీ చూసేలా ప్లాన్!

వారణాసి వరల్డ్ చూశాక.. సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకే రేంజ్ లో పెట్టుకున్నారు. గ్లింప్స్ లోని ఎలిమెంట్స్ కు అట్రాక్ట్ అయిపోయారు.

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు లీడ్ రోల్ లో దర్శకధీరుడు రాజమౌళి రూపొందిస్తున్న వారణాసి మూవీపై ఎలాంటి అంచనాలు ఉన్నాయో అందరికీ తెలిసిందే. సినిమా అనౌన్స్మెంట్ వచ్చిన క్షణం నుంచే భారీ హోప్స్ పెట్టుకున్నారు ఆడియన్స్, అభిమానులు. మూవీ ఎప్పుడు వస్తుందా.. ఎప్పుడు చూసేద్దామా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రీసెంట్ గా వారణాసి మేకర్స్ సినిమా టైటిల్ తో పాటు ఫస్ట్ లుక్ గ్లింప్స్ ను రిలీజ్ చేయగా.. అదిరిపోయే రెస్పాన్స్ వచ్చిందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ముఖ్యంగా గ్లింప్స్ కు అంతా ఫిదా అయిపోయారు. వారణాసి వరల్డ్ చూశాక.. సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకే రేంజ్ లో పెట్టుకున్నారు. గ్లింప్స్ లోని ఎలిమెంట్స్ కు అట్రాక్ట్ అయిపోయారు. మెగాస్టార్ కాకుండా ఇంకొకరైతే మళ్లీ ఛాన్స్ ఇవ్వరు అయితే ఇప్పుడు గ్లింప్స్ ను రాజమౌళి.. మరోసారి చూశారు. అది మామూలు విషయమే కదా అని అనుకుంటున్నారా?.. జక్కన్న తాజాగా వారణాసి వరల్డ్ ను ప్రసాద్స్ లోని పీసీఎక్స్ స్క్రీన్ పై చూశారు. ఆ విషయాన్ని ప్రసాద్ ఐమ్యాక్స్.. సోషల్ మీడియాలో తెలిపింది. పిక్స్ కూడా షేర్ చేయగా.. అవి ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. అదే సమయంలో రాజమౌళి.. పీసీఎక్స్ స్క్రీన్ పై చూడడం చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే.. ప్రసాద్ ఐమ్యాక్స్ లో మరికొద్ది రోజుల్లో పీసీఎక్స్ స్క్రీన్ అందుబాటులోకి రానుంది. ఇప్పటికే వర్క్ స్పీడ్ గా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఏ మూవీ కూడా ఆ స్క్రీన్ పై రిలీజ్ అవ్వలేదు. అందుకే జక్కన్న.. గ్లింప్స్ చూడడం అందరినీ ఆకర్షించింది. జడల్ దెబ్బ కు అబ్బ గుర్తొచ్చేలా! వారణాసి సినిమాతో ఆ స్క్రీన్ అందుబాటులోకి వస్తుందేమోనని ఇప్పుడు సినీ ప్రియులు అంచనా వేస్తున్నారు. నిజానికి.. పీసీఎక్స్ స్క్రీన్ పై గ్లింప్స్ ను ప్లే చేయగా.. అందుకు సంబంధించిన ఫోటోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఫుల్ క్లారిటీతో మంచి సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇచ్చేలా ఉందని కామెంట్లు పెడుతున్నారు. అది నిజమని చెప్పాలి. దీంతో వారణాసి మూవీ విషయంలో జక్కన్న కొత్త ప్లాన్ వేస్తున్నట్లు ఉన్నారని అభిప్రాయపడుతున్నారు. సాధారణంగా సినిమాను అంతా తమకు దగ్గరగా ఉన్న థియేటర్స్ లో కచ్చితంగా చూస్తారు. కానీ పీసీఎక్స్ వంటి స్క్రీన్ పై బొమ్మ పడితే.. ఆ ఎక్స్పీరియన్స్ ను విట్నెస్ చేసేందుకు మరోసారి వెళ్లి చూస్తారు. దీంతో రిపీట్ మోడ్ లో సినిమా వీక్షిస్తారు. అలా మళ్లీ మళ్లీ మూవీ చూసేలా జక్కన్న ప్లాన్ చేస్తున్నట్లు ఉన్నారని.. వర్కౌట్ కూడా అవుతుందని కామెంట్లు పెడుతున్నారు.



## జడల్ దెబ్బ కు అబ్బ గుర్తొచ్చేలా!




ప్రస్తుతం నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ది ప్యారడైజ్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే.

దసరా హిట్ 3 లాంటి విజయాల తర్వాత నేచురల్ నాని పై మాస్ అనే ట్యాగ్ పడింది. అంత వరకూ క్లాసిక్ రోల్స్ పోషించిన నాని ఒక్కసారిగా రా రస్టిక్ పాత్రల్లో కనిపించే సరికి? ప్రేక్షకులు కొత్త అనుభూతికి లోనయ్యారు. ఇలాంటి పాత్రలకు కూడా నాని పర్ఫెక్ట్ గా యాప్ట్ అవుతాడని పెర్ఫార్మెన్స్ తో ప్రూవ్ చేసాడు. ఈ విషయం లో నాని ప్రేక్షకుల పల్స్ ను కనిపెట్టగలిగాడు. అందుకు తగ్గట్టే తదుపరి చిత్రాలు కూడా అదే తరహాలో ఉండేలా ప్లాన్ చేసుకుని బరిలోకి దిగుతున్నాడు. ప్రస్తుతం నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ది ప్యారడైజ్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. రాజమౌళి 'వారణాసి'.. మళ్లీ మళ్లీ చూసేలా ప్లాన్! సినిమాకే హైలైట్ గా ఆ సన్నివేశం దసరా తర్వాత ఇద్దరు మరోసారి చేతులు కలిపారు. ఇదీ భారీ యాక్షన్ ఎంటర్ టైనర్. దసరా కు రెండితలు యాక్షన్ ప్యారడైజ్ లో ఉంటుంది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతుంది. సినిమాలో నాని జడల్ అనే పవర్ ఫుల్ రా రస్టిక్ పాత్రలో కనిపిస్తాడు. తాజాగా హైదరాబాద్లో ఓ భారీ సెట్ లో యాక్షన్ సన్ని వేశం చిత్రీక రిస్తున్నారు. నాని-రాఘవ్ తో పాటు కొందరు ఫైటర్లు ఈ యాక్షన్ సీన్ లో పాల్గొంటున్నారు. ఈ యాక్షన్ ఎపిసోడ్ సినిమాకే హైలైట్ గా ఉంటుందని తెలుస్తోంది. ఇంత వరకూ ఈ రేంజ్ యాక్షన్ సన్నివేశం ఏ హీరో? ఏ సినిమాలో చేయలేదని..ఎంతో క్రియేటివ్ గా యాక్షన్ సన్నివేశం డిజైన్ చేసినట్లు స్టంట్ మాస్టర్లు చెబుతున్నారు. షూటింగ్ లో గాయపడ్డ రాజశేఖర్.. 'బైకర్' వచ్చేదెప్పుడు? రిలీజ్ పై క్లారిటీ ఎప్పుడు? మరి నాని ఈ యాక్షన్ సీన్ కోసం ప్రత్యేకంగా సన్నద్ధమయ్యాడా? అన్నది తెలియాలి. ఈ సినిమాకు సంబంధించి షూటింగ్ మొదలైన నాటి నుంచి శ్రీకాంత్ అన్ని విషయాలు గోప్యంగానే ఉంచుతున్నాడు. చిత్రీకరణ ముగింపు దశకు చేరుకున్నా? ఎలాంటి విషయాలు రివీల్ చేయడం లేదు. అలాగే ఆన్ సెట్స్ నుంచి ఎలాంటి లీకులు బయటకు రాలేదు. స్ట్రిక్ట్ రూల్స్ తో షూటింగ్ నిర్వహిస్తున్నారు. తాజా షెడ్యూల్ తో షూటింగ్ కూడా ముగింపు దశకు చేరుకుంటుందని చిత్ర వర్గాల నుంచి తెలుస్తోంది. అలాగే సినిమా ఎప్పుడు రిలీజ్ చేస్తామన్నది కూడా ఇంకా వెల్లడించలేదు. పెళ్లిళ్లలో డ్యాన్సులు చేయనని చెప్పిన కంగన ఇలా చేసిందేమిటి? ఆర్ ఆర్ కూడా కీలకమే: వచ్చే ఏడాది ద్వితియార్ధంలో రిలీజ్ కు అవకాశం ఉంది. ఈ సినిమాకు సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ పనులకు సమయం పడుతుంది. పీరియాడిక్ యాక్షన్ డ్రామా కాబట్టి విజువల్ ఎఫెక్ట్స్ పనులకు సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ కూడా రిలీజ్ తేదీపై ఓ అంచనాకి రాలేకపోతున్నారు. అనిరుద్ సంగీతం తోనూ మరోసారి మ్యాజిక్ చేయడం ఖాయంగా చెప్పొచ్చు. ఇలాంటి కథలకు ఆర్ ఆర్ కీలకం. ఈ విషయంలో మేకర్స్ కి ఎలాంటి టెన్షన్ అవసరం లేదు. అందులో ది బెస్ట్ ఇవ్వగలడు ఈ యువ సంచలనం.

## ప్రభాస్‌కి రాజమౌళి లేఖ... ఏముందో తెలుసా?

టాలీవుడ్ ప్రేక్షకులకు మాత్రమే కాకుండా యావత్ ఇండియన్ సినీ ప్రేక్షకులకు ప్రభాస్, రాజమౌళి మధ్య ఉన్న అనుబంధం గురించి తెలిసిందే. ఇద్దరూ ఇప్పటికే పలు సూపర్ హిట్స్ ను ప్రేక్షకులకు అందించారు. ముఖ్యంగా వీరిద్దరు కలిసి బాహుబలి తీసుకు వచ్చి ఇండియన్ సినిమా స్థాయిని ఆకాశానికి ఎత్తిన విషయం తెల్సిందే. ప్రపంచ వ్యాప్తంగా ఇండియన్ సినిమా గురించి, ముఖ్యంగా తెలుగు సినిమా గురించి మాట్లాడుకుంటూ ఉన్నారు. ఈ స్థాయిలో విజయాలను సొంతం చేసుకోవడం కేవలం వీరికి మాత్రమే సాధ్యం అంటూ ప్రతి ఒక్కరూ అనుకునే విధంగా విజయాలను సొంతం చేసుకున్నారు. వీరి బాహుబలి ఇంకా కూడా ప్రపంచంలో ఏదో ఒక మూల చర్చనీయాంశంగా ఉంది. ఇప్పుడు జపాన్‌లో బాహుబలి మరోసారి సందడికి సిద్ధం అవుతోంది. బాహుబలి రీ రిలీజ్‌కి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. బిడ్డ పుట్టిన తర్వాత స్టార్ కపుల్ ఏం కొన్నారో తెలుసా..! బాహుబలి ది ఎపిక్ రీ రిలీజ్... బాహుబలి రెండు పార్ట్‌లను కలిపి 'బాహుబలి ది ఎపిక్' అంటూ రాజమౌళి చాలా తెలివిగా రీ ఎడిట్ చేసి ఒక్క పార్ట్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చాడు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇండియా వ్యాప్తంగా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. రీ రిలీజ్ ల్లో ఇప్పటి వరకు ఏ సినిమాకు రాని రెవెన్యూ ఈ సినిమాకు వచ్చిందని అంటున్నారు. సాధారణంగానే రాజమౌళి సినిమా అంటే ఓ రేంజ్ అంచనాలు ఉంటాయి. అలాంటిది బాహుబలి వంటి సూపర్ హిట్ మూవీ ని మరోసారి అది కూడా రెండు పార్ట్‌లు కలిపి ఒక పార్ట్‌గా తీసుకు వస్తున్నారు అనగానే అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఇక్కడ బాహుబలి ది ఎపిక్ మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడు ఇదే ఎపిక్ ను జపాన్‌లో రిలీజ్ చేసేందుకు రెడీ అయ్యారు. ఈసారి హీరో ప్రభాస్ అక్కడికి వెళ్లడం ప్రత్యేక విషయం గా అందరూ మాట్లాడుతున్నారు. %ూశ్రీంశీ =ము౯% - హీరోతో పెళ్లి వార్తలు.. మీనాక్షి టీమ్ ఏం చెప్పిందంటే? జపాన్‌లో బాహుబలి సందడి... ఇండియన్ సినిమాలకు జపాన్‌లో మంచి ఆధరణ ఉంటుంది, బాహుబలి రెండు పార్ట్‌లు అక్కడ మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, ప్రభాస్‌కి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ క్రియేట్ అయింది. పదేళ్లుగా ప్రభాస్‌ను అక్కడి వారు అభిమానిస్తూ ఉన్నారు. అక్కడ చాలా మంది ప్రేక్షకులు ప్రభాస్ రాక కోసం ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు ప్రభాస్ జపాన్ వెళ్లాడు. ఈ సందర్భంగా రాజమౌళి ఒక లేఖ ను ప్రభాస్‌కి రాశాడు. ఆ లేఖ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ లేఖలో... జపాన్‌లో నిన్ను ఎంతగా ప్రేక్షకులు అభిమానిస్తారో నీకు ఇప్పుడు అర్థం అయ్యి ఉంటుంది. వారి అభిమానం చూసి కచ్చితంగా నీకు ఆనందబాష్పాలు వస్తాయి. నేను పలు సార్లు జపాన్ వెళ్లాను, ప్రతి సారి కూడా ప్రభాస్ ఎప్పుడు వస్తారు అని అడిగేవారు. ఇన్నాళ్లకు వారి కోరిక తీరింది. ఇన్నాళ్ల తర్వాత నా బాహుబలి జపాన్‌లో సందడి చేయడం జరుగుతుంది. ఇంతటి అభిమానం చూపిస్తున్న జపనీస్ ప్రేక్షకులకు కృతజ్ఞతలు. రాహా కోసం 350 కోట్ల ప్రత్యేక బంగ్లా.. ఆకట్టుకుంటున్న ప్రత్యేకతలు! రాజమౌళి, ప్రభాస్ బాండింగ్ బాహుబలి ది ఎపిక్ ప్రమోషన్‌లో భాగంగా ప్రభాస్ గత రెండు రోజులుగా జపాన్ అభిమానులతో, ప్రేక్షకులతో ప్రభాస్ ఇంట్రాక్ట్ అవుతున్నాడు. ఆ సమయంలో పలు ఆసక్తికర విషయాలను ఆయన అభిమానులతో పంచుకుంటూ ఉన్నాడు. ఎన్నో బహుమానాలను సైతం ఆయన జపనీస్ అభిమానుల నుంచి తీసుకుంటున్నాడు. నిర్మాత శోభు యార్లగడ్డ సైతం ప్రభాస్‌తో ఉన్నాడు. సినిమా ప్రమోషన్‌లో భాగంగా జపాన్ కి ప్రభాస్ గతంలో వెళ్లాల్సి ఉంది. కానీ చివరి నిమిషంలో ప్రభాస్ జపాన్ ప్రయాణం రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఆ సమయంలో చాలా బాధ పడుతూ తాను ఇప్పుడు రాలేక పోతున్నాను. కానీ ఖచ్చితంగా భవిష్యత్తులో మీ వద్దకు వస్తాను అని ఆ సమయంలోనే ప్రభాస్ హామీ ఇచ్చాడు. అన్నట్లుగానే ప్రభాస్ వెళ్లి అక్కడ అభిమానులను పలకరించాడు. జపనీస్ అభిమానులు ముఖ్యంగా లేడీ ఫ్యాన్స్ అభిమానంలో ప్రభాస్ తడిసి ముద్ద అవుతున్నాడు. అందుకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com